Vol. II
No. 5

21st February, 1979.
(Wednesday)
2 Phalguna, 1900 S.E.

# THE ANDHRA PRADESH Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS


| | Pages |
|---|---|
| Oral Answers to Questions | 431 |
| Short Notice Questions and Answers | 464 |
| Matter under Rule 329 | |
| re: 1. Proposal for shifting of the proposed Integral Coach Factory to Salem in Tamil Nadu, from Andhra Pradesh | [illegible] |
| re: 2. Alleged kidnapping and molestation of a Harijan woman [illegible] Khammam District | [illegible] |
| re: 3. Death of a [illegible] Khammam District | [illegible] |
| Condolence Motions on demise of: | |
| re: 1. Sri M. Rama [illegible] Andhra Pradesh Legislative Assembly | [illegible] |
| [illegible] | [illegible] |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES,

## OFFICIAL REPORT

---

Tenth Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly.

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 21st February, 1979.

The House met at Half - Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### DEMANDS of A. P. N. G. Os.

109—

*3210 Q.-Sarvasri M. Omkar (Narasampet) K. Satyanarayana (Repalle) and M. Yerraiah Reddy (Bhadrachalam) :—Will the Chief Minister be pleased to state :

(a) whether the Government have received a memorandum dated 21-4-1978 from Andhra Pradesh Non-Gazetted Officers' Association ,

(b) whether it is also fact, that the said Association put forth 37 demands; and

(c) the details of the demands and the action taken thereon may be placed on the Table of the House ?

ఆర్థిక శాఖా మంత్రి (శ్రీ కె. రాజారాం) :—(ఎ) అవునండి.

(బి) అవునండి.

(సి) వారి వివిధ కోర్కెలపై తీసుకున్న చర్యలతోపాటు, ఆ కోర్కెల ప్రతి సభా సమక్షంలో ఉంచబడింది.

---

*An asterisk before the name indicates confirmation by the member

Demands of The Andhra Pradesh Non-Gazetted Officer's Association

| S.No. | DEMAND. |
|---|---|
| (1) | (2) |

Economic Demands:

1. Grant 30 per cent interim relief.
2. Sanction Additional D.A. that became due from 1st.
3. Grant a monthly Medical Allowance of Rs. 30/-
4. Liberalise L.T.C. scheme by permitting 1,000 K.M. distance journey annually,
5. Enhance the rate of interest and bonus on G.P.F.
6. Grant Rs. 10,000 as retirement benefit.
7. Covert Dearness Allowance as Dearness Pay.
8. Sanction 5 per cent as H.R.A, in places with a population of 15000 and less and 15% towns with a population of 2,00,000 and more.
9. Remove the minimum service of eligibility for sanction of Family Pension.
10. Review, create and fill up the Selection Grade posts upto the date of abolition.
11. Abolish Professional Tax.
12. Grant Bonus to all Government employees.
13. Provide free education upto University level to the children of N.G.Os.
14. Evolve a national Wage-price-income policy.
15. Release the services of elected office-bearers for organisational work.

Non-Economic Demands:

16. (a) Regularise the services of all temporary employees in the city.
    (b) Absorb and regularise the services of the temporary employees not selected by the District Collectors.
17. (a) Provide house-sites for all N.G.Os.
    (b) Earmark 25 per cent of total budget of co-operative Housing Federation for grant of loans to N.G.Os
18. Abolish;
    (a) the scheme of regionalisation of local cadres.
    (b) Administrative Tribunal; and

| (1) | (2) |
|---|---|

(c) restriction in regard to educational facilities and employment opportunities,

19. Stop the scheme of premature retirement and reinstate all those prematurely retired.

20. Refund the amounts held in Compulsory Deposit.

21. Scrap the Government Servants' Conduct Rules.

22. Modify A.P. Government Life Insurance Rules.

23. Abolish Departmental Promotion Committees.

24. Permit all employees to appear for competitive examinations.

25. (a) Extend the age of retirement on superannuation to 58 years.

(b) Permit employees to retire voluntarily after completion of 20 years of service giving 10 years weightage of service.

26. Stop the practice of suspending Govt. employees pending enquiry.

27. Avoid transfers on nativity basis.

28 Restore the right to seek legal remedy and of second opportunity for defence (taken away by 42nd Amendment).

29. Conduct a Judicial enquiry into atrocities committed on the employees.

30. Scrap the proviso empowering Governors and the President to dismiss employees arbitrarily.

31. Reinstate the dismissed employees.

32. Scrap Article 31 (D) dealing with anti-national activities.

33. Accord Trade Union rights to employees organisation.

34. Check-off in pay rolls.

35. Enhance special casual leave to office-bearers.

36. Recognise all India State Government Employees Federation.

37. Hold the Price Line.

## Action Taken By Government on The Demands of Non-Gazetted Officers's Associations.

Certain Non-Gazetted Officers' Associations gave a Call for Dharna on 24-1-1979 in connection with the [illegible] of [illegible] demands that they had made earlier. Nineteen such demands, which were of a common nature, were presented by a Joint Council of Associations, Minister (Finance and Power) and the Minister for Revenue were nominated by the Government to hold discussions with the representatives of the Associations for discussing these demands. The first round of these discussions were held on 5-2-1979 with the

representatives of the Joint Council of Associations. The representatives of the Associations were requested in this meeting to give details of these 19 demands and also the demands of other Associations not included in the list of these 19 demands. The Associations have given these details We are going to have second round of discussions on the various demands with the representatives of the Associations very shortly.

The issue of extension of age of superannuation has been referred to the Pay Revision Commission and its report is awaited.

శ్రీ యం. ఓంకార్ :—ఇద్దరు మంత్రులతో సబ్ కమిటీ వేశారు. మొదటి రౌండు చర్చలు జరిగాయి. రెండవ రౌండు చర్చలు ఇంతవరకూ జరగలేదు. ఇప్పటికైనా రెండవ రౌండు చర్చలు జరుపుతారా? 19 డిమాండుల విషయములో ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ జి. రాజారాం :—ఒకసారి వారి ప్రతినిధులతో చర్చలు జరిపాము. ప్రతియొక్క డిమాండుమీద వివరాలు తెలపాలని వారిని కోరినప్పుడు వారు మొన్ననే నోటు ఇచ్చారు నిన్ననే నేను, రెవిన్యూ మంత్రిగారు, చీఫ్ సెక్రటరీగారు, ఫైనాన్స్ సెక్రటరీగారు కూర్చొని కొంతవరకూ చర్చించాము. ఇంకా చర్చలు జరుగుతున్నాయి.

శ్రీ యం. ఆదెయ్య (పాయకరావుపేట) :—మార్చి టు ఎసంబ్లి కార్యక్రమం ముందుగానే వారితో చర్చలు జరిపి పరిష్కరిస్తారా?

శ్రీ జి. రాజారాం :—పరిష్కారం చేయాలనే ఇద్దరు మంత్రులతో కూడిన సబ్ కమిటీవారిని పిలిచి మాట్లాడటం జరిగింది. ప్రతి కోర్కెపైన వివరణ కోరడం జరిగింది. ప్రభుత్వంకూడా సీరియస్‌గా, యాన్‌క్షస్‌గానే వున్నది. మార్చి మొదటి తేదీన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ వుంది. అంతకు ముందే సబ్ కమిటీతో చర్చలు జరుగుతాయి.

శ్రీ యం. ఓంకార్.- ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు వున్నా వెంటనే సానుభూతితో వారి సమస్యలను పరిష్కరించాలి. మార్చి చివరివరకూ పొడిగించాము అంటే తరువాత ఎసంబ్లి వుండదు. పోరాటాలు, సమ్మెలకూ పోకుండా వారి రోజుల్లో మొత్తం సమస్యలను సెటిల్ చేస్తారా? ఏ డిమాండ్స మీద వివరాలు అడిగారో ఆ డిమాండ్స మాకు అందజేస్తారా?

శ్రీ జి. రాజారాం :—19 కామన్ డిమాండ్స్‌ను చర్చించడం జరిగింది. మేము స్వయంగా వారిని పిలిచాం. ఒక్కొక్క డిమాండ్‌పై మీ కన్‌టెన్షన్ ఏమిటని అడిగాం. మొత్తం చర్చించాం. కమీషన్ నివేదిక మార్చి 31 వ తేదీకి రావాలి. అయినా అంతవరకూ ఆగకుండా వీలైతే అంతకు ముందే ఒప్పందానికి వస్తే బాగుంటుందనే ధోరణిలో ప్రభుత్వం వ్యవహరిస్తున్నది.

శ్రీ యం. ఓంకార్ :—వాళ్ ఎథికల్ డిమాండ్స కొన్ని వున్నాయి కదా. వాటిని సెప్రయిట్‌గా చేయవచ్చును. కామన్ డిమాండ్ 19 ఏమిటో చెప్పగలరా?

శ్రీ జి. రాజారాం :—ఉద్యోగుల ప్రతినిధులతో ప్రభుత్వం పాక్షికంగా సంప్రదింపులు జరుపుతున్నది. గౌరవ సభ్యులు ఇక్కడ ఎంత తక్కువగా ఈవిషయం గురించి ఇక్కడ చర్చిస్తే అంత ఇబ్బంది వుండదు. నాన్ ఎకనమిక్ డిమాండ్స్ ఒప్పుకొంటే సరిపోతుందంటే నాకు అభ్యంతరం లేదు, మెయిన్ డిమాండ్స్ ఎకనమిక్‌వి. వాటిమీద ఒప్పందానికి రావాలి. దీనికి ఎకనమిక్ డిమాండ్ ఇంటీరియమ్ రిలీఫ్.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—19 డిమాండ్స్ ఏమిటో మంత్రిగారు చెప్పలేదు. ఏ తేదీన వారి మెమొరాండం అందింది ? ఏ రోజు చర్చలు ప్రారంభించారు ? ఆలస్యం ఎందుకు జరిగింది ?

శ్రీ జి. రాజారాం :—గత ప్రభుత్వం వున్నప్పుడే అప్పటి ముఖ్యమంత్రిగారికి వారు 37 డిమాండులను సమర్పించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 21-4-1978 వారు ఒక లెటర్ ఎన్‌క్లోజ్ చేస్తూ ఇప్పటి ముఖ్యమంత్రిగారికి మరల ఇచ్చారు. 5-2-1979 న సబ్ కమిటిని వేయడం జరిగింది. 15-2-1979 న వారు మేము అడిగిన వివరాలను అందజేశారు,

శ్రీ పి. సుందరయ్య :—గవర్నమెంటు కంటిన్యూయస్‌గా వుంటోంది. ఏ ముఖ్యమంత్రిగారికి ఇచ్చినా గవర్నమెంటు ఒకటే. పాత మంత్రివర్గం రద్దు అయినా మీరు వచ్చిన వెంటనే ఎందుకు పరిష్కరించలేదు? వారు 21-4-78 నాడు ఇస్తే ఇంతవరకూ ఎందుకు వూరుకున్నారు ? ఇంత ఆలస్యం ఎందుకు జరిగింది ? రికార్డు కావాలంటే చదివి వినిపిస్తాను. మంత్రివర్గం వచ్చి సంవత్సరము పైగా అవుతున్నది. ఎందుకు చర్య తీసుకోలేదు ? 25-2-79 దాకా ఏమి చేస్తున్నారు ? మార్చి ఆఖరు వరకు పే కమీషను వాయిదా వేశారు, మీరు ఏమి అంగీకరించారు ? ఇంటీరం రిలీఫ్ వారు 30 పర్సంటు అడిగారు, పది పర్సెంటా 20 పర్సంటా ఏదో ఒక నిర్ణయం ఎందుకు చేయకూడదు ? వాయిదాలు వేస్తూ కాలం జరుపుతున్నారు.

శ్రీ జి. రాజారాం :—ఒకటవ జనవరి 1978 నుండి పే రివిజన్ కమీషను పనిచేయడం మొదలుపెట్టింది. వారి డిమాండ్సు 24-4-78 కి అందాయి. ఈ డిమాండ్సులో చాలా వరకు పే రివిజను కమీషన్ టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్సులో వున్నవి. 31 డిశంబరు అని అనుకున్నాం. పే రివిజను కమీషను సిఫారసులు వచ్చిన తరువాత దానిపైన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ప్రభుత్వం, వుద్యోగస్తులు అనుకున్నారు. దీనికి [illegible] సీరియస్‌నెస్ ఎందుకు వచ్చిందంటే 31 డిశంబరు నుండి మూడు నెలలు పొడిగించడం జరిగింది. పే రివిజన్ కమీషనరు అడిగారు. ఇదివరకు చెప్పాను, వారు లెటరు యిలా వ్రాశారని. అందుకని దీనికి సీరియస్‌నెస్ వచ్చింది. [illegible] అంతవరకు అందరం ఒప్పుకున్నాం. పే రివిజను కమీషన్ రిపోర్టు వచ్చిన తరువాత విచారణ చేస్తామని అన్నాం. ఇప్పుడు పొడిగించడం జరిగింది గనుక వుద్యోగ ప్రతినిధులు సీరియస్‌గా తీసుకుంటున్నారు—పొడిగించి యిది చేస్తున్నారు అది చేస్తున్నారని—పొడిగించాము, నిజమే. 31 మార్చి వరకు [illegible] ఆఖరివరకు ఆగితే బాగుంటుందన్నాం, వారు ఏదైనా [illegible] [illegible] చేసినట్లు ప్రభుత్వం ఒక సబ్ కమిటీని [illegible] 8-40 a.m.

శ్రీ పి. సుందరయ్య :—పే కమీషన్‌లో జీతాలు డబ్బు సంగతి వుంది. స్కీము ఆఫ్ రీజనలై జేషన్ లోకల్ కేడరు, పే కమీషన్‌కు సంబంధం లేదు. ప్రభుత్వం తక్షణం చేయాలి. ప్రెసిడెన్షియల్ ఆర్డరు ప్రకారం జరుగుతుంది.

శ్రీ జి. రాజారాం :—దానిని కదిలించకపోతే మంచిది. దాని పైన అందరు వుద్యోగులు ఏకగ్రీవంగా లేరు. తెలంగాణ వుద్యోగులు వుండకూడదంటే, ఆంధ్ర వుద్యోగులు తొలగించాలి అంటున్నారు. చాలా సెంటిమెంట్సుతో కూడిన సమస్య. కాబట్టి మేము, కలిసి కూర్చొమ్మని చెప్పాం, యిరుపైపుల వారు కూర్చుని ఒక అంగీకారానికి రండి అని చెప్పాము. కాబట్టి ఒకరి తరఫున ఆతురతతో తీసివేయడం సాధ్యం కాదు

శ్రీ పి. సుందరయ్య:—ఇంతవరకు ఆంధ్ర తెలంగాణ గొడవలు వచ్చి కాంగ్రెసువారు వుంటే ఆంధ్రప్రదేశ్‌ను ఐక్యంగా వుంచేదానికి. సెపరేట్ తెలంగాణ వద్దు, సెపరేట్ ఆంధ్ర వద్దు అని జోనల్ స్కీము అని రాజీగా అందరం అంగీకరించారు. ఎవరు? ఆంధ్ర వుద్యోగస్థులు కానీయండి తెలంగాణ వుద్యోగస్తులు కానీయండి—ఈ కారణంచేతనైన వుంటే ప్రభుత్వం క్లియరుగా ప్రకటించవలసింది. ఇది ఒక రాజకీయానికి సంబంధించింది, ఆంధ్రప్రదేశ్ ఐక్యతకు వచ్చిన ఒడంబడిక. ఎవరికి సంతృప్తికరం కాకపోయినా, దీనిని తిరిగి అన్ని పార్టీలు వుద్యోగస్తులు ఏకగ్రీవంగా అంగీకరించేదాకా యీ సమస్యను ఎత్తుకునే సమస్య లేదని ప్రభుత్వం క్లియరుగా చెప్పి వుండవచ్చు. రోజూ అనుమానాలు పెట్టుకొని రాద్ధాంతాలు జరిగేదానికన్నా పార్టీలు అంగీకరించినదానికి క్లియరుగా ప్రభుత్వము ఎందుకు వుండకూడదు? అన్ని పార్టీలు అంగీకరించింది. stop the scheme of premature retirement and reinstate all those prematurely retired అన్న విషయముతో కూడ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. చాలావరకు అమలు చేసింది. ఇంకా కొంతవరకు జరగలేదు. అటువంటి విషయాల్పు మీద ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోలేదు? ఇది పే కమీషనుకు సంబంధం లేదు. ఇంతవరకు రాజకీయంగా అన్ని పార్టీలు ఆమోదించిన విషయం ప్రభుత్వం, అంగీకరించిన విషయం డిక్లేరు చేస్తే ప్రజలకు వుద్యోగస్తులకు బాగుంటుంది. అప్పి రివైజ్ చేయదలచుకుంటే వేరే పద్ధతి.

శ్రీ జి. రాజారాం: - ఆ ఒడంబడిక ఏదైతే జరిగిందో అది అన్ని పార్టీల వాళ్ళు తెలుసు. 31 మార్చి 79 వరకు ప్రెసిడెన్షియల్ ఆర్డరు వుంది. ఆ తరువాత దానిని పొడిగించాలంటే ఎలా పొడిగించాలి, రద్దు చేయాలంటే ఎలా రద్దు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచనలో వుంది. అతి త్వరలో నిర్ణయానికి రావలసి వుంటుంది. రిటైర్ సెంటిమెంట్సు యిన్వాల్వ అయిన విషయము అందరిని సంప్రదించిన తరువాత నిర్ణయానికి వస్తాం.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):—అధ్యక్షా, ప్రభుత్వ వుద్యోగుల వ్యవహారములో తరచుగా పీస్‌మీల్‌గా వారి సమస్యలు ఆలోచించామని, కొన్ని పోస్టులు అప్‌గ్రేడ్ చేయడం కంటే సెపరేట్ పే కమీషన్ ఎవాల్వ్ చేసి శీఘ్రం గా వారి సమస్యలను పరిష్కారం చేయాలి. ప్రతి సంవత్సరం [illegible]

జీతాలు పెంచుమని అడిగేదానికంటే నేషనల్ పేజ్ పాలసీకి ముడిపెట్టి పరిష్కార మార్గం గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా?

శ్రీ జి. రాజారాం:—ఇది కేంద్ర ప్రభుత్వం చేయవలసింది. కేంద్ర ప్రభుత్వంయొక్క ఆలోచనలో కూడ వుంది.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల): —7వ మార్చిలోపల [illegible], పొడిగించాలా వద్దా అన్ని విషయం ఆలోచనలో వుందని మంత్రిగారు చెప్పారు. ప్రెసిడెన్షియల్ ఆర్డరు సర్వీసెస్ గురించి, రీజనలై జేషను గురించి వచ్చిన ఆర్డరు. అది 6 ఏళ్ళు వుంటుందా లేక దానికి గడువు అంటూ లేకుండా వుందా [illegible] మంత్రిగారు సెలవిస్తారా?

Sri G. Rajaram:—Sir, the Presidential order is upto 31st March 1979.

Sri Kona Prabhakar Rao:—Is it with regard to the regionalisation of services also?

Sri G Rajaram:—This is also included in the terms of presidential order.

శ్రీ పి. సుందరయ్య:—కొత్త సమస్యలు తెచ్చిపెడుతున్నారు. ప్రెసిడెన్షియల్ ఆర్డరు మార్చితో అయిపోతుంది కాబట్టి జోనల్ సిస్టం, ఫ్రీజోన్ [illegible] రిజర్వేషను సిస్టం రద్దు అవుతుందనే అర్థంగా చెప్పారు. దానిని రిలేటెడ్ [illegible] అన్ని పార్టీలతో ప్రభుత్వం చర్చించి మార్చిదాకా అది కంటిన్యూ అవుతుందని మా అండర్‌స్టాండింగ్. అది కాదంటే, సుప్రీంకోర్టుకు వెళ్లి తెచ్చుకుంటే అది వేరే సంగతి. ప్రభుత్వం ఆరకంగా చెప్పకుండా మార్చి31తో అయిపోతుంది అవతల ఏమి అవుతుందో దేవుడికి తెలును అంటే యిది పరిపాలన [illegible] [illegible] కాదు.

శ్రీ జి. రాజారాం:—మార్చి31 తో అయిపోతుంది తరువాత దేవుడికి తెలును అన లేదు. 31 వరకు వుంది. యీలోగా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఏదైనా ఒక తుది నిర్ణయానికి వస్తుంది. ఆ తుది నిర్ణయానికి [illegible] ముఖ్యమంత్రిగారు అన్ని పార్టీలవారితో ప్రతిపక్షాలతో, [illegible] చర్చలు జరపవచ్చు. ఎవరికి యిబ్బంది లేని విధంగా నిర్ణయానికి [illegible] ఆలోచన లేదని అన లేదు. చర్య తీసుకుంటున్నాం.

## A.P.P.S.C. Exams for L.D.Cs. and Typists

110—

*2440 Q—Sri P. Sundarayya:—Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that Andhra Pradesh Public Service Commission held examination for selecting candidates for L.D.C. and Typist posts in 1975;

(b) whether any further examinations were held after 1975;

(c) the number of candidates appeared in these examinations and the number of candidates selected:

(d) whether those who are selected during these tests, are given employment:

(e) if so, how many are still to be given employment;

(f) whether it is a fact that those who aro selected, could not be given jobs, because various departments, without paying any regard to the recommendations of Public Service Commission or Government orders filled up posts on temporary basis and these temporary employees are holding the posts against those who selected by Public Service Commission; and

(g) the steps the Government proposes to take in this regard?

ముఖ్యమంత్రి డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి:-(ఎ) ఆంధ్రప్రదేశ పబ్లిక్ సర్వీస్ కమీషను శాఖాధిపతుల కార్యాలయాలలోని ఎల్.డి. ఎల్ డి.ఏ టైపిస్టుల ఖాళీలన్ను సచివాలయ శాఖలలోని టైపిస్టుల ఖాళీలను గురించి 3-12-75 తేదీన ప్రకటన చేసింది. పరీక్ష 1976 డిసెంబరులో నిర్వహించబడింది.

(బి) పై పరీక్షకుతోడు, కమీషన్ను ఈ క్రింది పరీక్షలను కూడ నిర్వహించిది.

(1) పై ఉద్యోగాలకు సంబంధించి గత సంవత్సరాలలో షెడ్యూల్డు కులాల వారికి, షెడ్యూల్డు తెగల వారికి రిజర్వుచేసి ఉండి ఆ కులాలకు చెందిన అభ్యర్థులు అభ్యర్థం కానందున ఖాళీగా ఉండి పోయిన ఉద్యోగాల భర్తీకై షెడ్యూల్డు కులాలకు షెడ్యూల్డు తెగలకు మాత్రమే పరిమితమైన పరీక్ష.

(2) ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువుల మేరకు సర్వీసు కమీషను, 1977 మార్చిలో ఒక ప్రత్యేక అర్హత పరీక్ష కూడా నిర్వహించింది.

(సి) (1) 1976, డిసెంబరులో జరిగిన గ్రూపు IV పరీక్ష

| | హాజరయినవారు | ఎంపికయినవారు |
|---|---|---|
| ఎల్.డి.సి./ఎల్.డి.ఏ | 51,000 | 642 |
| టైపిస్టులు | 8,000 | 478 |

(2) షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు పరిమితం చేసిన పరీక్ష.

| | | |
|---|---|---|
| ఎల్.డి.సి./ఎల్.డి.సి. | 2,126 | 129 |
| టైపిస్టులు | 162 | 94 |

(3) ప్రత్యేక అర్హత పరీక్ష.

| | | |
|---|---|---|
| ఎల్.డి.సి./ఎల్.డి.సిలు | 850 | 308 |
| టైపిస్టులు | 372 | 357 |

డి) అవునండి.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఎఫ్) కాదండి

జి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. సుందరయ్య:—ఈ పరీక్షలో ఎంపిక అయిన వారందరికి ఉద్యోగాలు ఇచ్చారా, లేక సగం మందికే ఇచ్చారా? 8-50 A.m.

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి:—అందరికి ఇచ్చాము కాని అందరూ చేరలేదు.

శ్రీ పి. సుందరయ్య:—ఎంతమందికి ఇచ్చారు, అందులో ఎంతమంది చేరలేదు?

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి:—842 మంది ఎల్. డి. సి. లలో 389 మంది జాయిన్ అయినారు టైపిస్టులు, స్టెనో టైపిస్టులు 478 లో 360 మంది జాయిన్ అయినారు.

శ్రీ పి. సుందరయ్య:—మిగిలినవారు ఎందుకు చేరలేదో ప్రభుత్వానికి కారణాలు తెలియజేసారా?

Dr. M. Chenna Reddy:—"It is due to the fact that they have not turned up within the stipulated period of 60 days from the date of receipt of the appointment order, and also getting selection to other posts.

Definite instructions are also issued in G.O.No. 493 that all the appointing authorities not to refuse taking of Public Service Commission candidates in preference to temporary hands."

శ్రీ పి. సుందరయ్య:—ఆర్డరు ఇచ్చిన 60 రోజులలోపల కొంతమంది రాలేదని అన్నారు. ఉద్యోగం వస్తే ఎందుకు రాలేకపోయారు. ఎందుకు వద్దని అన్నారు అని తెలియజేయమని ఆ అప్పాయింటుమెంటు ఆర్డరులో ఉందా?

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి:—అదేమీ లేదు. మీరు అప్పాయింటుమెంటు అందినవారు వెంటనే వచ్చి జాయిన్ కమ్మని వ్రాశారు. ఇంకొక చోట ఉద్యోగాలు దొరికినందు వల్ల కొంతమంది రాలేదు. ఎందుకు రాలేకపోయారో కారణాలు తెలియలేదు.

శ్రీ పి. సుందరయ్య.—పంపించిన ఆర్డరు వారికి చేరకుండా మధ్యలోపోయి ఉంటే వారి గతి ఏమి కావాలి? ఆర్డరు పంపిన 60 రోజులలోపల చేరాలని ఆర్డరు ఇచ్చారు. పోస్టల్ అథారిటీవల్ల అవి వారికి చేరలేదు. ఆ పరిస్థితులలో వారి గతి ఏమిటి?

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి.—అది ఎక్సెప్షనల్ కేసు. అటువంటిది ఏమైనా ఉంటే పరిశీలన చేయవచ్చు.

శ్రీ ఇ. సుబ్బారావు (కూచినపూడి).—ఆ ఆర్డరు రిజిష్టర్డు పోస్టులో పంపించారా లేక మామూలుగా పంపించారా?

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి.—అది నేను చెప్పలేను. యథాప్రకారముగా పంపించారు. ఆ సమాచారం నా దగ్గర లేదు.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు (ఉదయగిరి) :— ముఖ్యమంత్రి గారు చెప్పిన ప్రకారంగా సర్వీసు కమిషనువారు సెలక్టు చేసారు. సెలక్టు చేసిన వారికి ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. సర్వీసు కమిషనులో సెలక్టు అయి అప్పాయింట్ మెంటు ఆర్డరు రానివారు కొంతమంది ఉన్నారు. మేము వారి పేర్లు ఇస్తే ముఖ్యమంత్రిగారు పరిశీలించి వారికి ఇప్పుడు అవకాశం కల్పిస్తారా?

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి :— ఆ పేర్లు వచ్చినప్పుడు తప్పకుండా పరిశీలన చేస్తాము.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— సర్వీసు కమిషనులో అప్పాయింటు అయి ఆర్డర్లు వచ్చి ఉద్యోగంలో చేరలేదంటే విడ్డూరంగా ఉంది. ఇంతకుముందు వేరే ఉద్యోగాలకు అప్లయి చేసి సెలక్టు అయిన వారు కూడా మళ్ళీ తిరిగి ఉద్యోగానికి అప్లయి చేసే పరిస్థితి కొనసాగిందా? దానిని పరిశీలించి ఇకముందు ఆ పొరపాటు జరుగకుండా చూస్తారా? మొదట ఉద్యోగం దొరికిన వారికి తిరిగి మళ్ళీ ఇంకొక ఉద్యోగం రావడంతో తన ఇష్టం వచ్చిన ఉద్యోగం సెలక్టు చేసుకొనడం ఇంకొక దానికి పోకపోవడం జరుగుతున్నది. దానివల్ల ఇతరులకు రావలసిన ఉద్యోగాలు రాకుండా పోయే పరిస్థితి సాగుతున్నది. కాబట్టి ఇలాగ సాగకుండా చర్యలు తీసుకుంటారా? ఇకముందు ఎల్.డి.సి లను, టైపిస్టులను రిక్రూట్ చేసుకోవద్దని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఏమైనా ఇచ్చారా?

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి :— టెంపరరీ రిక్రూట్ మెంటు చేయకూడదని స్పష్టంగా ఆర్డర్లు ఇవ్వబడ్డాయి. ఏమి ఉన్నా పబ్లిక్ సర్వీసు కమిషన్ ద్వారా కావాలనే మాట చెప్పడం జరిగింది. ఎవరైనా ఇంకొక చోట ఉద్యోగంలో ఉండి దీనికి కూడా సర్వీసు కమీషనుకు అప్లయి చేస్తున్నారా అనే కాలం పబ్లిక్ సర్వీసు కమిషను వారి దగ్గర ఉందో లేదో తెలుసుకొని లేకపోతే పెట్టమని మేము కోరుతాము. అది ఉండి కూడా దీనిని ఆటంకపరచడానికి వీలులేక పోవచ్చు. ఏమైనా దానిని పరిశీలన చేస్తాము.

## Mini Paper Industry in Srikakulam District

111—

*2602 Q.—Sri K.A.N. Bhukta (Harichandrapuram) —Will the Chief Minister be pleased to state:

(a) whether the Government are having any proposal to start a mini paper industry in Srikakulam District with jute twigs as its raw material:

(b) if so, the estimated cost:

(c) the place where the industry is proposed: and

(d) if there is no proposal whether the Government will consider to start the industry even now·

డాక్టరు ఎం. చెన్నారెడ్డి:— (ఎ) లేదండి

(బి) (సి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు

(డి) ఆ పరిశ్రమ స్థాపించడానికి ఎవరైనా ముందుకు వస్తే, వారికి అన్ని ప్రోత్సాహాలను ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ కె. ఎ. ఎన్. భుక్త:—1977లో మన స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషను మేనేజింగు డైరెక్టరు శ్రీ వి.పి. రామారావుగారు ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో జనపనార పుల్లను ముడి సరుకుగా వాడి ఒక మినీ పేపరు మిల్లు స్థాపించడానికి అవకాశాలు ఉన్నాయి. అది పరిశీలించడం జరిగింది. కొద్ది రోజులలో స్థాపించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు అది కన్సిడరేషనులో లేదని చెప్పారు, ఇప్పటికైనా ప్రభుత్వం తరఫున చేయడానికి ఏమైనా అవకాశం ఉందా?

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి:— శ్రీ పవన్‌కుమార్ గుప్తా గారు విశాఖపట్టణం నుంచి జూలై 1978లో 8 వేల టన్నుల కెపాసిటి ఫ్యాక్టరీ కోసం ఇండస్ట్రియల్ లైసెన్సుకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు అప్లికేషను ఇచ్చారు. దానిని శ్రీకాకుళం జిల్లాలోని రాజాంలో పెట్టాలని అప్లికేషను ఇచ్చారు. He has proposed to use maize straw, rice straw, etc. అని వాడాలని ఆయన ఇచ్చిన అప్లికేషనులో ఉంది. ఇది మేము గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు 30-12-78న మీ అప్లికేషను మేము అంగీకరించడానికి వీలులేదని అన్నారు. They said that he has not furnished detailed information regarding machinery, etc. అందులో ఇవన్నీ ఇవ్వలేదని అన్నారు. మళ్ళీ అప్లికేషనులో డిటెయిల్సు ఇచ్చి కేంద్ర ప్రభుత్వానికి పంపించమని ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం పక్షాన సలహా ఇవ్వడం జరిగింది. కాని ఇందులో ఆ వివరాలు ఇవ్వడానికి ఆయన ముందుకు రాలేదు. ఇప్పటికైనా అటువంటి వివరాలతో వస్తే కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడానికి, కేంద్ర ప్రభుత్వంతో కాంటాక్టు చేయించడానికి అవకాశం ఉన్నట్లు కనిపిస్తున్నది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్):— చెరకు పిప్పితో కాగితం తయారు అవుతుంది. మన రాష్ట్రంలో కాగితం కొరత ఉంది. కనుక చెరకు పిప్పితో కాగితం తయారు చేయుటకు బోధన్‌లో ఒక ఫ్యాక్టరీ పెట్టడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా ?

మిస్టరు స్పీకరు :— ఇది శ్రీకాకుళానికి సంబంధించిన వ్యవహారం. బోధన్ వ్యవహారం చెబితే వారి దగ్గర సమాచారం ఏమి ఉంటుంది ?

Supply of large quantity of arrack to small contractors

112—

*1597 Q.-Sri M. Jagannadham (Wardhannapeta):—Will the Minister for Excise be pleased to state:

(a) the reasons why arrack is not being supplied in large quantities to small contractors in 1977-78 as was done previously; and

(b) wheter it is a fact that big contraetors and illicit liquor suppliers engineered the change?

శ్రీ పి గంగారెడ్డి (అబ్కారీ శాఖా మంత్రి):—ఎ. జిల్లా కలెక్టర్ల సిఫారసు ప్రకారమే మినిమం గ్యారంటీ సారాయి నిర్ణయించబడింది. ఆ ప్రకారమే మేము కాంట్రాక్టర్లందరికీ సరఫరా చేయుచున్నాము. అంతకంటె ఎక్కువ సారాయి అవసరం ఉందని అప్లికేషను పెట్టుకుంటే, అది జెన్యూయిన్ అని అధికారులు అనుకుంటే లభ్యతనుబట్టి తప్పకుండా ఇస్తున్నాము.

బి. చిన్న కాంట్రాక్టర్లకు ఇవ్వలేదనేది మా దృష్టికి రాలేదు.

శ్రీ ఎమ్. జగన్నాధం :—గౌరవనీయులైన మంత్రిగారు ఈ శాఖను చేబట్టిన వెంటనే ఆ ఉత్తర్వు చేశారు. వారు నియమించిన కోటాకు మించి అప్లికేషను పెట్టుకొని తీసుకోవచ్చు అని చేసారు. 10% కన్నా ఎక్కువ ఇవ్వకూడదని అన్నారు. ఆ కాంట్రాక్టర్ల ప్రభావంవల్ల చాలామంది చిన్న కాంట్రాక్టర్లు నష్టపడ్డారు. ఇప్పుడు అటువంటిది లేదని అన్నారు, సంతోషం. ఈ సారా ఉత్పత్తి గవర్నమెంటు చేస్తున్నది. కాబట్టి ఈ కాంట్రాక్టరు వ్యవస్థను రద్దు చేయడానికి ఏమైనా ఆలోచన ఉందా ?

శ్రీ పి. గంగారెడ్డి:—గౌరవసభ్యులు 10% అన్నారు. పోయిన సంవత్సరం 10% ఉంటే దానిని ఈ సంవత్సరం 20% చేసారు తరువాత ఆ నిబంధన కూడా తీసివేసి జెన్యూయిన్ రిక్వయిర్‌మెంట్ ఎంత ఉంటే అంత ఇవ్వాలని పెట్టాము. దానికి ఒక షరతు పెట్టాము. ఆ నెలలో ఫిక్సు చేసిన సారాయి లేపిన తరువాత అది ఇమ్మని, రెంటల్ పే చేసేది ఒక షరతు పెట్టాము. వేరే షరతులు ఏమీ లేవు. ఎక్కడా, ఎవరికీ ఇవ్వలేదనేది లేదు. గౌరవసభ్యులు చేసినటువంటి

9-00 a. m. సూచన గురించి ఏమీ ఆలోచన లేదు.

శ్రీ ఎం. జగన్నాధం :—రెండవ ప్రశ్నకు సమాధానంరాలేదు. ప్రొహిబిషన్ గవర్నమెంటు చేస్తున్నది. ప్రజలకు అందించడానికి మధ్యన ఈ కాంట్రాక్టర్ల వ్యవస్థను రద్దు చేసే ప్రతిపాదన ఏమైనా తమ వద్ద ఉన్నదా ?

శ్రీ పి. గంగారెడ్డి :—అటువంటిది లేదని చెప్పాను.

శ్రీ ఎన్. పి. వెంకటేశ్వర చౌదరి (చిత్తూరు) :— షిప్పు చేయబడుతున్న రెంటల్స్‌కి, వీరి దగ్గర కలెక్టు చేస్తున్న ఎమవుంటుకి, దానికి సరిపడేంత. కంట్రాక్టర్సుకి లాభము వచ్చేంతవరకు సరుకు ఇస్తున్నారా. లేకపోతే ఆ రెంటల్స్ కంటే తక్కువగా సారాయి వారికి సప్లై రా చేస్తున్నారా ?

శ్రీ పి. గంగారెడ్డి :— దానికి మినిమమ్ గ్యారంటీ అని పెట్టినాము. అది కొన్ని చోట్ల తక్కువ పడుతున్నట్లు ఉంది ఈ మధ్యన దగ్గర దగ్గరగా 80 లక్షల లీటర్లు కూడా ఎక్కువ చేయించినాము. అది కనుక వారికి తక్కువ పడుతుందని అప్లికేషను పెడితే జన్యూయిన్ రిక్వైరుమెంటు ఉంది అని అనుకుంటే అప్పుడు ఏమీ నిబంధన పెట్టకుండా సప్లయి చేయడం జరుగుతుంది.

శ్రీ ఇ. సుబ్బారావు :—జన్యూయిన్ కేసెస్ నిర్ణయించేది ఎవరు ? ఎక్సయిజు వారా ? కలెక్టరా ? అది నిర్ణయించడంలో వారు లంచాలు తీసుకొని వారి ఇష్టము వచ్చిన వారికి ఇవ్వడం జరుగుతోంది కాబట్టి దానికి మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటారు ?

శ్రీ పి. గంగారెడ్డి :— కలెక్టరు ఎక్సైజు అంటే అసిస్టెంటు కలెక్టరు, సూపరింటెండెంటు గారిని అంటారు జన్యూయిను గ్యారంటీలో డబ్బు అడిగారని ఒక్క కేసు కూడా తెలియదు. అది స్పెసిఫిక్‌గా ఏదైనా ఉంటే నేను కఠినమైన చర్య తీసుకుంటానని మనవి చేస్తున్నాను.

## Amount due from Arrack Contractors

113—

*3729 Q.-Sri P. Sreerama Murthy (Amadalavalasa):—Will the Minister for Excise be pleased to state·

(a) the total amount of dues to be realised from various Arrack contractors in the State as on 30-9-1978:

(b) the total cost of the M.G.Q. that remained unlifted by the contractors (rentors) which is outstanding by 30-9-1978; and

(c) the steps taken for the realisation of the dues?

శ్రీ పి. గంగారెడ్డి:—(ఎ) రూ. 4,50,74.468.10 పైసలు.

(బి) రూ. 1,87,09,842.02 పైసలు.

(సి) రెవిన్యూ రికవరీ చట్టం క్రింద బకాయిలు వసూలు చేయుటకు చర్య తీసుకొంటున్నారు.

శ్రీ వి. నరసింహారావు (కొత్తూరు) :—ఇప్పటికీ జిల్లాలవారీగా రెంటల్ బాకీ ఉన్న సొమ్ము ఎంత ? అది వసూలు చేసేందుకు ఏమి చర్య తీసుకుంటున్నారు ?

శ్రీ పి. గంగారెడ్డి :—డిస్ట్రిక్టు వైజు సమాచారము [illegible] కావాలంటే తరువాత మనవి చేస్తాను.

శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి (కల్వకుర్తి) :—స్మాల్ ఫార్మర్ దగ్గర స్మాల్ ఎరియర్స్ ఉంటే ఎన్నో కోయర్సివ్ మెజర్స్ మనం ఎడాప్టు చేస్తున్నాము. మరి పరక్ కంట్రాక్టర్స్ దగ్గర నాలుగుకోట్ల పైచిలుకు ఎరియర్స్ ఉంటే ఎందుకు ఆ మెజర్స్ మనం ఎడాప్టు చేయడంలేదు ? దీనికి ఏమైనా డెడ్‌లైన్ ఫిక్స్ చేస్తారా?

శ్రీ పి. గంగారెడ్డి :—దీనికొరకు మేము కఠినమైన చర్య తీసుకొని మేము కలెక్టు చేస్తున్నాము. ఈ నాలుగు కోట్లు ఈ ఒక్క సంవత్సరంవి కాదు. ఇది ఎన్నో సంవత్సరాలనుంచి ఎక్యుమ్యులేటు అయినది.

శ్రీ బి. అర్ముగం (వెపంజరి) :—అధ్యక్షా, సారాయి వేలము ప్రారంభం నుంచి కంట్రాక్టర్లు, మూడు నాలుగు నెలల రెంటల్స్ బాంకులో కట్టినారు. దానిమీద ఇంటరెస్టు కంట్రాక్టర్లకు చేరాలి. అయినా అనేక సంవత్సరాలుగా లక్షలాది రూపాయలు ఎక్సయిజు సూపరింటెండెన్సు అట్లాగే పెట్టుకొని ఉన్నారు. కాబట్టి ఆ కంట్రాక్టర్లకు రావలసి ఉన్న ఆ ఇంటరెస్టు వారికి త్వరలో చెల్లించ డానికి శీఘ్రముగా ఆలోచిస్తారా ?

శ్రీ పి. గంగారెడ్డి :—అట్లా లేదు, బ్యాంకు గ్యారంటీ రూపముగానే కడతారు కాబట్టి బ్యాంకు గ్యారంటీకి ఇంటరెస్టు రాదు. ఫిక్సెడు డిపాజిట్ ఉన్న చోట అదే ఫారము క్రింద ఇస్తారు కాబట్టి వారికి ఇంటరెస్టు వస్తుంది. అట్లాంటిది ఎవరికైనా రాకుండా ఉంటే ఇస్తాము. ఇటువంటిది నా దృష్టిలో ఒక్క కేసు కూడా లేదు,

శ్రీ ఎస్. ఆల్వార్‌దాస్ (విశాఖపట్టణం) :—అధ్యక్షా, ఎడ్వాన్సు రెంటు తీసుకుంటున్నారు, బ్యాంకు గ్యారంటీ తీసుకుంటున్నారు కదా, అసలు ఈ బకాయిలు ఉండడానికి కారణం ఏమిటి ?

శ్రీ పి. గంగారెడ్డి :—ఒకసారి ఏమి అవుతుంది అంటే వారు పొరబాటుపడి చాల ఎక్కువ బిడ్ చేస్తారు. కొన్నిచోట్ల ఫామిన్ పరిస్థితి వచ్చి పరిస్థితులు వారి చేతులలో లేకుండా పోయి నష్టము వచ్చి బకాయిలు పడ పోతారు. కొన్ని బకాయిలు కావలసినంత ప్రయత్నం చేసినా కూడా వసూలు కావు. అందుకే బకాయిలు ఉన్నాయి.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :—ఎరియర్స్ ఏ సంవత్సరాలకు సంబంధించినవి ? దానిలో చెల్లించే స్థితిలేనివాడు, ఇన్‌సాల్వెంటుగా గుర్తించ బడినచో ఆ ఎరియర్స్ రైటాఫ్ ప్రపోజల్స్ ఏమైనా ఉన్నాయా ? దానికి కాలపరిమితి ఉందా ?

శ్రీ పి. గంగారెడ్డి :—దానిని రెవెన్యూ రికవరీ యాక్టు క్రింద ఎన్‌క్వయిరీ చేస్తారు. తాసిల్‌దారుగారు కలెక్టరుగారు శిఫార్సు చేస్తారు. ఇన్‌సాల్వెంటు అయితే లేకుంటే డబ్బు వచ్చే అవకాశం లేకుండా పోతే 10,000 రూపాయల వరకు [illegible] రైటాఫ్ చేస్తారు. వెయ్యి రూపాయలవరకు కలెక్టరుగారు, దానిపైన గవర్నమెంటుకి వస్తుంది. ఇన్‌స్టాల్‌మెంట్సు [illegible] కూడా ఆలోచిస్తాము.

## Country Bombs in Siddipet Police Station

114—

*2321 Q —Sri K. Govind Rao (Anakapalli):—Will the Minister for Home be pleased to state :

(a) whether country bombs were exploded in Siddipet Police Station in Medak District in the month of May 1978 ;

(b) if so, whether any one was injured ;

(c) the nature of damages that occurred due to explosion ;

(d) the reason for keeping the country bombs in the Police Station and how they were exploded ?

The Minister for Home (Sri M. M Hashim) ;—(a) Yes, Sir.

(b) No, Sir.

(c) Stands where rifles were kept were broken The main door and window of the room were damaged. Walls inside the Bell of Arms room developed some cracks.

(d) Police Constables detailed on patrolling duty in Siddipet town on 21-5-78 found 4 small size country made bombs in a polythene bag near a culvert close to the Government Arta and Science College, Siddipet. The Police Constables brought them to Police Station. Head Constable, Siddipet Police Station seized them under a cover of Panchnama and kept them in tha Bell of Arms of Poiice Station for safe custody and registered s case in Cr. No, 29/78 under section 3 of Indian Explosives Act. The bombs appear to have exploded in the Bell of Arms of the Police Station due to excess of heat and high temperature prevailing at that time.

Sri Ch Rajeswara Rao:—When the police found some country bombs in polythene bags, what is the reason for the police men to bring them and put them in the bell of Arms of the police station?

Sri M.M. Hashim:—Sir, the police constables detailed on patrolling duty in Siddipet town on 21–5-78 found 4 small size country made hand bombs in a polythene bag near a culvert close to the Government Arts and Science College, Siddipet. The police constables brought them to police station. Head Constable, Siddipet town police station seized them under a cover of Panchanama and kept them in the Bell of Arms of Police Station for safe custody add registered a case in Cr. No. 29/78 under section 3 of Indian Explosives Act. The bombs appear to have exploded in the Bell of Arms of the Police Station due to excess of heat and high temperature prevailing at that time.

Whether it was exploded due to heat, whether there was any negligence and whether the precautionary measures are taken, etc. are being considered. The Inspector-General of Police is taking suitable action against the concerned.

Sri S. Jaipal Reddy:—When were these country bombs first brought to the police station and when they exploded? What was the time lag between the two?

Sri M. M. Hashim:–It was found at about 2,00 hours by the police constables on petrol duty and it was handed over at the police station at 2.30 hours. The patrolling police constables did not expect the explosion of bombs during the transit. The Head constable seized them under a cover of Panchanama and kept tham in the Bell of Arms of Police Station and registered a case.

Sri S. Jaipal Reddy:—Minister did not appear to follow my question. My question was as to when they were first taken to the police Station. His answer was on 21st May. When did they actually explode, the date on which they exploded ?

Sri M. Omkar:—Perhaps it might be the same day.

Sri S Jaipal Reddy:—No.

Sri M. M. Hashim:—I will get the date, Sir.

شری وٹھل ریڈی : جب پولیس والے ان بموں کو ضبط کرکے پولیس اسٹیشن لے گئے توکیا ان لوگوں کو معلوم نہیں تھا کہ یہ پھوٹنے والی چیز ہے۔ پھر کیوں انکو پولیس اسٹیشن میں لاکر رکھا گیا۔کیا آپ اس پولیس سب انسپکٹر اور اس پولیس کانسٹیبل کے خلاف کارروائی کرینگے جنھوں نے اس قسم کی غفلت کی۔

Sri.S. Jaipal Reddy:—I am asking for information.

Mr. Speaker:—He will give you the information.

Sri Ch. Rajeshwara Rao:—What common sense prevailed on the police constables and head constable to bring the bombs and put them in the bell of arms for safe custody ? What type of safe custody they understood ?

Sri M. M. Hashim:—As I have already mentioned, the action of those policemen was due to ignorance on the one side and due to excitement on the other They thought it is better to take them to bell of arms. For that the department has taken suitable action. The member asked about the explosion of bombs. It was exploded on the same day.

Death of Sri J. Ramacharyulu

115—

*3498 Q.—Sri V Sobhanadreeswara Rao (Vuyyur):—Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that Sri Janaki Ramacharyulu died in Guntur General Hospital on 11-10-78 due to burns, and

(b) whether it is also a fact that Sri Janaki Ramacharyulu was in police lockup in Amaravathi police station on 10-10-78 during which period he received burns?

ముఖ్యమంత్రి (డా. ఎమ్. చెన్నారెడ్డి):—

(ఎ) అవునండి.

(బి) అవునండి. శ్రీ జానికి రామాచార్యులుకు 11-10-1978న ఒళ్లు కాలి, గాయాలైనాయి.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—పోలీసు స్టేషన్‌లో జానకిరామాచార్యులుగారికి బరన్స్ వచ్చాయి అన్నారు? what are the circumstances under which he got those burns.

డాక్టరు ఎమ్ చెన్నారెడ్డి :—11–10–78 నాడు ఉదయం 10.80 గంటలకు ఆయనను నిర్బంధించిన గదిలో నుంచి చప్పుడు రాగానే అక్కడకు వెళ్ళి కనుక్కొన్నారు. అక్కడ మంటల్లో ఆయన బట్టలు అన్నీ తగలబడి ఉండె. అవన్నీ తీసేసి ఆస్పత్రికి పంపించడం జరిగింది. దొంగతనం కేసు ఆయన మీద ఆరోపించబడింది కాబట్టి ఆత్మహత్య ఉద్దేశ్యంతో అక్కడ గదిలో ఉన్న కిరసనాయిల్ బాటిల్ తీసుకొని బట్టలపైన కిరసనాయిలు పోసుకొని నిప్పు అంటించుకున్నందుకు ఈ విధంగా మంటలు వచ్చి తగలబడ్డాయి.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—మేము కూడా జైలుకు వెళ్ళాము. జైలుకు వెళ్ళినప్పుడు పూర్తిగా చెక్ చేస్తారు. కనీసం అగ్గిపెట్టె కూడా ఉంచరు. అట్లాంటప్పుడు అక్కడికి కిరసనాయిలు ఎలా వచ్చింది. అగ్గిపెట్టె ఎలా వచ్చింది? ముఖ్యమంత్రి సమాధానం ప్రకారం లాకప్‌లో గాయాలు తగిలినందువల్ల మరణించాడు అని చెప్పుకుంటున్నారు. డిపార్టుమెంటువారు ఇలా చెప్పుకోవడం చరిత్రలోనే ఇది మొట్టమొదటిదేమో. అటువంటప్పుడు ఈ విషయంపైన సమగ్రంగా విచారణ జరిపిస్తారా? పరిస్థితి అంతా అనుమానాస్పదంగా ఉంది.

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి :—ఇది పోలీసు స్టేషన్‌లో జరిగిన సంఘటన. ఎస్. పి ఇదివరకే చెప్పాడు ఇది గార్డ్ స్టాఫ్ యొక్క నెగ్లిజెన్సువల్ల జరిగిందని. ఆ ప్రిజనర్‌కు కిరసనాయిలు అందుబాటులో ఉండేట్లుగా, అగ్గిపెట్టె అక్కడ ఉండేట్లుగా చేస్తే అది గార్డ్ స్టాఫ్ యొక్క నెగ్లిజెన్సు వారి పైన విచారణ చేస్తున్నారు. ఆయనను లాకప్‌లో పెట్టకముందు వారు చూడవలసి ఉండె. వారి నెగ్లిజెన్సు మీద విచారణ చేస్తున్నారు. మెజిస్ట్రేరియల్ ఎంక్వయిరీ [illegible]

మొదలు పెట్టారు. ఎస్. పి. ఇప్పుడు ప్రభుత్వానికి రిపోర్టు కూడా ఇచ్చారు. The departmental action against all these concerned will be taken on receipt of the enquiry report from the Sub Divisional Magistrate.

(Q.No. 116 was postponed)

## Crops Affected Due To Cyclone In Krishna & Guntur Districts

117—

* 3021 Q.—Sri Kasu Venkata Krishna Reddy (Narasaraopet):— Will the Minister for Revenue be pleased to state:

(a) the extent of crops affected due to recent cyclone in Krishna and Guntur Districts;

(b) whether any bridges have breached;

(c) estimated loss (in rupees) in the said two districts;

(d) whether the State Government have requested the Centre for assistance;

(e) if so, the nature of assistance received; and

(f) the initial steps taken by the State Government so far?

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ ఎన్. జనార్థన్ రెడ్డి):—(ఎ) దెబ్బతిన్న పంటల విస్తీర్ణం: గుంటూరు జిల్లాలో—3,38,301 ఎకరాలు. కృష్ణా జిల్లాలో—3.341 లక్షల ఎకరాలు.

(బి) గుంటూరు జిల్లాలో ఒక వంతెన, ఒక రోడ్డు ఆనకట్ట, కల్వర్టులు దెబ్బతిన్నాయి.

(సి) కృష్ణా జిల్లా: రూ. 19,016 58 లు.

గుంటూరు జిల్లా: రూ. 18,23,30,100/-లు.

(డి)(ఇ) అవునండి. వరదల మూలంగా అవసరమైన అదనపు ఖర్చు భరించడానికి కేంద్రప్రభుత్వం అడ్వాన్సు ప్రణాళిక సహాయంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 7.66 కోట్లు కేటాయించింది. పై మొత్తానికి అదనంగా కేంద్రం, రూ. 7.00 కోట్లు స్వల్పకాలిక రుణం కూడ ఇచ్చింది.

(ఎఫ్) గుంటూరు జిల్లాలో స్వల్పకాలిక రుణాల మంజూరుకై రూ. [illegible] [illegible] ... లోతట్టు ప్రదేశాలలో గండ్లు బాగుచేశారు. [illegible] [illegible] మరమ్మత్తులు [illegible]

ప్రభుత్వం ఎఫ్.డి.ఆర్. గ్రాంట్లు విడుదల చేసేంతవరకు నిర్వహణ గ్రాంట్ల నుండి డబ్బు ఖర్చుపెట్టి ముందుగానే చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ ఆఫీసర్లను ఇదివరకే ఆదేశించడం జరిగింది. తుఫాను వరద బాధితులకు పంపిణీ చేసేందుకు కృష్ణా, గుంటూరు జిల్లా కలెక్టర్లకు 250 మెట్రిక్ టన్నుల బియ్యం, 250 మెట్రిక్ టన్నుల గోధుమలు విడుదల చేశారు. 1978 ఆగష్టు సెప్టెంబరు కాలంలో చని పోయిన వ్యక్తుల కుటుంబాలకు ఒక్కొక్క వయోజన వ్యక్తికి రూ. 1,000/- లు చొప్పున పాడైన ఒక్కొక్క గృహానికి రూ. 150/- లు చొప్పున అర్హమైన సందర్భాలలో కలెక్టర్లు మంజూరు చేశారు.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు) :—మొన్న ఫ్లడ్స్ సమయంలో, అందరూ కలిసి ప్లీడ్ చేసింది ఏమంటే పర్మనెంట్ రిలీఫ్ కోసం మెజర్సు తీసుకోవాలని అడిగారు. ఇప్పుడు కేంద్రప్రభుత్వం ఇచ్చిన లోన్ 4, 5 జిల్లాలకు కూడా సరిపోదు. కాబట్టి పర్మనెంట్ మెజర్స్ ఏమి ఆలోచించారు ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—డ్రైయిన్స్ పర్మనెంట్‌గా రిపేర్ చేస్తే బాగుంటుందని ప్రభుత్వం ఇదివరకే చెప్పడం జరిగింది. దీనికి కేంద్రప్రభుత్వం వారు మీ దగ్గర నిధులు లేకపోతే మాకు వ్రాయమని సూచించారు; మా ప్రభుత్వం వచ్చిన వెంటనే. సైక్లోన్ విషయంలో కూడా శాశ్వత ఏర్పాట్లకు కొంత మొత్తం 127 కోట్ల వరకు ప్రభుత్వం సహాయం అడగడం జరిగింది. ఇది ఎక్టివ్ కన్సిడరేషన్‌లో ఉందని కేంద్రప్రభుత్వం వారు తెలపకపోయినా మా అధికారుల ద్వారా తెలుసుకోవడం జరిగింది.

శ్రీమతి జి. ధనసూర్యావతి (విడుమోలు) :—చల్లపల్లి ఏరియాకు సైక్లోన్ విషయంలో ఇచ్చిన గోధుమలు, బియ్యం చేరలేదు. అక్కడికి చేరాయా లేదా ?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ప్రత్యేక నోటీసు ఇస్తే చెబుతాను.

## Financial Assistance to Persons Affected by Cyclone, Drought Etc.

118 —

*3023 Q.—Sri Kasu Venkata Krishna Reddy:—Will the Minister for revenue be pleased to state :

(a) whether the State Government have allotted any funds to the District Collectors for rendering immediate financial assistance to the people affected by drought, cyclone, fire etc :

(b) if so, the extent of amount placed at the disposal of the Collecters : and

(c) whether there is any proposal to increase the said funds?

శ్రీ యస్. జనార్ధనరెడ్డి :—(ఎ) లేదండి. ప్రస్తుతం అమలులో వున్న ఉత్తర్వుల ప్రకారం జిల్లా కలెక్టర్లకు అనావృష్టి, తుఫాను, అగ్ని ప్రమాదాలు మొదలైనవాటికి గురియైన ప్రజానీకానికి తక్షణ ఆర్థిక సహాయం చేయుటకు మొత్తం ఎంతైన ధనమును వినియోగించు అధికారము కలదు.

(బి) (సి) ఉత్పన్నము కాదండి

శ్రీ యం. ఓంకార్ :—సామాన్యముగా అగ్ని బాధితులకు ఇస్తున్న సహాయము చాలా స్వల్పముగా ఉంది. ఒక రు. 100, మహా అయితే రు. 150 కన్నా ఎక్కువగా ముట్టడం లేదు దీనిని కనీసం రు. 500 లకు పెంచే విషయం ఆలోచిస్తారా ? అడవులు సమీపముగా ఉన్న ప్రజలకు కలప కూడా సప్లయి చేసే విషయంకూడా ఆలోచిస్తారా ?

శ్రీ యన్. జనార్ధనరెడ్డి :—అగ్ని బాధితులకు ఇచ్చే రు. 150 కాకుండా ఇప్పుడు యదార్థంగా అన్ని ప్రదేశాలలోనూ అడవులు దగ్గరలో లేకపోయినా ప్రభుత్వ అధీనములో ఉన్న చెట్లు కూడా ఇవ్వడం జరుగుతోంది. అది రు. 40 లేక రు. 20 అన్నది కాకుండా చాలా వరకు సహాయం చేయడం జరుగుతోంది. ఆ విధంగా కూడా కలక్టర్లకు సహాయము చేయమని ఆదేశాలు ఉన్నాయి. రు. 150 కూడా ఇస్తున్నారు.

శ్రీ కె. వెంకటరామయ్య :—గుత్తి దగ్గర ప్రజాపురం అనే ఒక గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఫైర్ ఇంజన్లు సకాలములో రానందున, గుర్రాలు, ఇళ్లు, కొట్టాలు కాలిపోయాయి. వారి అప్లికేషన్సు పెండింగులో ఉన్నాయి. ఆరునెలలైనా వారికి సహాయము ఏమీ అందలేదు. మంత్రివర్యులు దయచేసి ఆ విషయంలో ఆదేశాలు ఇస్తారా ?

శ్రీ యన్.జనార్ధన రెడ్డి :—అది దీనికి సంబధించినది కాదు, అయినా నేను చూస్తాను.

శ్రీ యం.ఓంకార్ :—రు.50 విలువ కలపను మాత్రమే సాంక్షను చేస్తున్నారు. రు.50 లకు ఒక్క మొగరం కూడా రాదు. అందుకని రు.500 నగదు కాని లేక కలప కాని ఏర్పాటు చేస్తారా ?

శ్రీ యన్.జనార్ధన రెడ్డి :—ఇది ఈ ప్రశ్నకు సంబంధించినది కాదు. అయినా వారికి నేను చెప్పాను. జిల్లా కలక్టర్ల స్వాధీనములో ఏమైనా నిధులు ఉంచుతున్నారా అని అడిగిడే అటువంటివి అక్కరలేదు. టి. ఆర్ 27 క్రింద ప్రొవిజన్ ఉంది అంటున్నాను. పూర్వము రు. 150 లేదు. ఇప్పుడు ఇస్తున్నాము. ఇవ్వాలని ఆదేశాలు కూడా ఉన్నాయి. ఆదేశాకుండా ఆదనముగా కలప, ఇవ్వడానికి ఉత్తరువులు ఇస్తున్నాము.

శ్రీ ఎం. ఆదెయ్య :—అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు బాధితులకు ఇస్తున్నారు. లేదని చెప్పడం లేదు. కాని ఆ డబ్బు సరిపోదు. దానిని రూ. 500 లకు పెంచితే బాగుంటుంది.

మిస్టరు స్పీకరు —వేరే ప్రశ్న వేస్తే బాగుంటుంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—ఆ ఇచ్చే నిధులను పెంచమని అందరూ అడుగుతున్నారు. అదేమైనా పరిశీలిస్తారా ?

శ్రీ యన్. జనార్ధనరెడ్డి :—తమరు ప్రశ్న చదవండి "Whether there is any proposal to increase the said funds.... ఇలాంటి దానికి పెంచేది [illegible]

ఫండ్సు అక్కరలేదు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఉన్నాయి. కలెక్టర్లు అవసరం అయినప్పుడు ఎంతయినా డ్రా చేయవచ్చు, ఆ తరువాత శాంక్షన్ దానికి ప్రతి పాదన ఏమైనా ఉందా అంటే ఉత్పన్నము కాదు అన్నాను. వారు ఎంతయినా డ్రా చేయవచ్చు

Sri V. Sivaramakrishna Rao(Badvel) : "If so the extent of amount placed at the disposal of the Collectors.. ..

మిస్టరు స్పీకరు :— ఎంత డబ్బయినా డ్రా చేయవచ్చని వారు చెపు తున్నారు.

శ్రీ వి. శివరామకృష్ణారావు :—ఉంటే గిదా డ్రాచేయడానికి ?

శ్రీ యస్. జైపాల్ రెడ్డి :— వర్షా కాలములో పేదల ఇళ్లు కూలి పోతున్నాయి. ముఖ్యంగా ఈ సంవత్సరం వేలాది కూలిపోయాయి. కలవ సహాయము చేస్తున్నామా అన్నది వేరే. వర్షాల వల్ల కూలిపోయిన ఇళ్ల వారికి సహాయము చేసేటట్లుగా ప్రొవిజన్ ఇన్‌సర్టు చేస్తారా ?

Sri N. Janardhan Reddy :—I seek your protection Sir. This does not relate to that question. It is with regard to the funds available with the Collectors when there is any emergency. సెపరేట్ క్వశ్చను వేస్తే......

Sri S. Jaipal Reddy :—What is a separate question ? You give a ruling, Sir ఏది సప్లిమెంటరీ క్వశ్చన్ ? ఏది సెపరేట్ క్వశ్చన్ ?

మిస్టర్ స్పీకరు :— అయా సప్లమెంటరీస్ వచ్చినప్పుడు దాని గురించి ఆలోచించబడుతుంది.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి :— నేను వేసినది సప్లిమెంటరీ క్వశ్చనా, సెప రేట్ క్వశ్చనా? ఏ ప్రిన్సిపుల్ దీనిని గైడ్ చేయాలి ?

మిస్టర్ స్పీకరు :— అగ్ని ప్రమాదాలకు సంబంధించినది అని మాట్లాడుతూ వర్షాలు అంటే......

Sri S.Jaipal Reddy —People affected by drought, cyclone, fire etc........ అంటే నేచురల్ కలామిటీస్. ఎక్సెప్ట్ హెవీ డౌన్ పోర్ నేచురల్ కలామిటీస్ క్రిందికే వస్తాయి. ఇక్కడ 'ఎక్స్‌ట్రా' అని ఉంది. దానిని ఇన్‌సర్టు చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి :— వర్షాల వల్ల వరదలు వచ్చి కూలిపోతే రూ. 150 ఇస్తున్నాము.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి :— వరదలు కాదండీ, హెవీ డౌన్ పోర్ వల్ల.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి :— ఫ్లడ్సు అని క్లియర్‌గా ఉంది,

## Discontinuance of Subsidy to Small Scale Industries in Backward Areas

119—

*3253 Q.-Sri P. Ashok Gajapathi Raju (Vizianagaram):—Will the Minister for Commerce, Export Promotion, Sugar Industries and Small Industries be pleased to state:

(a) whether it is a fact that the state subsidy being allowed to Small Scale Industries located in backward areas is going to be discontinued from 31st March, 1979;

(b) if so, whether the Government will consider to continue this facility; and

(c) if not, the reasons therefor?

శ్రీ కె.బి. నరసప్ప:—(ఎ) లేదండి.

(బి) (సి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

Sri P. Ashok Gajapathi Raju:—Sir, is this scheme continuing or is it supposed to be discontinued or was there such a scheme at all?

Sri K.B. Narasappa:—The scheme is being continued?

Sri P. Ashok Gajapathi Raju:—Till when it will continue.

Sri K.B. Narasappa.—Till 1-1-1981.

శ్రీ యస్. జయపాల్ రెడ్డి:—ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. మొత్తము మొత్తముల్లో రూరల్ ఏరియాస్‌లో ఎక్కడ ఇండస్ట్రీ పెట్టినా కూడా మేము సబ్సిడీ స్కీము ఎక్స్‌టెండ్ చేస్తాము అన్నారు. ఈ విషయంలో ఏమి స్టెప్సు తీసుకోబడ్డాయి. ఎంతవరకు ప్రొగ్రెసు సాధించబడ్డదో మంత్రిగారు తెలుపుతారా?

శ్రీ కె. బి. నరసప్ప:— వెనుకబడిన ప్రాంతాలలో ఇన్‌వెస్ట్‌మెంట్ సబ్సిడి 10 పర్సెంట్ యిస్తున్నాం. ఇంటరెస్టు ఫ్రీలోన్ 10 పర్సెంట్ వరకు యిస్తున్నాము. ఇదేకాకుండా Grant of 3% to all the technocraft self-employed people to set up industries.

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి:— ఈ సబ్సిడి స్కీమ్ కొన్ని నోటిఫైడ్ ఏరియాస్ వరకే పరిమితమై వున్నది. ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కొరకు ఆంధ్రప్రదేశ్ మొత్తంలో రూరల్ ఏరియాస్‌లో ఎక్కడ ఇండస్ట్రీ పెట్టినా ఈ సబ్సిడి స్కీమును ఎక్స్‌టెండ్ చేస్తాము అని చెప్పారు. ఏమి చర్య తీసుకోబడింది? ఎంతవరకు ప్రగతి సాధించబడింది?

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి:— అటువంటి ప్రకటన ఏమి లేదు. ఈ మధ్య జరిగిన కాన్ఫరెన్స్ సెంట్రల్ మినిష్టర్; బాక్‌వర్డ్ ఏరియాస్ సందర్భంలో మొత్తం అన్ని రూరల్ ఏరియాస్ కు చేస్తామనే ప్రతిపాదన యిండస్ట్రీస్ మినిస్ట్రీ వారు ప్లానింగ్ కమిషన్‌కు పంపించారు. అది తొందరలో పూర్తి అవుతుందని వారు యిక్కడ హైదరాబాదు విజిట్ చేసినప్పుడు నాకు చెప్పారు. ఆ విషయం తెలుసు. అది వచ్చేటప్పటికి అంతా నాకు సమాచారం అందినప్పుడు తెలుస్తుంది. వస్తుంది.

### Violations of A.P. Employment Act

120—

*2436 Q.-Sri Ch. Kasaiah (Kothagudem):—Will the Minister for Labour and Employment be pleased to state:

(a) the number of prosecution notices issued to the officers and Firms, Factories in the state during 1977-78 and to this date against the Violations of the Andhra Pradesh Employment Exchanges (Compulsory Notification of vacancies) Act. 1959;

(b) the number of prosecutions filed in the Court and names of the persons, firms;

(c) the nature of punishments awarded; and

(d) the number of prosecutions already withdrawn by the Government and the reasons therefor?

కార్మిక ఉపాధికల్పన శాఖామంత్రి (శ్రీ టి. వెంకటస్వామి):...

(ఎ) 1977-78లో 1,480 షోకాజు నోటీసులను జారీచేశారు.

(బి) కోర్టులో 54 ప్రాసిక్యూషన్లను దాఖలు చేశారు. వారి పేర్లు మొదలైనవి సభా సమక్షంలో ఉంచబడ్డాయి.

(సి) వివరాలు సభా సమక్షంలో ఉంచబడ్డాయి.

(డి) వివరాలు సభా సమక్షంలో ఉంచబడ్డాయి.

*Answer to Item (b) of L. A Q. No. 2436 (St) Prosecutions filed in the Court for violation of Section 5 (1) (2) and Section 4 (1) (2) of the Employment Exchange (Compulsory Notification of vacancies) Act, 1959 from 1.4.1977 to date.*

| Sl. No. | Name and Designation of Employer | Sector. | Nature of violation. |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| . | Sri A. S. R. Anjaneyulu, Executive Engineer, R.W S. Vijayawada. | Public | Non-rendition of ER 1 for the Quarter June, 1976. |
| . | Sri A.M. Swamy, Commercial Tax Officer, Krishna West 1 Vijayawada. | Public | Non-rendition of ER 1 for the Quarter June, 1976. |
| 3. | Sri Y. Raghavendra Reddy, Block Development Officer, Sidhout, Cuddapah District. | Public | Non rendition of RE 1 for the Quarter September, 1976. |
| 4. | Sri V R. Adinarayana, Ex District Social Welfare Officer, Eluru. | Public | Non--notification of vancacy of L.D.C. |
మిస్టర్ స్పీకర్ :— ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానములను బలపరుస్తూ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. లింగం గారితో కలిసి పనిచేసే అవకాశం నాకు కల్గింది. వారు నిస్వార్థ హరిజన నాయకులు. వీరిద్దరి మరణానికి నా సానుభూతి తెలియచేస్తున్నాను. సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ నిలబడాలని కోరుచున్నాను.

The question is :

"The House places on record its deep sense of sorrow at the demise of Sri M. Rama Mohana Rao, a former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved famuly."

"This House also places on record its deep sense of sorrow at the demise of Sri N. K. Lingam a former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sensce of sympathy to the members of the bereaved family".

The Motions were adopted Nem Con all members standing in silence for two minutes.

## CALLING ATTENTION MATTERS

re : (1) ATTACK BY GOONDA GANGS ON THE PEOPLE OF PEDDAPURAM AND SOME OTHER VILLAGES OF WARANGAL DISTRICT.

The Chief Minister (Dr. M. Chenna Reddy) :—Sir Jannu Chinnaiah, alleged to be a goond and said to be styling himself as Naxalite, is leading the Radical Youth League. The party came into existence in Peddapuram and surrounding villages after the murder of Sri Laxmanarayana, a Congress Party worker, in the year 1975.

There were already differences between Radical Youth League and C. P. I. (M) in Peddapuram village prior to 2-2-1979 the Radical Youth Group, as per their scheduled programme, in view of the coming Panchayat elections, were going to conduct a public meeting in the out-skirts of the Peddapuram village. Before conducting meeting, they took out a procession through the streets of Peddapuram village at about 8-40 P. M. on 2-2-1979. At that time one Sri Angarika Samma Rao, a C. P. I. (M) worker, picked up a quarrel with the processionists. Hence he was beaten and chased upto the house of More Rajeshwar Rao where the C. P. I. (M) sympathisers [illegible] both the groups when some of the sympathisers of Radical group threw stones causing simple injuries to [illegible] and two others of C. P. I. (M) group. [illegible] the C.P.I. (M) group were [illegible]

మిత్రులు రామమోహనరావుగారు 78 వరకూ శాసనసభ్యులుగా వున్నారు. వారి గురించి నాకు ఎక్కువగా తెలియదు. వారి మరణానికి నా సానుభూతి తెలియచేస్తూ తీర్మానమును బలపరుస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానములను బలపరుస్తూ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. లింగం గారితో కలిసి పనిచేసే అవకాశం నాకు కల్గింది. వారు నిస్వార్థ హరిజన నాయకులు. వీరిద్దరి మరణానికి నా సానుభూతి తెలియచేస్తున్నాను. సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ నిలబడాలని కోరుచున్నాను.

The question is :

"The House places on record its deep sense of sorrow at the demise of Sri M. Rama Mohana Rao, a former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

"This House also places on record its deep sense of sorrow at the demise of Sri N. K. Lingam a former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sensce of sympathy to the members of the bereaved family"

The Motions were adopted Nem Con all members standing in silence for two minutes.

## CALLING ATTENTION MATTERS

### re : (1) ATTACK BY GOONDA GANGS ON THE PEOPLE OF PEDDAPURAM AND SOME OTHER VILLAGES OF WARANGAL DISTRICT.

The Chief Minister (Dr. M. Chenna Reddy) :—Sir Jannu Chinnaiah, alleged to be a goond and said to be styling himself as Naxalite, is leading the Radical Youth League. The party came into existence in Peddapuram and surrounding villages after the murder of Sri Laxminarayana, a Congress Party worker, in the year 1975.

2. There were already differences between Radical Youth League and C. P. I. (M) in Peddapuram village prior to 2-2-1979 the Radical Youth Group, as per their scheduled programme, in view of the coming Panchayat elections, were going to conduct a public meeting in the out-skirts of the Peddapuram village. Before conducting meeting, they took out a procession through the streets of Peddapuram village at about 8-40 P. M on 2-2-1979. At that time one Sri Angarika Samma Rao, a C. P. I. (M) worker, picked up a quarrel with the processionists. Hence he was beaten and chased upto the house of More Rajeshwar Rao where the C. P. I. (M) sympathisers gathered and there was scuffle between both the groups when some of the sympathisers of Radical group threw stones causing simple injuries to Jagilam Komaraiah and five others of C. P. I. (M) group. Since the C. P. I. (M) group were swelling in large numbers.

one of the members of Redical group threw a country made bomb but one received injuries

3. On a complint from Jagilam Komraiah a case in Crime No 3/79 under section 157, 324, 536 I. P C read with section 3 and 5 of Explosive Substance Act was registered at Athmakur police station on 3-2-1979. When the injured, i. c Jagilam Komaraiah and others came to Athmakur Police Station to lodge a complaint, some of the C. P. I. (M) sympathisers in retaliation attacked the houses of Bolliji Yadagiri, Savaram Iylajaph and More Rajeshwar Rao and beat 8 persons (Including 3 women). belonging to Radical Youth group. On a complaint from Radical' Youth group, a case in Crime No 4/79 under section 147.452,324 I.P.C. of Athmakur Police Station was registered. By that time, Police arrived at Peddapuram Village to maintain Law and other. As the Radical Youth group headed by Jannu Chinnalu could not enter into Peddapuram Village, they beat Mothe Rajamalla and 2 others of C.P,I (M group on the out skirts of Peddapuram Village and from there they went to Lingamadngupalli and beat one Mallaian. Case in Crime No.5/79 u/s 147, 324, I P.C. and Crime No.8/79 u/s 147, 324 read with 149 I p C. of Athmakur Police Station were registered. The Radical Youth group also went to Musthiyalapalli where they beat Chilnvuri, Janardhan and 5 others in the harijanwada and Kothapalli Narsaiah in Musthyalapalli itself. Accordingly case in Crime No.7/79 u/s 147, 324 452 read with 149 I P.C. and Crime No.7/79 u/s 148, 324 read with 149 I'P C. were registered

4. Investigation revealed that in the above incidents C.P.I.(M) workers beat 8 persons including three women in Peddapuram Village and on the other side Radical Youth Group beat 9 persons in Peddapuram. 8 persons in Musthiyalapalli and one person in Lingamadugupalli.

5. In continuation of these attacks, the Radical Youth League group led by Jannu Chinnalu and 20 persons attacked the house of Pogula Agoiah of Bodduchintalapalli of Gesgonda Police Station on the night of 3-2-1979 and caused injuries to Pogula Agamma, Keti Bhadriga Reddy, Cothapalli Yellaiah and Kothapalli Chandramma due to long standing political rivalry with C.P.I (M). They were allegedly responsible for disturbing the meeting of Radical Youth League at Elkurthi on 13-11-1978 by setting fire to the dias, removing the mike set and driving away the workers of Radical Youth League from the meeting place. On a complaint by the Police Patel a case in Crime No.78/78 u/s 157, 435 I.P.C. was registered at Gesgonda Police Station.

6. Earlier on 27-12-1978, the Communist Party of India (Marxist) worker Pogala Agaiah and Gattu Linga Reddy and 20 others

Bodduchintalapalli and nearby villages attacked the house of Manidala Ratnam of Nallaballi village and attempted to murder him and set fire to his house. On a complaint a case in Crime No. 93/78 u/s 148, 307, 324 and 436 I P C was registered. The series of incidents outlined above indicated that there is a struggle for supremacy between C.P.I.(M) and Radical Youth League in these villages. Both the parties are guilty of resorting to violence to achieve their ends.

7. As on today, only three persons namely Jelvari Janardhan, Jelvari Durgaiah and his wife Narsamma are still undergoing treatment in M G. M. Hospital, Warangal. All the three are progressing well and the condition of Jalveri Janardhan is out of danger. It is not correct to say that 14 people belong to C.P.I (M) group received multiple fractures to their limbs. It is also not correct that law and order is not existing in the above villages. Police have taken sufficient precautions, registered all complaints and taken all out action to arrest the accused Promptly. Sufficient bandobust has been arranged in the above villages and out of about 30 accused, 23 accused have already been apprehended and remanded to judicial custody. After completing investigation, cases will be charge sheeted.

8. At present, the situation is peaceful in Peddapuram and its surrounding villages and hamlets i.e. Musthapalli, Boddu Chintalapalli, [illegible] and Lingamadugupally are under control.

[illegible] 10-20 a.m.
[illegible]

చేస్తాము. మూడవ తేదీన రిజిస్టరు చేసి ఎస్.ఐ. యిక్కడ బాంబులు వేశారని తెలిసిన తరువాత ఆ గ్రామానికి రాడు. ఒంటి గంటసమయానికిడి.ఎస్.పి.వస్తాడు. డి. ఎస్. పి. వూరులో వుండగానే బాంబులు ప్రేలుతూ వున్నాయి. వూరుప్రక్కన వుండే చెరువుకట్టవద్ద తాళ్ళు ఎక్కిన వారిని క్రిందకు దించి వీరు కాళ్లు చేతులు విరగగొడుతుంటారు. అయినా పోలీసు మాత్రం అక్కడకు పోదు. ఆ తరువాత వరుసగా సుమారు మూడు గంటల నుండి రాత్రి 11 గంటల వరకు అక్కంపల్లి, లింగమడుగుపల్లి, ముస్త్యాలపల్లి, బొడ్డుచింతలపల్లి గ్రామాల మీద బాంబులతో దాడులు, కత్తులు, బల్లాలు పట్టుకొని పొటవడం జరిగినవి. పోలీసువారు అప్పటికి ఎవరూ కదలరు. ఇవి అన్ని పెద్దాపురము గ్రామానికి అరమైలు నుండి మూడు మైళ్ళ లోపు వున్న గ్రామాలు. వరంగల్ కౌమకు మూడు మైళ్ళ దూరములో వున్న గ్రామాలు 10, 20 మైళ్ళ దూరములో వున్నవి కావు: యివి అన్ని జరగడానికి పోలీసు అప్పటివరకు పోలేదు. నాలుగవ తేదీనాడు యీ పేషంట్సును తీసుకువెళ్ళిన తర్వాత మా అందరి కంప్లైంట్సు టెలిఫోన్సు ద్వారా తెలిసిన తరువాత పోలీసులు కదిలారు ఇప్పుడో అప్పుడో చచ్చిపోయేట్లు వున్నాడు జనార్ధన రెడ్డి అనే టీచరు అతని మరణ వాఙ్మూలము తీసుకోమ్మంటే ఎవరు తీసుకోలేదు 14 మ దికి మల్టిపుల్ ఫ్రాక్చర్సు. అయినవనే మాట అబద్ధం అన్నారు నేను రుజువు చేస్తాను. డ్యాంకేజెస్ వున్నవి. ఇతను బ్రతుకడని డాక్టర్సు చెప్పారు, ఇతని బ్రేన్ మేటరు బయటకు వచ్చింది, ఆపరేట్ చేశాము. మూడు నాలుగు రోజులు అయితే తప్ప గ్యారంటి యివ్వలేమని డాక్టర్సు చెప్పారు, అదృష్టవశాత్తు బ్రతికి వున్నాడు. 1975 ఎమర్జన్సీ కాలములో అప్పుడున్నటువంటి కాంగ్రెస్ నాయకులు నక్సలైట్సు ఉభయులు కలిసి చేసినటువంటి దాడి-అప్పుడు బాంబులతో ఫైర్ ఆర్మ్సతో దాడి చేశారు ఆ రోజులలో అగుపడిన నక్సలైటును అగుపడినట్లుగా కాల్చివేసే రోజులు. కాల్చి వేయమని చెప్పడం లేదు. కాని ఈ కేసుల్లో పాల్గొన్నటువంటి నక్సలైట్సు మీద ఒక దెబ్బ గాని ఒక కేసు కాని లేదు. ఎందుకంటే వారు కాంగ్రెస్ నాయకులు. ఈనాడు, వాళ్ళు కాంగ్రెస్ (ఐ) నాయకులుగా వున్నారు కాంగ్రెస్ నాయకులను కేసుల్లో నుండి తీసివేశారు, మామూలు వర్కర్సును పెట్టారు, ఇల్లకికవు అల్లుండ్లగా పెంచుతూ వచ్చారు. ఫిబ్రవరి రెండు మూడు తేదీలలో ఈ సంఘటనలు జరుగుతున్నాయని అవి జరగడానికి ముందు గత సంవత్సరము బడ్జెటు సెషను జరుగుతున్న సమయము లో ప్రతి నిత్యం స్పష్టంగా చెప్పాము, ఫైర్ ఆర్మ్సు, కంట్రీమేడ్ బాంబులతో దాడులు జరుపుతున్నారని చెప్పాను కాంగ్రెస్ (ఐ) వారు కలిసి చేయిస్తున్నారు పోలీసులు దీని వెనుకాల వున్నారు మా మీద ఫాల్స్ కేసులు పెడుతున్నారు, భూస్వాములను రక్షిస్తున్నారు, గూండాయిజం చేస్తున్నారని చెప్పాము. నక్సలైట్సు కాంగ్రెస్ కలిసి పశ్చిమ బెంగాలులో 1972లో చేసినట్లు చేస్తున్నారు ఇది దుర్మార్గమైన ప్లాను అని చెప్పి వ్రాతమూలకంగా మెమోరాండంలో కూడా

కాంగ్రెస్ (ఐ) నక్సలైట్లు ఇద్దరూ ఒకరినొకరు సమర్థించుకుంటూ ఈ సంఘటనలమీద వారు వేసిన కరపత్రాలకట్ట కట్టి ముఖ్యమంత్రిగారికి యిచ్చాను. దీనిమీద ఈ రోజు వరకు విచారణ జరగలేదు. నేను ఈ సంఘటన మీద వివరంగా యిచ్చాను. నాకు ఒకటే బాధ ఇవి అన్ని వచ్చిన తరవాత ముఖ్యమంత్రిగారు పోలీసుల రిపోర్టును చదివి ఆ విధంగా నమ్ముకుండా వుంటే గానివారు మాకు ఏ కష్టం లేదు. ఎవరు తీసిన బొందలో వారే పడతారు, నాకు అభ్యంతరం లేదు. కాలం, చరిత్ర వీటి అన్నింటిని ఏ నిష్పక్షమైన ధాపాక లేకుండా బయట పెడుతాయని నాకు విశ్వాసం వుంది. ఈ మాట కూడ చెప్పాను. ఇందులో మంత్రుల పాత్ర ఏమి వుందో విచారణ జరిపించితే నేను చేసిన ఆరోపణ ఒక అబద్ధం కాకుండా రుజువు చేస్తానని ఛాలెంజి చేస్తున్నాను. తమరు హౌస్ కమిటీని అయినా వేయండి, జ్యూడిషియల్ ఎంక్వయిరీ అయినా జరిపించండి. కాంగ్రెస్(ఐ) పోలీసులు, నక్సలైట్లు ముగ్గురు కలిసి మార్కిస్ట్ కమూనిస్టుపార్టీని అణచడానికి 72లో పశ్చిమబెంగాలులో చేసిన ప్రకారము జరుగుతున్నది. 1976 నుండి జరుగుతున్నది. ఇటీవల ఇంటెన్సిఫై చేయబడుతోంది. దీని వెనుకాల శివాజీ యిప్పుడు భాస్కర్ అనే పేరుతో వ్యవహరించబడుతున్నాడు. ఆయన నక్సలైటు గ్రూప్‌కు జిల్లా కమిటి నాయకుడు. గంగారాం అనే నాయకుడు వున్నాడు. వీరిద్దరే గాకుండా అందరి పేర్లు యిచ్చాం. అయినా వీరు, పోలీసులు ఏమి అనుకుంటున్నారు. వీరిద్దరికి వున్న సంబంధాలు ఏమిటి? లిమిటెడ్ సర్వేవ్ ఏమిటి? వారు నిర్ణయం చేసుకోవలసిందే. భవిష్యత్తులో ప్రజలు తేల్చుకోవలసి వుంది. ఇప్పుడు ఏమి అవుతుంది? నిర్మూలనానికి గురి అవుతున్న మార్కిస్టు కమ్యూనిస్టు పార్టీని ఎగ్రెసివ్‌గా గూండాయిజం జరుపుతున్న కాంగ్రెస్‌వారిని పోలీసులు ఒకే గాట కడుతున్నారు. కాంగ్రెస్ (ఐ) నాయకులు వచ్చి పోలీసు స్టేషనులో వున్న తమవారిని వెనువెంటనే జమానతు యిచ్చి తీసుకుపోతున్నారు. కేసులు పెట్టడం లేదు. బాంబులు వేశారు హత్యలు చేయడానికి, కత్తులతో పొడిచారు హత్యలు చేయడానికి, పొట్టల మీద తలలమీద కత్తిపోట్లు వున్నవి. అయితే ఎటెమ్ట్ టు మర్డరు క్రింద ఒక్క 307 (ఐపిసి) కేసు పెట్టలేదు. They are not being booked. In other Instances, wherein, none has received injury, we people have been implicated under 307 I.P C, ఐ. పి. సి. క్రింద మమ్ములను పెట్టారు. ఇంతకన్నా పక్షపాతం ఏమి కావాలి? ఇప్పటికైనా ఈ విషయములో జ్యూడిషియల్ ఎంక్వయిరీకి గాని లేక హౌస్ కమిటీని వేయడానికి గాని ముఖ్యమంత్రిగారు పూనుకుంటారా? నేను రుజువు చేస్తాను ఒక్క అంశం పోకుండా రుజువు చేస్తాను.

శ్రీ పి. సుందరయ్య :— ప్రజల మీద భూస్వాములు చేసే ఆగడాలు, దానికితోడు నక్సలైట్లును రెచ్చగొట్టడానికి అవకాశం ఇస్తూ ఆ నక్సలైట్లును మీ చెప్పుచేతుల్లో ఉంచుకొని వారి తట్టు మీరు నిలబడటం లేకపోతే కాల్చివేయడం ఇది విధానం. అనాడు ఈనాడు మార్కిస్టు పార్టీని ఎటాక్ చేస్తున్నారు. ఈ ఘటనకు ముందుగా ఆరు మాసాల నుండి మేము ముఖ్యమంత్రిగారికి కరపత్రాలు

ఇచ్చాము. అంతకుముందు కాంగ్రెస్ (ఐ)కి వ్యతిరేకంగా మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు గాని జనతాపార్టీ కార్యకర్తలు గాని ఉన్నప్పుడు భూస్వాములకు భూస్వాములకు తగాదాలు వున్నప్పుడుగాని, ఒక భూస్వామికి వ్యతిరేకంగా ఇంకొక భూస్వామి ఎక్కువ డబ్బు ఇస్తే ఆ డబ్బుకు అమ్ముడుపోయే నక్సలైటు గ్యాంగ్, విప్లవం అని చేసింది తెలుసు-లక్ష్మారెడ్డిగారు మా పార్టీ గాదు. జనతా పార్టీ, అంతకుముందు కాంగ్రెస్ (ఐ) అధికారములో వున్న పార్టీ పేరు పెట్టుకొని చేసే రాజకీయాలున్నవి మంత్రుల సహాలు తీసుకొని చేస్తున్నారా అనేది విచారణ చేస్తే గాని తెలియదు.

10.30 a.m. పోలీసులు చెప్పినట్లు చేయకుండా నిజాయితీగా ఉన్నవాళ్ళను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టి దారుణంగా కాల్చి చంపిన సంఘటనలు 300 ఉన్నాయి దాని నోరు మూయడానికి ఆ కమీషను నోరు మూయించిన విషయం వాస్తవం. పోలీసుల చేతులలో, అధికార పార్టీలవారికి నక్సలైట్లు కీలుబొమ్మలుగా ఉన్నారని, ఉపయోగపడుతున్నారని ఇదివరకు చెప్పాము మేము ఇచ్చిన కరపత్రాలు, రిప్రజంటేషనులు ముఖ్యమంత్రిగారి దగ్గర ఉన్నాయి ఈ రోజువరకు 3 రహస్య దళాలుగా ఉన్నారు. ఒక్కొక్క దళంలో 10 మంది ఉండి పగలంతా గ్రామాలలోను, వరంగల్ టౌనులో ఉండడం, రాత్రిళ్లు గుట్టల్లో ఉండి బాంబులు చేసుకొని ఇళ్ళ మీదపడి దారుణంగా చంపుతున్నారు తమకు వ్యతిరేకంగా ఉంటే చంపుతామని మా కార్యకర్తలను బెదిరిస్తున్నారు శాసన సభ్యుడు శ్రీ ఎం. ఓంకార్‌ను, మా జిల్లా నాయకుడుగా ఉన్న ఆయ్యను బెదిరిస్తున్నారు. మీరు ఇందాక ఒక స్టేట్‌మెంటు చదివారు. అందులో ఆగయ్య భార్య పేరు చదివారు. రాత్రిపూట వారి ఇంటిమీదపడి ఆమెను గాయపరిచారు. కాని ప్రభుత్వం, పోలీసులు చర్య ఏమీ తీసుకోవడంలేదు. చర్య ఎందుకు తీసుకోవడంలేదంటే – అక్కడ ఉన్నటువంటి భూస్వాములు, కాంగ్రెస్–ఐ వారు చేస్తున్నారు. మార్క్సిస్టుల మీద దౌర్జన్యాలు జరుగుతూ ఉంటే. నక్సలైట్లు దౌర్జన్యాలు చేస్తూ ఉంటే నక్సలైట్లు మార్క్సిస్టులకు వ్యతిరేకం గనుక వారికి సహకారం చెప్పాలని పోలీసులు వారి మీద యాక్షను ఏమీ తీసుకోవడంలేదు. మేము అవసరమైతే ఆత్మరక్షణకు నక్సలైట్లతో దెబ్బలాడతాము, కాంగ్రెస్–ఐ వారితో దెబ్బలాడతాము, పోలీసు వారితో దెబ్బలాడతాము. గొర్రెలాగ గొంతులు కోయించుకొనడానికి ఏ కమ్యూనిస్టు కార్యకర్త ఒప్పుకోడు. అలాగ కోయించుకున్నవాడు కమ్యూనిస్టు కాడు అక్కడున్నటువంటి భూస్వాములు ఈ రకంగా రెచ్చగొడుతూ ఉంటే పోలీసులు తగు చర్యలు తీసుకొని ఆపుచేయకపోతే దాని పరిణామాలు ఎట్లాగుంటాయో ఆలోచించండి. మీరు వారిని పట్టి ఇవ్వండి, అప్పుడు మేము పట్టుకుంటాము అంటున్నారు మేము పట్టుకుంటే పోలీసులు, అక్కడెందుకు? అంటే మమ్ములను పోలీసులకు ఏ ఇన్‌ఫార్మర్ల పని చేయమంటారా? ఫలానా వారు ఈ విధంగా చేస్తున్నారని, వారు ఉన్న స్థలంతో సహా ఇన్ఫర్మేషను ఇస్తే వారిని ఏమీ చేయడంలేదు. వారు ఎక్కడ ఉన్నది పోలీసువారికి తెలుసు మార్క్సిస్టులను

అణచివేయడమే ప్రధాన కర్తవ్యంగా పెట్టుకొని వారిమీద కేసులు పెట్టడం లేదు ఇదివరకు ముఖ్యమంత్రిగారికి మేము ఇచ్చినటువంటి మెమొరాండమ్‌లు ఉన్నాయి. మార్క్సిస్టుల పలుకుబడి పెరిగిపోతున్నది వారిని అణచివేయాలని అక్కడున్నటువంటి మంత్రి శ్రీ హయగ్రీవాచారిగారు పోలీసు ఆఫీసర్సుతో చెబుతున్నట్లు తెలిసింది. బహిరంగంగా ఉండి పనిచేయడానికి మా కార్యకర్తలు ప్రాణాలు చేతిలో పెట్టుకొని తిరగవలసి వస్తే తప్పదు అనుకోండి. అక్కడ పోలీసులను నమ్మడానికి, ప్రభుత్వాన్ని నమ్మడానికి వీలు లేకపోతే పోరాడి చస్తాము అనే విధంగా చేస్తే మీరు ఏ విధంగా శాంతిభద్రతలు కాపాడతారు? మాది ప్రజలలో బలం లేకుండా గాలిలో, డబ్బుతో బ్రతికే పార్టి కాదు. పరిస్థితులు చాలా తీవ్రంగా ఉన్నాయి. ప్రభుత్వం పదేపదే నక్సలైట్ల మీద కక్ష పూనతామని చెబుతూ వారిమీద చర్య తీసుకోవడం లేదు కాబట్టి అక్కడున్నటువంటి పోలీసు ఆఫీసర్సును మార్చకపోతే పరిస్థితులు విషమిస్తాయని మనవి చేస్తున్నాను. అవతల జరిగేదానికి మా బాధ్యత కాదు. పశ్చిమ బెంగాలును ఎందుకు ఉదహరించాము అంటే ఆనాడు ఉన్నటువంటి ప్రభుత్వం 206 మంది మా కార్యకర్తలను చంపించింది. ఆనాడు ఉన్నటువంటి ప్రభుత్వం పోలీసులను, నక్సలైట్లను ఉపయోగించుకొని చేశారు, వారు ఎప్పుడైతే చేయరో అప్పుడు వారిని కాల్చడం ప్రారంభించారు. అటువంటి పరిస్థితిని మళ్ళీ ఆంధ్రప్రదేశ్‌లో తీసుకొని రావద్దని, దానికి గట్టి చర్యలు తీసుకోవాలని, పోలీసు వెర్షను మాత్రం మీరు నమ్మవద్దని మనవిచేస్తున్నాను.

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి — అధ్యక్షా, నేను చదివిన రిపోర్టులో గౌరవనీయులైన ఓంకార్ గారు ఇచ్చినటువంటి మొదటి స్టేట్‌మెంటులో వారు ఎక్కడా కాంగ్రెస్–ఐ వారి సంగతి కనిపించలేదు. ఇది అంతా కాంగ్రెస్–ఐ వారు వెనకాల ఉండి నక్సలైట్లతో చేయిస్తున్నారు అని వారు చెప్పిన మాట సరైనది కాదని మనవిచేస్తున్నాను. మేము పోరాటం చేస్తాము, మామూలుగా ఉండము అని వారు అంటున్నారు అది కొత్తది ఏమీ కాదు. దేశం అంతా తెలుసు. అవసరమైతే యుద్ధం చేస్తామని మాటకు వారికి ఉన్నటువంటి విశ్వాసం అనేక సంవత్సరాల నుంచి మనం చూస్తున్నాము. ఇందులో ఎంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు చంపబడ్డారు అనేమాట నేను చెప్పదలచుకోలేదు, ఇప్పుడు అనవసరం. ఇందులో కాంగ్రెస్ వారు ఉన్నారు అనే మాట వాస్తవం కాదు. రాడికల్ యూత్ వారు మాకు దగ్గర అని కాని మార్క్సిస్టులు దూరం అని కాని, మార్క్సిస్టులు మాకు దగ్గర, రాడికల్ యూత్ వారు దూరం అని కాని కాదు, ఇద్దరిమీద పోలీసువారు కేసులు పెట్టారు. 5,6 చోట్ల కేసులు పెట్టారు. వీరిపైన, వారిపైన కేసులు పెట్టారు. వీరు - కొట్టారు అనే మాటలు కూడా రిపోర్టులో ఉన్నాయి. రాడికల్ యూత్ వాళ్ళు ఎంతమందిని కొట్టారో నేను చదువుతాను.

Investigation revealed that in the above incidents CPM workers beat 8, persons including 3 women in Peddapuram village and on the

other side radical group beat 9 persons in Peddapuram and 8 persons in Mustaidpalli. వాళ్ళు ఏమీ కొట్టలేదని, అళ్ళుళ్ళలాగ చూసుకోవలసిన అగత్యం లేదు. నిజానికి హింసా విధానం మీద విశ్వాసం ఉండి అటువంటి కార్యక్రమాలలో ఎవరు పాల్గొన్నా—చివరకు కాంగ్రెస్-ఐ వారు పాల్గొన్నా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని మనవి చేస్తున్నాను. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి అంటే ఆ విధంగా ఉండాలని నేను మనవి చేస్తున్నాను. ఎవరెవరి మీద కేసులు పెట్టినది మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్ ఓంకార్ .—నేను వ్రాతపూర్వకంగా ఇచ్చాను, విచారణ చేయిస్తారా? నేను రుజువు చేస్తాను, లేకపోదే ఏ శిక్షకు అయినా సిద్ధపడతాను. రుజువు కాకపోతే నా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తాను. పోలీసులకు, నక్సలైట్లను కలుపుకొని కాంగ్రెస్-ఐ వారు చేస్తున్నారు మీరు విచారణకు సిద్ధపడతారా ? జుడిషియల్ ఎంక్వయిరీ కాని హౌసు కమిటీ కాని వేసి విచారణ చేయిస్తారా ?

శ్రీ పి సుందరయ్య :—ముఖ్యమంత్రిగారు ఓంకారు ఇచ్చిన స్టేటుమెంటులో కాంగ్రెస్ (ఐ) మీద నేరారోపణ చేయలేదు. ఇదే మొదటి పర్యాయము చేస్తున్నారు అన్నట్లు వారు సమాధానం ఇచ్చినట్లు కనబడుతోంది. నేను వారి దృష్టికి తీసుకువచ్చేది ఏమిటంటే బహుశః వారి దగ్గరకు చాలమంది వస్తూ ఉంటారు చాల కాగితాలు వస్తూ ఉంటాయి అన్నీ వారు చదవటం సాధ్యం కావని ఒప్పుకున్నా ఇటువంటి ముఖ్య విషయాలు వచ్చినప్పుడు వారి సెక్రెటరీ వారి దృష్టికి తీసుకురావలసి ఉంటుంది. ఇది 26 సెప్టెంబరు——

డాక్టరు ఎం. చెన్నారెడ్డి : నో నో, ఈ తీర్మానం గురించే నేను చెప్పాను. తీర్మానంలో వారు ఇచ్చిన స్టేటుమెంటు ఏదైతే ఉందో దేనిని బట్టి అయితే నేను ఇచ్చినానో ఆ విషయాన్ని గురించి చెప్పానుగాని మిగతావి ఇవ్వలేదు అనే మాట నేను అనలేదు. అది నేను చదివాను. దానిని విచారణకు పంపించాను.

శ్రీ పి. సుందరయ్య :—ఎందుకంటే తీర్మానం వ్రాసేటప్పుడు వారు గుండాలు అని వ్రాయకుండా నక్సలైట్లు కాంగ్రెస్-ఐ తో సహా అని వ్రాసి ఉండవలసి వచ్చింది. కాని టెక్నికల్ గాను, ప్రొసీజర్ ప్రకారం గాని మాటలు వదిలి వేయవలసి వస్తుంది. కాని అ సమస్య వచ్చినప్పుడు దాంట్లో లేకపోయినా అప్పుడు 28-9-78న ఓంకార్, ఎం.ఎల్.ఏ. ఇక్కడ జరిగిన ఘటనలు అన్నిటినీ ఏ కాంగ్రెస్ నాయకులు స్థానికంగాఉన్నవారు శ్రీ హయగ్రీవాచారిగారు అక్కడ ఉన్న డి.ఎ.పి. తోను చెప్పిన విషయాలు వ్రాశారు. ఇప్పటికి దాదాపు ఇది జరిగి 5 మాసాలు అయింది. ఈ ఐదుమాసాలలో ఏమిచర్య తీసుకున్నారు ? ఈ లోపల ఇంకా దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి ఇంకో పర్యాయము తీసుకువస్తున్నాను.

(2) Cutting orders issued to Sugarcane growers, Palakonda etc. by the Cooperative Sugar Factory, Amadalavalasa

లఘు పరిశ్రమలు, చక్కెర పరిశ్రమ శాఖ మంత్రి (శ్రీ కె.బి. నరసప్ప):— ఆమదాలవలస చక్కెర ఫ్యాక్టరీ 18-1-1979 తేదీ నుండి గానుగాడటం మొదలు పెట్టింది. ఆ ఫ్యాక్టరీ 12-2-1979 తేదీ వరకు 25,566 మెట్రికు టన్నుల చెరకు సేకరించింది. శ్రీకాకుళం జిల్లా కలెక్టరు ఆ ఫ్యాక్టరీ ఛైర్మనుగా వున్నారు. ఆయన అన్ని ప్రాంతాలకు చెందిన పెక్కుమంది చెరకు పెంపకందార్లతో సంభాషణలు జరిపి ఆ చక్కెర ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేసే విషయంలో యేర్పాట్లు చేశారు. ప్రస్తుతం వేసిన పంట పరిస్థితిని దృష్టిలో వుంచుకుని, చెరకు సరఫరా చేయడానికి ఒక కార్యక్రమం రూపొందించినట్లు తెలిసింది. ఆ ఫ్యాక్టరీ ఎక్కువ పరిమాణంలో చెరకును గానుగ ఆడించుటకు వీలుగా తొందరగా పంటకు వచ్చే రకాలరు రాజం, పాలకొండ తాలూకాలలో దెబ్బతినే అవకాశం గల ప్రాంతాల లోని చెరకును ముందుగా నరుకుటకు ఉత్తరువులు ఈయబడుతున్నాయి. ఈ సంవత్సరం చెరకు దిగుబడి పడిపోయిన దృష్ట్యా, ఫ్యాక్టరీ అవసరాలకు సరిపడినంత చెరకు సరఫరా కాదేమోనని భయబడుతున్నారు. అందుచేత చెరకు పెంపకందార్లతో సంభాషణలు జరిపి చెరకు సరఫరా చేసే కార్యక్రమం రూపొందించబడుతున్నది.

శ్రీ ఎం. వి. పరాంకుశం (ఉనుకూరు):—అధ్యక్షా, తమకు తెలుసు. వెనుక బడ్జెటు సమావేశాలలో ఈ ఫేక్టరీ మేనేజుమెంటు రైతులకు ఇవ్వవలసిన చెరకుకి టన్నుకి పే చేయవలసిన ఎమవుంటులో పది రూపాయలు తగ్గించడమే కాకుండా లారీ సప్లయి చేయడంలో పర్మిట్ ఇవ్వడంలో లంచాలు పుచ్చుకుంటున్నారని ఫిర్యాదు చేయడం అది కాల్ ఎటెన్షన్ ద్వారా ఈ సభలో ప్రభుత్వ దృష్టికి తేవడం, షుగరు కేను డైరెక్టరుగారు వెళ్ళి ఆ విషయాలు విచారించడం అది అంతా కూడా జరిగింది. ఆ ఫిర్యాదు చేసినటువంటి గ్రామాలు పాలకొండ, తంపటాపల్లి, బుక్కూరు, గోపాలపురం, పరశురామపురం వగైరా గ్రామాలు, ఎవరు పిటిషను పెట్టారో వారు. అందులో ముఖ్యంగా కేను డెవలప్ మెంటు ఆఫీసరు రంగారావు అని ఉన్నారు. ఆయన పైన ఈ ఫిర్యాదు వచ్చింది. పిర్యాదు చేసిన గ్రామ రైతులు అయినప్పటికి కూడా వారు చెప్పినట్లు నెలరోజుల క్రిందట ఫ్యాక్టరీ ప్రారంభం అయినా నేటివరకు ఏ గ్రామాలనుంచి ప్రభుత్వానికి ఫిర్యాదు వచ్చిందో ఆ గ్రామ చెరకు రైతులనుంచి ఒక్క టన్ను చెరకు కూడా తీసుకోకుండా పక్షపాతంలో వ్యవహారాలు మేనేజిమెంటు ఈ నాటికి చేస్తోందని తమద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఇలాంటి పక్షపాతం అంటే ఒక్క ఎక్కడో లంచగొండి తనాన్ని లేకపోతే ఒక అన్యాయము. అవకతవక పనులను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే ఆ గ్రామ చెరకు రైతులను హింసించడం పక్షపాతంగా చూడడం అనేది న్యాయం కాదు. ఫిర్యాదు చేసి పది రోజులు అయింది. డైరెక్టరు వెళ్ళి విచారణ చేశారు. ఏమీ చర్య కూడా తీసుకోలేదు. నాకు ఒక్క విషయం మాత్రం రైతులు అంతా ఏమి చెబుతున్నారు అంటే అక్కడ ఉన్నటువంటి కేన్ డెవలప్ మెంటు ఆఫీసరు

గారు రంగారావు గారు అనే ఆయన ఫ్యాక్టరీతో పుట్టి ఈ రోజుకి బాగా పెరిగి ఉన్నాడు అని ఆయన కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యునకు ఒక కాంగ్రెస్ (ఐ) పార్లమెంటు సభ్యునకు దగ్గర బంధువు అయినందువల్ల ఈ ప్రభుత్వము ఏమీ చర్య తీసుకోలేక పోతోంది అని రైతులకు అనుమానంగా ఉంది. నాకు కూడా అదే అనుమానం వస్తోంది దయచేసి మంత్రిగారు ఇప్పటికైనా విచారణలో ఏమీ తేలింది, వారిపైన ఏమీ యాక్షన్ తీసుకున్నారు అన్నీ తెలియచేయాలని నేను కోరుతున్నాను నేను కాల్ అటెన్షన్ ఇచ్చిన తరువాత ఆ గ్రామాలలో చెరకు తీసుకోవడం అనేది మొన్ననే ప్రారంభించారు. అందుచేత ఇలాంటి అక్రమాలు జరగకుండా ఫిర్యాదు వచ్చిన వెంటనే తక్షణ చర్యలు తీసుకుంటే బాగుంటుందని రైతులకు రక్షణ కలుగుతుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. కలెక్టరు చేస్తున్నాడు అంటున్నారు ఫ్యాక్టరీకి మేనేజింగు డైరెక్టరు కొన్ని నెలల నుంచి లేకుండా ఉన్నందువల్ల ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని కూడా తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇంకొక్క విషయం పది నెల క్రిందట 50 లక్షల రూపాయలు రైతులకు చెల్లించవలసిందని ఫిర్యాదు చేస్తే నేటికి కూడా చెల్లించకపోవడానికి కారణం ఏమిటో మంత్రిగారు తెలియజేయాలి

శ్రీ కె.బి. నర్సప్ప :—అధ్యక్షా, ఈ ఆముదాలవలస ఫ్యాక్టరీకి ఈ సారి సరిపోయేంత చెరకు దొరుకుతుందో లేదో అని మాకు అనుమానంగా ఉన్నప్పుడు ఇందులో పక్షపాతం ఏమీ ఉండదు. గౌరవ సభ్యులు చెప్పినట్లు కొన్ని పల్లెలనుంచి చెరకు తీసుకోవడం లేదని రిపోర్టు వచ్చిన వెంటనే ఆ పల్లెలనుంచి కూడా చెరకు తీసుకోవడానికి ప్రారంభించబడింది అది కాకుండా వారు చెప్పినట్లు కొన్ని ఎలిగేషన్స్ పైన శ్రీకాకుళము జిల్లా కలెక్టరుగారుని ఆదేశించడం జరిగింది. దీనిని ఎంక్వయిరుచేసి రిపోర్టు త్వరగా సబ్మిట్ చేయమని చెప్పాము. ఎం.డి. లేరు అన్నారు. వాస్తవం. కొన్ని దినాలుగా అక్కడ ఎం.డి. లేక పోవడం వల్ల ఒక నెల క్రితమే ఎం.డి.ని ఎప్పాయింటు చేశాము వారు ఛార్జి తీసుకున్నారు కూడా. ఆ బ్యాక్‌వర్డు ఏరియాలో కొన్ని అవకతవకలు జరిగిన మాట నిజమే. ఆ కలెక్టరుగారిని ఈ ఫిర్యాదులు అన్నిటిని విచారించి రిపోర్టు సబ్‌మిట్ చేయమని చెప్పాము.

శ్రీ ఎం.బి. పరాంకుశం :— పేమెంటు సంగతి చెప్పలేదు. 50లక్షల రూపాయలు రైతులకు చెల్లించవలసివుంది, దానిని గురించి మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటారు ?

శ్రీ కె.బి.నర్సప్ప :—అన్నిఫ్యాక్టరీలకు బకాయిలు ఉన్నాయి. త్వరలోనే పరిష్కారము చేయదలచుకున్నాము.

## Papers Laid On The Table

### Amendment to the Andhra Pradesh Distillery Rules, 1970:

Sri P. Ganga Reddy:—Sir, I beg to lay on the Table copies of the amendment to the Andhra Pradesh Distilley Rules, 1970 issued

under the Andhra Pradesh Excise Act, 1968 in Government Memo. No 3157/El/77-9, Revenue Dt. 25-7-1978 and published in the Rules Supplement to part II of the Andhra Pradesh Gazette No 39, dated 2-11-1978 at pages 617-618 as required under section 72 (4) of the Andhra Pradesh Excise Act, 1968

Amendment to the Andra Pradesh Brewery Rules, 1970.

Sri P Ganga Reddy —Sir, I beg to lay on the Table copies of the amendment to the Andhra Pradesh Brewery Rules, 1970 issued under the Andhra Pradesh Excise Act, 1968 issued in Government Memo No, 3308/El/77-8, Revenue dated 16-8-1978 and published in the Rules Supplement to part II of the Andhra Pradesh Gazette dated 21-9-1978 at pages 460-462 as required under section 72 (4) of the Andhra Pradesh Excise Act, 1968.

Annual Administration Report of the Andhra Pradesh Khadi and Village Industries Board.

Sri P. Seshavataram:—Sir, I beg to lay on the Table under sub-section (2) of section 22 of the Andhra Pradesh Khadi and Village Industries Board, Act, 1958, a copy of the Annual Administration Report of the Andra Pradesh Khadi and Village Industries Board for the year 1976-77.

Mr Speaker —Papers laid.

## GOVERNMENT BILL

The Andhra Pradesh Water (Abolition) Amendment Bill, 1979.

Sri P, Ganga Reddy. Sir, with your on behalf of the Revenue Minister, I beg to move for leave to introduce the Andhra Pradesh Watans (Abolition) Amendment Bill, 1979.

Mr Speaker: Motion moved.

The question is:-

" That leave be granted to introduce the Andhra Pradesh Watans (Abolition) Amendment Bill, 1979."

The motion was adopted and the Bill was introduced.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1979-80 (Ceneral Discussion.)

శ్రీ బి సుందరరామయ్య (అల్లూరు) :—అధ్యక్షా, 1979-80 వ సంవత్సరం 11-50 a.m. ప్రవేశపెట్టిన బడ్జెట్టు రెండు ప్రధాన ప్రాతిపదికలమీద ప్రవేశపెట్టబడింది. ఒకటి ప్రొవైడింగు లార్జర్ ఎంప్లాయిమెంటు ఆపర్చ్యునిటీస్ అనేది ఒకటి, తరువాత మైన్ ఎంఫసిస్ ఈజ్ ఆన్ ది మీటింగ్ ఆఫ్ ష్పిల్ ఓవర్ కమిట్‌మెంట్స్ ఇన్ సెక్టార్స్

లైక్ ఇరిగేషన్ అండ్ పవర్ అనే ఈ రెండు ముఖ్య ప్రాతిపదికల మీద ప్రవేశపెట్టబడిన బడ్జెటు.

ఈ ప్రాతిపదికలో ఎంతైనా ముఖ్యమైన విషయం ఈ రోజు మన ఆహార ధాన్యాలు మిగులు అవుతున్నాయంటే ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మన ప్రజలు తినలేక కాదు, కొనలేకనే మిగులు అయిపోతున్నాయని గమనించినందువల్లనే ఎంప్లాయిమెంటు అవర్చ్యూనిటీస్ ఎక్కువ చేయాలనే ప్రాతిపదికను ముఖ్యంగా తీసుకున్నాను. పెట్టుబడి పెట్టిన పనులు పూర్తి అయితే గాని వాటి వల్ల లాభాలు రావు. అవి త్వరగా పూర్తి చేయడం కూడా ముఖ్యం. ఈ ప్రాతిపదికల మీద ప్రతిపాదించబడిన బడ్జెటు ఈసంవత్సరం ఎక్కువ ఉపయోగకరమైన రిజల్ట్సు ఇస్తాయని నేను నమ్ముతున్నాను. దీనిలో స్పెషల్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ అనే హెడ్ క్రింద వారు చెప్పారు.

The existing potential in all sectors and the infrastructure available in Government and various other public sector undertakings is sought to befullyutilised inpromotingeployment of this targetgroupm.

అని అన్నారు. ఇంత స్పెసిఫిక్‌గా ఇక్కడ మెన్షన్ చేసివున్నప్పుడు పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్‌ను ఎంప్లాయిమెంట్ పొటెన్షియాలిటీకి హార్నెస్ చేస్తామని నిర్దిష్టంగా చెప్పినప్పటికి కూడా గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు ఎందుకనో కొంత రాంగ్ థింకింగ్ ఉండే అంశాల మీద వారు అభ్యంతరం వ్యక్తం చేశారు దీంట్లో చదివింది చూస్తే పబ్లిక్ సెక్టారును ప్రయివేటు వారికి ధారాదత్తం చేయమనే ఇన్‌డైరక్టు ఎన్స్యూరెన్సు కూడా ఉంది.
The public undertakings sought to be fully utilised in promoting employment of this target group

ఈ విషయం చెప్పిన తరువాత వేరే భయం అక్కరలేదు. ఎంప్లాయిమెంట్ అనేది ఇంతవరకు ఎడ్యుకేటెడ్ పీపుల్‌కు సంబంధించే ప్రస్తావించబడిఉంది.
How about employment in agricultural sector ?

వ్యవసాయంలో సంవత్సరానికి నూరు రోజులు తప్ప మిగతా 265 రోజులు ఏ ఉపాధి లేదు. ఈ మనుషులు పనిచేయడానికి వేరే ఆస్కారంలేని పరిస్థితిఉంది. వారి సంగతి పూర్తిగా మరచినట్లుగా కనపడుతున్నది. వ్యవసాయ కార్మికులకు మిగతా 200 రోజులు ఉపాధి కల్పనకు పథకం వేయాలని కోరుతున్నాను. ఆ తరువాత It is also intended to provide simultaneously one or t other economic schemes to the beneficiries of the housing programme, అని అన్నారు. ఇది ఇంప్లిమెంటేషన్‌లో చూస్తే కొంత అర్జంటుగా ఉన్నట్లుగా ఉంది. నేను ఒకసారి చెప్పాను ఈ రీజినల్ డెవలప్‌మెంటు బోర్డునుంచి కొన్ని ఫండ్స్ డైరెక్ట్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కు ఇవ్వాలని ఉపాధి కల్పనకు పనికి

వచ్చే ప్రాజక్టులను డెవలప్ చేయకుండా ఏ పి జి సెంటరుకో, ఎక్కడో రిసర్చి చేయడానికో 6 లక్షలు డైవర్టుచేసి రీజినల్ డెవలప్ మెంటు బోర్డు ఫండ్సు వెచ్చించాము అనేమాట ఒకటి చెప్పారు. డబ్బు వెచ్చించడానికే ఈ బడ్జెట్ ఎలాట్ మెంట్ చేసింది? దానికి ఉపయోగకరమైన యుటిలిటీ వేల్యూ ఉందా లేదా? డబ్బు వెచ్చించడమే ప్రధానంగా పెట్టుకుంటే, దాని యుటిలిటీ వేల్యూ కంట్రోల్ చేయడానికి పెరఫారమెన్స్ బడ్జెట్ ఒకటి ఉండాలి. ఇరిగేషన్ గురించి ఒక విషయం మనవిచేస్తాను. వ్యవసాయం చేసే పద్ధతులలో రెండు రకాలు ఉన్నాయి. నీటి సదుపాయం కలుగజేసిన వ్యవసాయం, నీటి సదుపాయం కలుగజేయని వ్యవసాయం. నీటి సదుపాయం కలుగజేయడానికి ఈ ప్రభుత్వం జనరల్ ఫండ్స్ నుంచి ఎన్నో కోట్లు ఖర్చుపెట్టి భూమికి నీటివసతి కల్పిస్తున్నది. ఈ ఖర్చు పెట్టిన ఎమౌంట్ చూస్తే చాదాపుగా ఒక్కొక్క ఎకరానికి 5 వేల రూపాయలు ఖర్చుచేసి నీటి వసతి కలుగజేస్తున్నది. అయితే నీటి వసతి కలుగజేయకుండా ఉండే భూమిలో ఏ విధమైన అనువు లేకుండా పంపులతోనైతేనేమి, వర్షాధారంతో అయితేనేమి వ్యవసాయం చేస్తున్నారు వాటికి నీటివసతి కలుగజేస్తే అతనికి ఇచ్చే ఉపయోగకరమైన సర్వీసెస్‌కు నీటి వనరులకు సెస్ మాత్రమే ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పుడు పంపు పెట్టి నీటివసతి కలుగచేసుకుంటే ఎకరానికి 2 వందలు 3 వందలు పడుతుంది. అదే వ్యవసాయం ప్రభుత్వం నీటివనరులు కలుగజేస్తే 30, 40 రూపాయలు సరిపోతుంది. వ్యవసాయరంగంలో కాకుండా పారిశ్రామిక రంగంలో ప్రొడక్షన్ కాస్టు ఒక చాంట్లో ఎక్కువ ఇంకో చాంట్లో తక్కువ ఉంటే దానిని సమతలం చేసి ఎక్కువ అయ్యేవాటికి కొంత డబ్బు ఇచ్చి అందరికి ఒకటే ప్రొడక్షన్ కాస్టు అయ్యేట్లుగా ఏర్పాటుచేసి ఆ ప్రొడక్షన్‌ను ఎక్కువగా ప్రొడ్యూస్ చేయడానికి అనువైన వసతులు కలుగజేస్తున్నారు. అయినా ఇరిగేషన్‌లో ఆ తలంపు లేనట్లుగా ఉంది. ఇక్కడ పంపువేసి పండించినా ప్రభుత్వ నీటివసతి తీసుకొని పండించినా ప్రొడక్షన్‌కు ఒకటే ధర ఇస్తున్నారు. కాస్టు ఎక్కువ అయినప్పుడు పంపు వేసి పండిచేవాడికి ఏవిధంగా భుక్తి జరుగుతుంది? పంపుతో పండించిన వాడికి, ప్రభుత్వం నీటివసతి కలుగజేసిన వాడికి కూడా ఒకరి దగ్గరనుంచి ఒకరికి కాస్టు ఎడ్జస్టుచేసి, పంపు వేసుకున్నవాడికి ఎలక్ట్రిసిటీ చార్జెస్ తగ్గించి, మీరు ఎకరానికి 5 వేలు ఖర్చుపెట్టి ఇచ్చేవాడికి కొంచెం ఎక్కువ చేసినా కూడా వ్యవసాయ రంగంలో సమతలం చేయడానికి ఉపయోగపడుతుంది

ఈ విధంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. విద్యా విషయంలో విద్యార్థులను ఏ విధంగా ఎక్కువ తరగతులలో చెప్పించి విద్యాబోధన చేయాలనుకున్నారో చెప్పారు.

Tee coverage is expected to go upto 85% in the case of boys, and 69% in the case of girls,

అని అన్నారు. ఇంకో ఏజ్ గ్రూప్‌లో 42 మరియు 23 అన్నారు. ఇది చాలా మంచి అభివృద్ధి తీసుకొన్న విద్యార్థులకు చదువు చెప్పడానికి ఉపాధ్యాయుల విషయం ఏమి అయింది? ఆ ప్రస్తావన్న లేదు. ఇప్పుడు ఉండే విద్యార్థులకు చదువు చెప్పడానికి ఉపాధ్యాయులు లేరు. విద్య క్రింద దానికి ప్రొవిజన్

ఎక్కడా లేదు. చేర్పించిన విద్యార్థులను నాలుగు రోజులు ఉంచలేక పోయాము, అతనికి చదువు చెప్పే ఉపాధ్యాయుడు లేడు. మధ్యాహ్న భోజనాలతో, ఎప్పర మెంట్లతో విద్యార్థులను క్లాసులలో ఉంచాలనుకుంటే It is self-deceit అని చెపుతున్నాను. సింగిల్ ఉపాధ్యాయ స్కూల్సు ఉన్నాయి వాటిలో 5 క్లాసులు ఉంటాయి ఇక్కడ ఉపాధ్యాయుడు ఉండడు. ఏ విద్యార్థికైనా చదువు వస్తుందా ? ఇలాంటి విద్య విషయంలో అక్కడ ఇచ్చిన టార్గెట్సు సాధించాలంటే కనీసం 40 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుణ్ణి పెట్టి దానికి విద్యా డిమాండ్సులో ప్రొవైడ్ చేస్తే తప్ప ఇది కుదరదు. ఇది డిమాండ్సులో ఎక్కడా ప్రొవైడ్ చేసినట్లు నాకు కనిపించడం లేదు

Upgradation of standards of administration దీని క్రింద 60 లక్షలు జిల్లా పరిపాలనకు ప్రొవైడ్ చేశారు. నిజంగా 60 లక్షలు కాదు 160 లక్షలు అయినా చేయవలసిందే, There is a lot to be toned up. This District Coordinator is just being taken from one discipline of activity This is a monopoly We cannot have all the knowledge in discipline of activity. ఇది నిజంగా ఇంత ఫోకస్‌కి ఎఫెక్టివ్ స్టాండర్డ్సు ఆఫ్ ఎడ్మినిస్ట్రేషన్ అనే దాని క్రింద ఒక స్పెషల్ ఫోకస్ ఉన్నప్పుడు ఏ విధంగా దానిని ఉపయోగించుకోవాలి అనే పద్ధతిలో వ్యవహారములు వచ్చినప్పుడు వివరంగా మనవిచేస్తాను. ఇది చాలా ముఖ్యమైన విషయం ఇప్పటికీ డిస్ట్రిక్టు ఎడ్మినిస్ట్రేషన్‌లో చాలా లీనియన్సీ అండ్ వెరీ లూజ్ ఎడ్మినిస్ట్రేషన్ ఉందని మనవిచేస్తున్నాను ప్రత్యేక ఉద్యోగ కల్పన విషయంలో సోషల్ వెల్‌ఫేర్ డిమాండు వచ్చినప్పుడు మాట్లాడతానని మనవిచేస్తున్నాను

11-00 a.m. శ్రీ బి. నారాయణస్వామి (టెక్కలి) :— అధ్యక్షా, ఇప్పుడు శ్రీకాకుళం జిల్లాకు సంబంధించినంతవరకు 110 సంవత్సరాలుగా ప్రజా ఆందోళన కావిస్తున్నటువంటి వంశధార నిర్మాణంగురించి ప్రభుత్వం కేటాయించినటువంటి ధనం చాలా తక్కువని చెప్పకతప్పదు ఎందుకంటే ఇప్పుడు మొదటిదశ కొత్త ఎస్టిమేట్సు రేట్ల ప్రకారంగా రు 30 కోట్ల వరకు ఉన్నప్పటికీ కూడా ఈ సంవత్సరం బడ్జెట్‌లో రు. 8 కోట్లు మాత్రమే కేటాయించడం, అందులో దాదాపు ఇంకా కాలువలు త్రవ్వడం అనేటటువంటి పని ప్రారంభ దశలోనే ఉన్నది. ఈ కారణంగా చాలా తక్కువ కేటాయింపులు ఇవ్వడం - ఈ పద్ధతిలో కేటాయింపులు ఉన్నట్లయితే ఇంకా ఇది మరి 10, 15 సంవత్సరాలకుకూడా ఈ ప్రాజెక్టు ప్రథమ దశే పూర్తి కాదని చెప్పి నేను మనవిచేస్తున్నాను. ఎందుకంటే రెండవ దశ గురించి ఏమి ఆలోచన చేస్తారనే విషయం తెలియదు బడ్జెట్‌లో అవకాశం కల్పించాలి అన్నప్పుడు చిల్లర ఖర్చుల క్రింద పద్దులో రు. 55 కోట్ల కేటాయింపు జరిగింది. ఈ కేటాయింపు చాలదు. ఎక్కువ మొత్తం కేటాయించి ఆ ప్రాంతములో ఉన్న సామాన్య, సన్నకారు రైతాంగానికి నీరు అందించే అభివృద్ధి కార్య

క్రమం చేపట్టాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇప్పుడు బడ్జెటులో ఇళ్ల స్థలాల కేటాయింపు అనేటటువంటి దాని క్రింద ఇళ్ల నిర్మాణము గురించి ప్రభుత్వము ఏదో కొన్నిచోట్ల చేసినా కాని ఇళ్ళ స్థలాల కేటాయింపు మాత్రం సక్రమంగా జరగలేదు. ఈ కేటాయింపు అనేటటువంటిది - అప్పగింత కార్యక్రమం అనేటటువంటిది మాత్రం 50 శాతమయినా జరగలేదని చెప్పి నేను ఆరోపణ చేస్తూ ఋజువు చేయడానికి సిద్ధముగా ఉన్నాను ఇవి కేవలం కాగితాలపై ప్రభుత్వాధికారులు ఇచ్చిన తప్పుడు లెక్కలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే మేము తాలూకా సమావేశాలలో రెవెన్యూ డిపార్టుమెంటు వారు ఇచ్చిన అంకెలను ఆధారము చేసుకొని తాలూకాలలో పర్యటించినప్పుడు ఆ లెక్కలు చూస్తే అక్కడ కనీసం 50 శాతం అప్పగింత కార్యక్రమం తీసుకోవడం జరగలేదు ఈ అప్పగింత కార్యక్రమాలు జరగలేదని చెప్పి శాసనసభ్యులుగా మేము వారు వేసిన లెక్కలను సవరించుకోండని చెప్పి రెవెన్యూ అధికారులను ఎన్నో సార్లు రిపోర్టు చేసినా ఈ నాటికి కూడా వాటిని అమలులో పెట్టె పరిస్థితిలో వారులేరని చెప్పి మాత్రం నేను మనవిచేస్తున్నాను.

అంతేకాకుండా ఇళ్ళ నిర్మాణ కార్యక్రమం గురించి కొన్ని సూచనలు చేయడంజరిగింది వాటికి కొంత డబ్బు కేటాయిస్తున్నారు ఈ కేటాయింపులలో మాత్రం పూర్వం కట్టిన ఇళ్ళ రిపేరుకోసం డబ్బు కేటాయించడం అవసరమని నేను చెపుతున్నాను. 250 రూపాయలు చొప్పున గత సంవత్సరం, అంతకుముందు సంవత్సరం కట్టినటువంటి ఇళ్ళు దాదాపు కూలిపోయాయి,కొన్ని కూలిపోవడానికి సిద్ధముగా ఉన్నాయి. అట్లాంటి ఇళ్ళు తిరిగి గాని కట్టకపోతే, వాటిని పున వ్యవస్థీకరించకపోయినట్లయితే వారిని కూడా తిరిగి కొత్తగా కట్టే ఇళ్ళ కార్యక్రమం లిస్టులో చేర్చవలసిన పరిస్థితి ఆసన్నమవుతుంది ఇప్పుడు ఆ కట్టిన ఇళ్ళు పూర్తిగా కూలిపోకముందే ఇళ్ళ రిపేరుకు కొంత డబ్బు కేటాయించాలని నేను మనవి చేస్తున్నాను.

(శ్రీమతి యమ్. యస్ విజయలక్ష్మి దేవి అధ్యక్ష స్థానములో ఉన్నారు).

చిన్న నీటివసరుల గురించి చాలా తక్కువ మొత్తం కేటాయించారు. అందులో చివరనఉన్న మా విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలు జమీందారీ పాలనలో ఎక్కువభాగం చిన్ననీటి వనరులతోనే అనాటి సన్నకారు రైతాంగం యావత్తు వ్యవసాయం జరుపుతూ ఉండేది ఆ చిన్ననీటి వనరుల అభివృద్ధి అనేది చాలా వెనుకబడి ఉన్నది. కలక్టర్లు ఇచ్చిన రిపోర్టుల ప్రకారంగా చూచినట్లయితే అక్కడ ఉన్నటువంటి చెరువులు 5 శాతం మరమ్మత్తులు కూడా కాలేదని తెలుస్తోంది. డెల్టా ఏరియాలలో గల జిల్లాలకు ఇచ్చిన కేటాయింపుల ప్రకారంగా ఈ జిల్లాలకు తక్కువ కేటాయింపులు జరుగుతూ ఉంది. జిల్లాల ప్రాతిపదికగా మనము కేటాయించిన దాని ప్రకారం ఇలా కేటాయించడం జరుగుతోంది. అలా కాకుండా రాష్ట్రం మొత్తములో ఉన్న చెరువులను అన్నిటిని క్రోడీకరించి చేసి ఆ చెరువుల క్రింద ఉన్న ఆయకట్టు ఎంత అని సమగ్రమైన లెక్కలు పరిశీలించి చిన్న నీటి వనరుల మీద ఆధారపడిన జిల్లాలకు అక్కడ ఉండే భూముల పాగుబడికి

నరిపడేటట్లుగా కేటాయింపులు చేసినట్లయితే అది సక్రమమైన పద్ధతిగా ఉంటుందని నేను మనవిచేస్తున్నాను. ఇప్పుడు వీటి కొరకు కేటాయించిన డబ్బు చాలా తక్కువగా ఉన్నది కాబట్టి ఇంకా ఎక్కువగా కేటాయించి ఈ నాడు అత్యధిక సంఖ్యలో ఉన్న ఈ సన్నకారు రైతాంగాన్ని, పేద రైతాంగాన్ని ఆదుకొని వారి అభివృద్ధికి తోడ్పడాలి. నీరులేక, వర్షాలు లేక ఇబ్బందికి గురవు తున్న ఈ రైతాంగం అభివృద్ధికి ఎలాగ తోడ్పడగలరని ప్రశ్నిస్తూ ఈ చిన్న నీటి వనరుల తాలూకు కేటాయింపులు కొంచెము అధికం చేసి ఎక్కువ డబ్బు కేటాయించాలని కోరుతున్నాను.

సన్నకారు రైతాంగం అభివృద్ధికోసం ఇప్పటి ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమముల విషయంలో గతసారి గవర్నరు ప్రసంగంలో రెండున్నర ఎకరాల లోపు పల్లపు రైతాంగానికి శిస్తు మాఫీ చేస్తారని ప్రకటించడం, అలాగే దాని గురించి ఈ సంవత్సరం కూడా ఏ విధమైన విషయం ఎత్తలేదు 5 ఎకరాలలోపల ఉన్న మెట్ట రైతులకు మాత్రం శిస్తు మాఫీ జరిగింది రెండున్నర ఎకరాల పల్లపు భూములు గల సన్నకారు రైతాంగానికి కేవలం 20 శాతం మాత్రమే శిస్తు మాఫీ జరిగింది. మిగతా 80 శాతం ఎందుకు మాఫీ చేయలేదో వెల్లడించలేదు, మిగతా 80 శాతం మాఫీ చేస్తారా లేదా అనే విషయం గురించి ఇంతవరకు తెలియజేయ లేదు. పల్లపు ప్రాంతం సన్నకారు రైతాంగం అంతా ప్రభుత్వం శిస్తు మాఫీ చేస్తుందని కొండంత ఆశతో ఉంటే వారి వారి ఆశలు అడియాశలయ్యాయి ఇప్పుడయినా సరే బడ్జెట్‌లో కట్ చేసి ఆ సొమ్మును వారి తాలూకు అభివృద్ధికి సహాయం కలుగచేస్తారని ఆశిస్తున్నాను.

సన్నకారు రైతులకు బ్యాంకు రుణాల గురించి నేను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. బ్యాంకులు—కోపరేటివ్ బ్యాంకులు అనండి, లేకపోతే గ్రామీణ బ్యాంకులు అనండి, లేకపోతే ఏ బ్యాంకులయినా అనండి. బ్యాంకుల ద్వారా సన్నకారు రైతులకు అభివృద్ధి కార్యక్రమాలకు రుణాలు ఇప్పిస్తాం అని చెప్పడం అన్నది కేవలం పగటి కలలు అయ్యాయి. ఆ కలలు నిజం కావాలంటే ఈ ప్రభుత్వానికి సన్నకారు రైతుల అభివృద్ధి జరిగి వారు బాగుపడాలి అనే ఉద్దేశ్యం గనుక ఉన్నట్లయితే తప్పనిసరిగా ప్రభుత్వడబ్బుతో వెంటనే ఒక బోర్డును ఏర్పాటు చేసి ఈ సన్నకారు రైతాంగానికి సక్రమమైన పద్ధతిలో లోన్స్ అందించే ఏర్పాటు చేయాలే కాని బ్యాంకులు ఇస్తాయి. అభివృద్ధి జరుగుతుందని ఆశించడానికి మాత్రం అవకాశం లేదని మనవిచేస్తున్నాను. గట్టిగా మాట్లాడితే, ఒక దరఖాస్తు తీసుకొని వెళ్లి లోన్ ఇవ్వరా అని అడిగితే ఎవరు ఆ కలక్టరు మాకు చెప్పేదానికి, ఇష్టమైతే ఇస్తాము లేకపోతే ఇవ్వమని చెప్పేసి బ్యాంకులు బహిరంగముగా త్రోసి రాజు చేస్తున్నాయి. ఎన్ని ప్రణాళికలు వేసినా, అభివృద్ధికి ఎన్ని ఉపన్యాసములు చేసినా బ్యాంకులు సన్నకారు రైతులకు రుణాలు సాంతము చేస్తాయి అనుకోవడం మాత్రం చాలా అనమ్మకమైన విషయమని నేను మనవిచేస్తున్నాను.

11-10 a.m. కోస్తా ప్రాంతం అభివృద్ధి గురించి ఏ సూచనలు ఈ బడ్జెట్‌లో ప్రకటించ లేదు. మిగితా ప్రాంతాలతో ఆ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందనే ఉద్దేశం పెట్టు

కోడానికి వీలులేదు అది చాల వెనుకబడిన ప్రాంతం, మత్స్య పారిశ్రామికులు నివసిస్తున్న ప్రాంతం అది వేలాది, లక్షలాది పేదప్రజానీకం ఆ కోస్తా ప్రాంతంలో ఉన్నారు కోస్తా ప్రాంతంలో త్రాగడానికి మంచినీళ్లు లేవు, నడవడానికి రోడ్స్ లేవు. విద్యుత్ సౌకర్యాలు లేవు. కోస్తా ప్రాంతాలలో పండిన పంటలు బహిరంగ ప్రదేశాలకు పట్టణ ప్రదేశాలకు తీసుకురావాలంటే చాల యిబ్బందులకు గురి అవుతున్నారు. మంచినీటికి పల్లపు ప్రాంతాలలో కుండ తీసుకొని గ్రామంనుంచి మూడు నాలుగు మైళ్లు నడిచి వెళ్ళ వలసిన పరిస్థితులు ఉన్నాయి. కోస్తా ప్రాంతానికి మామూలు ప్రాంతానికి ఉన్న వ్యత్యాసం ఒక్కలాగే గుర్తించి కోస్తా ప్రాంతానికి ప్రత్యేకమైన బడ్జెట్ ను మంచినీరు, కరెంట్, రహదారి సౌకర్యాల గురించి కేటాయించకపోయినట్లయితే కోస్తా ప్రాంత అభివృద్ధి మిగతా ప్రాంతంలో సమానంగా జరగదు అని మనవి చేస్తున్నాను. కోస్తా ప్రాంతంలో మంచినీళ్ళు కావాలని పి.డబ్ల్యు.డి. స్కీమ్స్, మిని పి.డబ్ల్యు.డి స్కీమ్స్ ఏర్పాటు చేస్తున్నప్పుడు అక్కడ విద్యుచ్ఛక్తి లేకపోయినట్లయితే కరెంట్ లేకపోయినట్లయితే వారికి నీరు అందివ్వడం జరగదు. విద్యుచ్ఛక్తి, మంచినీటి పథకం ఒకేసారి ఆ ప్రాంతంలో అమలుచేయడం అవసరం అని మనవిచేస్తున్నాను. కొండ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు నేటికి 30 సంవత్సరాలు అయింది స్వతంత్రం వచ్చి, ఆ ప్రాంతాలలో రోడ్స్ లేవు. నా టెక్కలి నియోజకవర్గంలో 30 వేలమంది నివసిస్తున్న సౌవడ ప్రాంతానికి హాస్పిటల్ గాని, రోడ్డుగాని, మంచినీటి పథకం గాని లేదు అని చెపుతున్నాను. ఆ కొండల ప్రాంతాలకు రోడ్స్ లేవు. వాటిని గురించి ప్రత్యేక నిధులు కేటాయించకపోయినట్లయితే జనరల్ గా కేటాయించిన నిధుల నుంచి వాటికి సమానమైన ప్రతిపత్తి లభిస్తుందనే ఆశ లేదు. వాటి గురించి ప్రత్యేకమైన గ్రాంట్స్ కేటాయించమని కోరుతున్నాను

పనికి ఆహారం అనే పథకం గురించి కూడ బడ్జెట్ లో ఉటంకించారు. పనికి ఆహారం అనేది కేవలం బూటకంగా తయారైంది గ్రామాలలో. పనికి ఆహార పథకం వచ్చిందని కరపత్రం కలెక్టరుగారు రిలీజ్ చేసినప్పుడు గ్రామాలలో స్కూల్ భవనం గాని, రోడ్స్ గాని, డ్రైనేజ్ గాని ఏది కావాలన్నా ఆ పనులు చేసినందుకు బియ్యం గాని, గోధుమలు గాని యిస్తాము, మీకు యిష్టం వచ్చిన పని, మీ గ్రామాలలో ముఖ్యంగా ఏది అవసరం వున్నదో ఆ పని చేసుకోవాలని చెపుతున్నారు. ప్రజలు చాల సంతోషంగా ఆ పని కావాలని ఈ పని కావాలని తీరా అన్ని పనులకు ప్రజలు ముందుకువచ్చి బియ్యం యిచ్చినా, గోధుమలు యిచ్చినా మేము చేస్తామని దరఖాస్తులు పెట్టుకొని వచ్చినప్పుడు ఆ పనికి పర్సంటేజ్ అని నిర్ణయించారు. స్కూల్ భవనానికి 60 పర్సంట్ డబ్బు కట్టాలి. లేకపోతే మీ పంచాయితి కట్టాలి. రోడ్స్ కు యింత కట్టాలి అని పర్సంటేజ్ నిర్ణయించారు. ప్రజలు నిస్పృహాతో వెనుకంజవేశారు. 31 సంవత్సరాలు అయింది స్వతంత్రం వచ్చి. ఒక గ్రామంలో కూడ పాఠశాల లేదు. పాకలలో తరగతులు పెట్టి నడుపుతున్నారు. స్కూల్ భవనాలు నిర్మించడానికి అయినా 50 పర్సెంట్

ధనం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించకపోయినట్లయితే ఒక్క పాఠశాల భవనం కూడ గ్రామంలో నిర్మాణం జరగదు. కేంద్ర ప్రభుత్వం యిచ్చి పనికి ఆహార అనే పథకం తప్పనిసరిగా ఫెయిల్ అయిపోతుందని మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా యివ్వాలి శ్రీకాకుళం జిల్లాలో పనికి ఆహారం అనే పథకం క్రింద స్కూలు భవనాలకు 5 లక్షల రూపాయలు కేటాయించారు. 5 లక్షల రూపాయలు విడదీస్తే ప్రతిసమితికి రూ. 10 వేలు వచ్చింది. 60 పర్సెంట్ చొప్పున స్కూల్ భవనానికి యిచ్చుకోవాలి. స్కూల్ బిల్డింగ్ ఎస్టిమేషన్ 15 వేల రూపాయలు ఉన్నప్పుడు ఈ ప్రభుత్వం యిచ్చినది ఈ పనికి ఆహారం అనే పథకం క్రింద నాలుగు స్కూల్ బిల్డింగ్స్‌కు మాత్రమే సరిపోతుంది 70, 80 పంచాయితీలు కలిగిన సమితిలో నాలుగు స్కూల్ బిల్డింగ్స్ మాత్రమే కాగలిగినాయి అంటే ఈ ప్రాతిపదికలో చూసుకొన్నట్లయితే ఎన్నో వందల సంవత్సరాలకు కూడ గ్రామంలో సామాన్యమైన పాఠశాల భవనం నిర్మాణం కాదనే నమ్మకం ప్రజలలో తోస్తున్నది. కాబట్టి ప్రతి ఒక స్కూల్ బిల్డింగ్ ఎస్టిమేషన్ చేయించుకొని కేంద్ర ప్రభుత్వం యిచ్చిన సహాయం సద్వినియోగం చేసుకొని కేంద్ర ప్రభుత్వం యిచ్చిన సహాయం సద్వినియోగం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా అవసరమైన కామ్ కంపోనెంట్ యిచ్చి స్కూల్ భవనాలు నిర్మాణం చేయాలని కోరుతున్నాను.

గ్రామీణ ప్రాంతానికి సంబంధించి ప్రాథమిక విద్య. గౌరవ సభ్యులు చెప్పారు. 40 మంది పిల్లలకు ఒక టీచర్ అని ; 5 తరగతులకు అయిదుగురు టీచర్స్ ఉండాలని. అది మొట్టమొదట చెపితే చాల ఆనందించాను. దరిమిలా 50 మంది పిల్లలకు టీచర్ ఉండాలని ఆర్డర్స్ జారీ చేసినట్లు విన్నాను. అంతకంటే అసంగతమైన విషయం ఉండదు 25 మంది పిల్లలకు ఒక టీచర్ ఉంటే సరిపోతుందని చెప్పుతున్నారు. కనీసం 30 మందికి అయినా టీచర్ లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. 150 మంది పిల్లలు ఉండినఒక స్కూల్‌లో ఒకే టీచర్ మూడు సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు. టీచర్ ట్రెయినింగ్ పాస్ అయి ఉద్యోగాలు లేక రోడ్స్ వెంబడి తిరుగుతున్నారు. స్కూల్ లో పిల్లలు ఉన్నారు. ఇట్లాంటి పరిస్థితిలో విద్యకు సంబంధించినంతవరకు కనీసం 30 మంది పిల్లలకు ఒక టీచర్‌ను యివ్వమని కోరుతున్నాను.

పంచాయితి సమితులు, పంచాయితి సర్పంచ్‌లు అనే విషయం గురించి కేటాయింపు బాగానే జరిగింది. ఎలక్షన్‌కు ఖర్చు బాగానే చూపిస్తున్నారు. పంచాయితి సమితి ఎలక్షన్ అంటున్నారు. పంచాయితి సర్పంచ్‌లకు స్థానం లేకుండా పోయింది. పంచాయితీ సర్పంచ్‌లకు యిందులో స్థానం లేనప్పుడు పంచాయితీ రాజ్ అనే పేరు ఉండడం మంచిది కాదు. పంచాయితి సర్పంచ్‌లు లేనటువంటి సమితికి పంచాయితి అనకుండా ఆ సమితికి మరొక నామకరణం యిచ్చి ఎన్నికలు పెట్టాలి. పంచాయితి సమితులు అని పేరు పెట్టి పంచాయితి రాజ్ అనడం సిగ్గుచేటుగా వున్నది. ఈ విషయం గ్రామ ప్రజలు వింటూ ఉంటే గ్రామంలో ఉన్నటువంటి పంచాయితికే సమితిలో ప్రాతినిధ్యం లేకపోయినప్పుడు ఆ సమితి ద్వారా ఈ పంచాయితి అభివృద్ధి ఎలా జరుగుతుందనే నిరాశ

ప్రజలు వ్యక్తపరుస్తున్నారు. కాబట్టి పంచాయితి సర్పంచ్‌లకు సమితులలో స్థానం కల్పిస్తూ పంచాయితిలకు సమితులకు ఒక్కసారే ఎన్నికలు పెట్టినందువల్ల యింత ధన వ్యయం కూడ కాదు. ప్రభుత్వ ధనం అనవసరంగా దుర్వ్యయం చేయకుండా ఆ వ్యయం తగ్గింపు చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. ఎస్.ఎఫ్.డి.ఎ. వారు సన్నకారు రైతులకు యిచ్చిన సబ్సిడి మాత్రం సక్రమంగా రైతాంగానికి వినియోగపడకుండా వున్నది. ఆ ఇన్‌సరన్ డిపార్టుమెంట్స్ ఆ పేద రైతాంగాన్ని చాల మోసం చేసి ఆ వచ్చిన సబ్సిడి యావత్తు ప్రభుత్వ ఉద్యోగస్థులే తీసుకొనే పరిస్థితి వస్తున్నది అందుకు సరైన అనఫిషియల్ చెకింగ్ దానిమీద ఉంచమని కోరుతున్నాను. దీనిని గురించి ఆలోచించాలని మనవిచేస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎం. ఈరన్న (ఆలూరు):—అధ్యక్షా, మిమ్ములను, తదితర మంత్రులను తదితర గౌరవనీయులైన సభ్యులందరినీ నేను చెప్పబోయే విషయంలో ఏమైన పొరపాటు ఉంటే, క్షమించవలెనని కోరుతూ నా ప్రసంగాన్ని మొదలు పెడుతున్నాను 24-11-78వ తేదీన మంత్రాలయ దేవాలయము నందు నన్ను హరిజనుడనని అంటరానివాడనని దేవాలయమునందు కూర్చున్న వాడిని మంత్రి గారి సమక్షములో బైటకు నెట్టినారు 11-20 a.m.

(ప్రతిపక్షం నుండి షేమ్ షేమ్) మంత్రిబాగారెడ్డి సమక్షంలో జరిగింది. అందులో మంత్రి బాగారెడ్డి గారు, నేను, శివరావు షెట్కార్, ఎం. ఎల్. ఏ., పార్లమెంటరి సెక్రటరి; కె. ఇ. కృష్ణమూర్తి సత్యనారాయణ, ఎం. ఎల్. ఏ, హనుమంతరెడ్డి, ఎం. ఎల్. ఎ. ఆరుగురము దేవాలయములో ఉంటిమి. సత్యనారాయణ, ఎం. ఎల్ ఏ. నన్ను వీరన్నా, యారో వరగ నిన్ను కడితారే అన్నారు. కన్నడ పదం ఉపయోగించారు. ఆ పదానికి తెలుగులో అర్థం-ఈరన్నగారు, నిన్ను ఎవరో బైట పిలుస్తున్నారు అని. గౌరవనీయులైన పెద్దలను గౌరవించాలదే ఉద్దేశ్యంతో బైట ఎవరో హరిజనులను నిలబెట్టి ఉంటారన్న ఉద్దేశ్యంతో నేను బైటకు పోయాను హనుమంతరెడ్డి గారి కుమారుడు రాఘవరెడ్డిగారు ఉన్నాడు. ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ పిలుస్తున్నారనినన్ను యింకా కొద్ది దూరంలోకి తీసుకుపోయారు. అంత లోపల దేవాలయం తలుపులు బిగించి వేశారు. అప్పటికి నేనుశరీరంపైన టవల్ మాత్రం కప్పుకుని వున్నాను పొట్టి శరీరంతోవున్నాను. ఆ సమయంలో తలుపులు తోసినా రాకుండావున్నవి. ఇటుతిరికి బాగారెడ్డిగారితో 'సార్, మీ సమక్షంలో, అన్యాయంగా హరిజనుణిని బయటకు నెట్టారు, పూజ జరుపుకోనీకుండా. నాకు యీ సదవకాశం కల్పించండి మంత్రి గారూ' అని ప్రార్థించాను. మంత్రి బాగారెడ్డిగారు, పార్లమెంటరీ సెక్రటరీగారు యిది మంచిది కాదని వారికి చెప్పినారు, కాని వారు ఏమీ పట్టించుకోకుండా వూరికే వున్నారు.

(ప్రతిపక్షంనుండి-షేమ్, షేమ్)

పూజార్లు పట్టించుకోలేదు, మంత్రిగారు చెప్పినారు, తలుపులు తియ్యండయ్యా, అది మంచిది కాదయ్యా అని చెప్పినారు. పూజార్లు తలుపులు తియ్యలేదు, అధ్యక్షా,

తరువాత నేను బయట, వాకిట ముందరే ఏడుస్తూ, యీ విధంగా చేస్తున్నారే! నాకే యీ విధంగా చేస్తున్నారే, తదితర యిక్కడ వున్న హరిజనులకు ఏమాత్రం న్యాయం జరుగుతుంది? ఈ దేవాలయంలోకి రానిస్తారా, లేదా? అని వాపోతూ తలుపులు తెరిచేంతవరకూ అక్కడే వున్నాను.

అధ్యక్షా, తరువాత మేము అందరం కలిసి ఎమ్మిగనూరుకు బయలేరాము. బాగారెడ్డి మంత్రిగారు వారిని అక్కడ మందలించారు. నేను ఆదోని ఎం ఎల్. ఎ. మీద-యిది మంచిది కాదు ఎం ఎల్ ఎ. గారూ, మీరు పెద్దమనిషి, సత్యనారాయణ గారూ యీ విధంగా ప్రవర్తించరాదు, మీరంతా పెద్దలు, పూజ్యులు, మీ ద్వారా నాకు టికెట్టుకూడా యిప్పిస్తిరి-అని నేను మొరపెట్టుకున్నాను. ఊరికే వాపోతు కారులో కూర్చున్నాను. కృష్ణమూర్తిగారి కారులో నేను ఎమ్మిగనూరు చేరు కున్నాను. అందరం చేరుకున్నాము. అక్కడ మీటింగు ప్రిసైడు చేశాము-అదే రోజు రెండు గంటలకు, ఆ మధ్యాన. ఆ తరువాత భోజనాలకు-హనుమంత రెడ్డిగారి ఇంట్లో భోజనానికి అందరూ వెళ్ళారేగాని, నేను పోలేదు. వారి యింట్లో నేను భోజనం చెయ్యలేదు. ఆయన కుమారుడు ఇందులో వున్నాడు కాబట్టి నేను వారి యింటికి భోజనానికి పోలేదు.

అధ్యక్షా, తరువాత కర్నూలుకు, 4 గంటలకు పోయినాము అక్కడ వెంటనే నేను గెస్టు హౌస్‌నుంచి కలెక్టరుకు ఫోన్‌చేసి క్లుప్తంగా చెప్పాను. దానికి వారు నేనుకూడా మీ దోన్ సర్‌పంచుల మీటింగ్‌కు వస్తున్నాను, అక్కడ నాకు అన్ని విషయాలూ చెబుదురుగాని-అని జిల్లా కలెక్టరుగారు చెప్పారు. తరువాత-నేను, బాగారెడ్డిగారు, పార్లమెంటరీ సెక్రెటరీగారు-మేమందరం దోన్‌కు బయల్దేరి వెళ్ళాము. దోన్ సర్‌పంచుల మీటింగులో అందరూ మాట్లాడిన తరువాత యీ విషయాన్నంతా విపులంగా నేను ఆ సర్‌పంచుల సమావేశంలో ఆ రోజున చెప్పాను. అందులో నేను కోరిన కోరిక ఏమిటంటే ఆ దేవాలయంలోకి హరిజనులు ప్రవేశం చేయడానికి వీలుగా ఆ దేవాలయాన్ని ఎండోమెంట్సులో చేర్చాలి; అక్కడ హరిజన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను వెయ్యాలి అని. బాగారెడ్డిగారు నాకు యీ న్యాయం సమకూర్చుతారని జిల్లా కలెక్టరుగారు వారిపైన ఏమైనా చర్య తీసుకుంటారని యీ ప్రస్తావన ఎత్తితిని. తరువాత, 27 వ తారీకున మన ముఖ్య మంత్రిగారికి, బాగారెడ్డిగారికి, పార్లమెంటరీ సెక్రెటరీగారికి, మాజిల్లా మంత్రులకు ట్రాన్స్‌పోర్టు మంత్రిగారికి, కె. ఇ. కరసప్ప మంత్రిగారికి, ఎండోమెంట్స్ మంత్రి గారికి తదితరులకు అర్జీలు పంపుతూ-యీ విధంగా అన్యాయం హరిజనులపట్ల జరుగుతున్నది, ప్రజాప్రతినిధిని అయిన నాకే యీ విధంగా జరిగితే, మిగతా హరి జనులకు ఏమాత్రం న్యాయం జరుగతుంది? దీనిపై న్యాయం చేకూర్చమని నేను అప్లికేషన్ ద్వారా తెలుపుకున్నాను. కాని, దాని తర్వాత, మన బాగారెడ్డిగారు చెప్పిన విషయాన్నిబట్టి-నేను వారిదగ్గరకు వస్తే-మనం ముఖ్యమంత్రిగారితో మాట్లాడదాం అని వారు చెప్పినమీదట, సరేనని నేను ఒప్పుకుని వూరికి వెళ్ళి పోయాను. తరువాత, 3-12-1978 వ తేదీన కోడుమూరు పబ్లిక్ మీటింగులో మంత్రి కె. ఇ. నరసప్పగారు, మంత్రి వెంగళరెడ్డిగారు, పార్లమెంటరీ సెక్రెటరీ

కృష్ణమూర్తిగారు వున్నప్పుడు, వారి సమక్షంలో, అయిదారు వేల జనాభా ఎదుట యీ విషయాన్ని వెల్లడించుకుంటిని జిల్లా మంత్రులను దీనిపై యాక్షన్ తీసుకోమని, హరిజనులకు న్యాయం చేకూర్చమని వారినికూడా కోరితిని. కాని, యింత వరకూ దాని విషయమే నాకు తెలకుండా వున్నది. నేను కోరినది రెండే రెండు విషయాలు. ఆ మంత్రాలయం దేవాలయంలోకి హరిజనులు పోవడానికి, వాడానికి పూజ చేసుకోవడానికి వీలుగా దానిని ఎండోమెంట్సులో చేర్చమని ఒక కోరిక. హరిజన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను వేసి ఆ దేవాలయంలోకి అందరూ ప్రవేశించేట్లు చేయాలని మనవిజేస్తూ, దీనిపై నాకు న్యాయం సమకూర్చమని అందరినీ—ఇక్కడ వున్న సభ్యులను అందరినీ పార్థిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, ఇవాళ, ఇక్కడ మనముందు గౌరవసభ్యులు మనవిచేసినటువంటి విషయం—చాలా విషాదకరమైన సంఘటన. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో, నాగరికతా ప్రపంచంలో, 30 సంవత్సరాల భారతదేశంయొక్క ప్రజాస్వామ్య చరిత్రలో కనీ వినీ ఎరుగనటువంటి విపరీతమైన సంఘటన ఏమిటంటే—ఒక హరిజనుణ్ని, అందులోనూ శాసనసభ్యుణ్ని మూడు మాసాల క్రిందటే దేవాలయానికి మంత్రితో, తోటి శాసనసభ్యులతో వెడితే బహిష్కరించి, బలవంతంగా బయటకు నెట్టేస్తే, ఆ తరువాత పెటిషన్స్ యిచ్చుకున్నప్పటికి, యీ ప్రభుత్వం—ముఖ్యమంత్రిగానీ, యితర మంత్రులుగాని ఏమాత్రం చర్య తీసుకోలేదు. పైగా, యీనాడు అన్‌టచబులిటీని నివారించే చట్టం వుంది. ఇది క్రిమినల్ అఫెన్స్. వెంటనే యిటువంటి వారిని పట్టుకుని, కేసు నమోదుచేసి వారిని జైలుకు పంపించి సభ్యుల గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత యీ ప్రభుత్వంపై వుంది. బాధ్యత కలిగిన మంత్రులు వెంటవుండి చూసినప్పటికి చర్య తీసుకోలేని చాలా దురదృష్టకరమైన పరిస్థితి యీనాడు ఏర్పడింది. ఈ నాడు జనరల్ డిస్కషన్‌లో ఒక సభ్యుడు చెప్పిన ఉదంతంగా దీనిని తీసుకోకుండా అసాధారణమైన, అపవిత్రమైన—యీ సభయొక్క గౌరవానికే భంగం కలిగించిన సంఘటనగా దీనిని గుర్తించి వెంటనే మీరు శాసనసభా కమిటీని ఏర్పాటుచేసి, దీనిపై వెంటనే విచారణ జరిపించి, కఠినమైన చర్య తీసుకోవడానికి ప్రభుత్వాన్ని ఆదేశించే కమిటీని వేసి, ఆ బాధ్యతను మీరు తీసుకోవాలని నేను కోరుతున్నాను దీనిలో ఏమాత్రం జాప్యం జరగకూడదు. ఇంతటి కఠినమైన సమస్యపట్ల, యింతటి విపరీతమైన సమస్యపట్ల, యింతటి దౌర్భాగ్య పరిస్థితిపట్ల మన శాసనసభ మూగనోము పట్టడం, మౌనం వహించడం క్షంతవ్యంకాదు. క్షమించడానికి వీలేదు. ఇది మా అందరి గౌరవానికి భంగం, మా అందరి అభిమానాన్ని మంటగలిపినట్లు అవుతుంది కాబట్టి వెంటనే ఏమాత్రం సమయం కూడా జారవిడువకుండా గవర్నమెంటును కదిలించి, వెంటనే వారు చర్య తీసుకునేట్లుగా, స్పీకర్‌గా, యీ శాసనసభ యొక్క గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడే పద్ధతిలో, యీ శాసనసభకు జరిగిన అవమానాన్ని మేము ఏమాత్రం భరించజాలము అని ప్రపంచానికి చాటిచెప్పే విధంగా తక్షణమే సభా కమిటీనివేసి ఎంక్వయిరీ చేయించాలని నేను మనవిచేస్తున్నాను. ఇంతకంటే కఠినంగా నేను చెప్పలేను. ఇంతకంటే దౌర్భాగ్యమైన పరిస్థితి యీ రాష్ట్రానికి, యీ దేశానికి

రాదు. ఈనాడు ఒక హరిజన శాసనసభ్యుడు యింత బాధతో మాట్లాడుతుంటే హృదయం కంపించిపోతున్నది. మేము తాళలేకుండా వున్నాం. మీరు కూడ బాధపడుతున్నారని నాకు తెలుసు. వెంటనే దీనిలో జోక్యం చేసుకుని, ఒ కమిటీని వేసి యీ పరిస్థితిపై విచారణ జరిపించాలని మనవిచేస్తున్నాను.

11.30 a.m. శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్):—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డ ఇది ప్రివిలేజికి సంబంధించిన విషయం. 30 సంవత్సరాల స్వతంత్రం అనంతర కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో హరిజనలకు ఉండే గౌరవం, మర్యాద అర్థ అవుతుంది. ఇది క్షమించరాని విషయం It amounts almost to an arrest a member ఈ శాసన సభకు చెందిన ఒక గౌరవ సభ్యుణి పూజారి he h restrained an M L.A. from going to that sacred place రాజ్యాం ప్రకారం ప్రభుత్వం పోషిస్తున్న ఆఫీసర్లను ఇందుకు సంబంధించిన వారిని నాన్ బెయిలబుల్ వారంటుపై అరెస్టు చేయాలని చెబుతున్నాను వేరే ప్రివిలేజి మోష ఇవ్వనక్కర లేకుండా దీనిని ప్రివిలేజి ఇష్యూగా తీసుకోవాలని కోరుతున్నా The House has seized of this matter and I request the Speaker to ta suitable action. హౌస్ కమిటీ కానిస్టిట్యూట్ చేయాలని దీనిని ప్రివి ఇష్యూగా తీసుకోవాలని కోరుతున్నాను.

ఛైర్మెన్ :—ప్రివిలేజి మోషను నోటీసు ఇస్తే దానిని చర్చించవచ

Sri M. Venkaiah Naidu :—He has raised a privilege iss during his speech.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—ఇది సామాన్యమైన విషయం కా అసాధారణమైన విషయం

శ్రీ బి. ఆర్మగం :—ఇంత ముఖ్యమైన ప్రివిలేజి సమస్య ఉంటే వా పట్టనట్లు నవ్వుకుంటున్నారు.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి (సహకారశాఖామంత్రి) ,—ఎవరూ నవ్వ లేదు. అందరికీ బాధ ఉంది.

చెర్మన్ :—మంత్రిగారు ఎష్యూరెన్సు ఇచ్చారు కదా.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—ఎష్యూరెన్స్ ఏమీ ఇవ్వలేదు. ప్రివిలేజి క్రింద వస్తుందా రాదా అనేదానిపై చర్చ అక్కరలేదు తప్పకు ప్రివిలేజి అవుతుంది. దేవాలయానికి వెళ్ళినప్పుడు ఒక హరిజన శాసన సభ పట్ల చూపించిన వివక్షత తప్పకుండా ప్రివిలేజి అవుతుంది. దానిని మే ఖండిస్తున్నాం. అంతే కాకుండా శాసన సభలో—

(మిస్టర్ స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

చాలా బాధాకరమైన విషయం. ఈ శాసన సభ చరిత్రలో ఎప్పుడూ జర దుస్సంఘటన జరిగినట్లు ఇప్పుడే గౌరవ సభ్యులు చెప్పారు.

శ్రీ ఎమ్. ఈరన్న :— 5-6-78 వ తేదీన ముఖ్యమంత్రి గారు జిల్లాకు వచ్చారు. అక్కడకు వచ్చిన తరువాత మంత్రాలయం దేవాలయం

ఆ రోజు ప్రవేశించాము ముఖ్యమంత్రి గారి సమక్షంలో వారు నన్ను అబ్జెక్టు చేయలేదు. సమానంగా చూచారు. కాని హరిజనుణ్ణి అని వారికి తెలిసోయింది. తరువాత 24వ తేదీ నాడు నన్ను రానివ్వలేదు. (షేమ్, షేమ్ అని ప్రతిపక్ష స్థానాల నుండి) పూజ్యులు పెద్దలు సత్యనారాయణ గారి వల్ల నాకు ఏ హానీ జరుగలేదు. వారిపైన వీరిపైన అంటూ ఎవరిపైనా చర్య తీసుకోవాలని నేను కోరడం లేదు. ఆ దేవాలయంలో హరిజనులు ప్రవేశించడానికి వీలుగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును వేసి ఎండోమెంట్సులో చేర్చాలి' అనేది తప్ప వేరేమీ లేదు.

Sri M Venkaiah Naidu — Sir, as regards the matter ..

Mr. Speaker:— Do not interrupt. Please sit down.

(Interruptions)

Sri M. Venkaiah Naidu .— He has already completed his speech and Sri Ch. Rajeswara Rao, Sri P Janardana Reddy and others also spoke

రూలు 168 క్రింద ప్రశ్నిదంగా అడుగుతున్నారని మీరు అంటున్నారు. ఇక్కడ ఒక తీవ్రమైన యిష్యూను సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు అప్పుడు మీరు లేరు. ఈ పాటికి తమకు అర్థమయి వుంటుంది. హరిజన సభ్యుడు ఒక దేవాలయములోకి వెళడానికి ప్రయత్నించినతడు ప్రభుత్వమునకు చెందిన మనుష్యులు అక్కడ వుండగా వారికి అవకాశము లేదని గౌరవ సభ్యులు ఆరోపణ చేశారు. దానికి నోటీసు యిచ్చారు. ఇక్కడ ఒక తీవ్రమైన యిష్యూ చర్చకు వచ్చినపుడు, అధ్యక్ష స్థానములో వున్న తమకు కూడా హృదయావేదన కల్గించే ఘటన వచ్చినపుడు .... "Provided further that the Speaker may, if he is satisfied about the urgency of the matter, allow a question of privilege to be raised at any time during the course of a sitting after the disposal of questions".

Mr. Speaker —Please see Rule 168. The Speaker should give permission.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :—దాన్ని గురించి కాదనడంలేదు. అడగడం యివ్వకపోవడం అనేది కాదు 171 క్రింద, if the Speaker is satisfied about the urgency of matter, he can allow a question of privilege to be raised at any time.

Mr. Speaker :—First of all, you must give notice

Sri M. Venkaiah Naidu .—Notice need not be in writing.

Mr. Speaker :—Unless it comes in writing, I cannot go into the matter. Unless I give consent under 'R 168' I cannot allow this matter.

Sri S. Jaipal Reddy :—Please see the last para of 171 (1). "That the Speaker may. If he is satisfied about the urgency of the

matter' allow a question of privilege to be raised at any time during course of a sitting "

Sri M. Venkaiah Naidu :—The Member himself has raised the matter and he wanted protection.

Mr. Speaker :—He must give in writing.

శ్రీ యస్. అల్వార్ దాస్ :— ఇక్కడ కావలసినది రూలు కాదు. తమరు ఎన్నోసార్లు అడ్జస్ట్‌మెంట్ చేసారు. ఇంతవరకు రూల్స్ విషయం రెయిజ్ చేసినపుడు కొన్ని అడ్జస్ట్‌మెంట్స్ వుండాలని ఎంతో సాఫీగా తీసుకుపోయారు, ఒక మెంబరు ఒక సీరియస్ మేటరును రెయిజ్ చేశారు అప్పుడు అధ్యక్ష స్థానములో వున్న అధ్యక్షుల వారు వారి అభిప్రాయాన్ని చెప్పడానికి అలా చేశారు. నేను, వెంకయ్యనాయుడు గార్లము కూడ మాట్లాడుతాము అన్నాము. అలా చేస్తామన్నారు. అందువల్ల నన్ను కూడ రెండు ముక్కలు చెప్పనివ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటరావు :— మెంబరు మాట్లాడేటపుడు సడెన్‌గా ఒక విషయాన్ని రెయిజ్ చేశారు. ఆ విషయం చెప్పగానే మేమందరం సిగ్గుతో తల వంచుకున్నాము. దీనిలో రెండు అభిప్రాయాలు లేవు ఎంతో బాధపడ్డాము, జరిగిన దానికి ప్రభుత్వం ఏ రకంగా చర్య తీసుకుంటుందో తీసుకోనివ్వండి అని కూర్చొన్నాము. మేము కూడ సింపతైజ్ చేస్తున్నాము కాంగ్రెస్ పార్టీ కూడ దీనిని తీవ్రమైన విషయంగా భావిస్తున్నది రెండు అభిప్రాయాలు లేవు. దీనిని ప్రభుత్వానికి వదిలిపెడుతున్నాము. ఏ రకముగా ప్రభుత్వం చర్య తీసు కుంటుందో గవర్నమెంటుకే వదిలిపెడుతున్నాము.

శ్రీ సి హెచ్. పరసురామ నాయుడు (పార్వతీపురం) :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

మిస్టర్ స్పీకర్ :- ఒక గౌరవ సభ్యుడు పాయింట్ ఆఫ్ ఆర్డరు రెయిజ్ చేసినపుడు మిగతావారు కూర్చోవాలి.

శ్రీ పి. సుందరయ్య:- ఒకరు పాయింట్ ఆఫ్ ఆర్డరు రెయిజ్ చేశారని తమరు రూలింగ్ యివ్వాలి. వారు రెయిజ్ చేశారు. మిగతావారు కూర్చో వాలి అని మీరు చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :- ఒక మెంబరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తే మిగతావారు కూర్చోవాలనేది మన సంప్రదాయం కదా.

Sri Ch Parasurama Naidu. It is true, that a member has made certain allegations, which are very serious and over which we are all concerned. It is a serious allegation against the conduct of another member, who happens to be a Minister. An allegation which amounts to reflection over the conduct of the Minister, is made. There should be prior notice. Without prior notice, such allegation which amounts

to reflection over the conduct of the Minister cannot be made. It may be out of leniency, such a speech has been permitted Still, I cannot understand under what rule, it may be a subject for dicussion. Are you allowing a discussion on this matter, Sir, There are rules under which we can approch you with a motion. A motion of privilege has to be given. Without that, no debate can be permitted on this issue.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—ఇది మధ్యాంతరంగా వచ్చినప్పటికి హౌస్‌లో ప్రివిలేజిసమస్య వచ్చినప్పుడు the question of previlage canbe raised and discrssedproved the Speaker is convinced about the urgency ofthe matter స్పీకర్ గారు కన్విన్స్ కావడానికి ఈ మేటర్ అర్జంటు అవునా కాదా అనేది ఇక్కడ చర్చించాలి. 11-50 a. m.

మిస్టర్ స్పీకర్ :—నేను కన్విన్స్ కావడానికి ఇక్కడ చర్చించాలా ?

Sri S Jaipal Reddy :--Before the Speaker makes up his mind, we can make a submission. The Member of this House has himself submitted that some injustice was done to him. It was a case of not only mere injustic, but it also involves a prestige of the House, that apars it involves the question of honour of Indian Constitution under which every citizen is guaranteed equality. ఒక సభ్యునికి మంత్రిగారి సమక్షంలో అన్యాయం జరిగింది హరిజనునికి అన్యాయం జరిగినప్పుడు, అందులో హరిజన ఎం.ఎల్.ఎకు అన్యాయం జరిగినప్పుడు ఇంతకంటే అర్జంటు మేటర్ ఏమి ఉంటుంది? అర్జంటు మేటర్ దీనిలో వుంది కనుక ప్రివిలేజి ఇస్యూను వెంటనే తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—ఇప్పుడు ప్రొసీజర్ కావాలంటే కూడా మేము ఆర్గూ చేయగలము. శాసనసభ్యుడు శాసనసభలో లేచి నన్ను అగౌరవపరిచారు, మంత్రులు, శాసన సభ్యులు. పార్లమెంటరీ సెక్రటరీ వున్నప్పుడు నేను కూడా దేవాలయంలోకి వెడితే నన్ను బయటకులాగి తలుపులు బిగించి నాకు అన్యాయం చేశారు అని ఇక్కడ చెప్పారు. మాకు రాత్రే తెలిసింది. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసుకు, కలెక్టరుకు వ్రాసిన జాబులు మాకు చూపారు. ప్రతిపక్షంలో వున్న వారందరూ ఈ విషయాన్ని వెంటనే తీసుకోవాలని 329 క్రింద నోటీసు ఇచ్చారు, దీని గురించి జాగారెడ్డిగార్కి తెలుసు, ముఖ్యమంత్రిగారికి తెలుసు.

షెడ్యూల్డు కాస్టు వెల్ ఫేర్ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి, దీనిని కండెం చేసూ తగినచర్య తీసుకోవాలని కోరుతూ గవర్నమెంటుకు ఆ తీర్మానం పంపారు. ఇది రీసెంట్ అక్కరెన్సా కాదా అని కాకుండా ఇదిచాలా సీరియస్ మేటర్, కానిస్టిట్యూషన్ ప్రకారం అన్‌టచబిలిటి పాటించడం నేరం. అటువంటి వారిని వెంటనే ప్రాసిక్యూట్ చేయాలి. మంత్రిగారు, పార్లమెంటరీ సెక్రటరీ వుండగానే ఒక శాసన సభ్యుని బయటకు పిలచి తలుపులు

మూసివేసి ఆ చండాలపు పని చేసిన వ్యక్తిని వెంటనే ప్రాసిక్యూట్ చేయవలసివుంది ఇది 24-11-78న జరిగింది. ఇవాళ 21-1-79. మూడు మాసాలు ఎందుకు ఆలస్యం అయిందో తెలియదు. కేవలం ప్రివిలేజే కాదు, కంటెమ్ట్ ఆఫ్ ది హౌస్ క్రింద వారిని ఎందుకు లాగకూడదు? ఇది చాలా సీరియస్ మేటర్. బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ మాత్రమే గాక కంటెంటు ఆఫ్ ది హౌస్ అయినప్పుడు వెంటనే ప్రాసిక్యూట్ ఎందుకు చేయలేదు? వారు ముఖ్యమంత్రిగారికి 17-12-78న ఉత్తరం వ్రాశారు. నాకు అన్యాయం జరిగింది, మెడ పెట్టి నెట్టారు అని వ్రాశారు. ముఖ్యమంత్రిగారు వ్రాసిన సమాధానంలో ఇలా వుంది.

"I have gone through the contents of the letter. It was forwarded to the Secretary, Revenue Department to look into the matter."

I am asking what the Revenue Department will do on this?

అందుచేత యీ రకంగా చేసిన తరువాత ఆఖరుకు ఆయన ఏ మార్గం లేకుండా
00noon వచ్చి శాసనసభలో చెప్పుకున్నప్పుడు వెంటనే శాసనసభ కాగ్నిజెన్స్ తీసుకొని యాక్షను తీసుకోకపోతే Then what for the House is ?

శ్రీ ఎన్. అల్వార్‌దాసు :—అధ్యక్షా, రాజేశ్వరరావుగారు మనవి చేసినట్లు శాసనసభకే అవమానం కాదు, సుందరయ్యగారు చెప్పినట్లు It is a crime not only against the Constitution but also ఇది మానవ జాతికి అవమానకరమైనటువంటిది. స్వాతంత్ర్యం వచ్చి 32 సంవత్సరాలు అయిన తరువాత తోటి మానవుడిని యింత హీనంగా చూసే పరిస్థితి జరుగుతున్నది. అది కూడ ఒక మంత్రివర్యుల సమక్షములో జరిగింది అంటే క్షమించరానటువంటి విషయం. వెంటనే కలక్టరును పిలిచి ఎంక్వయిరీ చేయించి డిటరెంటు పనిష్‌మెంటు యిచ్చి అది వెల్లడి చేయవలసిన అవసరం ఎంతైనా వుండగా యీనాటివరకు-మన సోదరుడు అవకాశం తీసుకుని మన దృష్టికి తెచ్చేదాకా దాని గురించి ఏమీ జరగలేదు అంటే Something is wrong with us. We the Ruling Party condemn this and we are with every body. యిది పర్‌పెట్యూయేట్ అవకుండా పర్మనెంటుగా ప్రభుత్వం ఏదైనా చేయాలి. ఈ విషయములో ఏమి చేశారో వెంటనే తెలుపాలి. ఒక అర గంట డిస్కషను దీనిమీద ఎలా చేయాలి. ప్రివిలేజ్ కూడ మూవ్ చేయాలని చెబుతున్నాను, దానికి కావలసిన నోటీసు యిస్తాం.

Sri Srinivasa Rao :—Sir, Rule 344 of the Assembly Rules says; "The Speaker Shall have power to regulate the conduct of the business in the Assembly in all matters not specifically provided for in the Constitution, or the rules.

Residuary Powers

345. All matters not specifically provided for in these rules and all questions relating to the detailed working of these rules shall be

regulated in such manner as the Speaker may, from time to time direct"

I request the Hon'ble Speaker to consider my view This is an extraordinary situation that has arisen It is not only a privilege issue but also a shameful issue to the society The Member said that he was not allowed to enter in to the Temple. It is not only against the privilege of the Member but also of every citizen of India and unequivocally we condemn this I request the Speaker to give time for discussion or appoint a House Committee to enquire in to it or atleast take suitable action against the people responsible The Speaker has got ample power to take any course, under the rules, and I request the Hon'ble Speaker to keed up the honour of the Member by doing this

శ్రీ ఎన్. గణపతిరావు (నగరం):— అధ్యక్షా, మిత్రులు ఈరన్నగారు హరిజన లెజిస్లేటర్సుయొక్క అభిప్రాయం ఏమిటి అని చర్చ చేసినప్పుడు మంత్రి వర్గములో వున్న మంత్రివర్యులకు చాలా మంది శాసనసభ్యులకు యీ విషయం చెప్పడం జరిగింది. మూడు మాసాలు గతించినప్పటికి దీనిపైన మంత్రివర్గ సభ్యులు గాని లెజిస్లేటర్సుగాని ఏ రకమైనటువంటి చర్య తీసుకోకుండా వున్నప్పుడు, ప్రభుత్వ యంత్రాంగం నడిపే ప్రభుత్వంయొక్క సభ్యుడిగా అతడికి జరిగిన అవమానం చూచే దిక్కుమొక్కు లేనప్పుడు, యీ దేశములో ఆ విషయం చూచే గతి లేకుండా కాంగ్రెస్ (ఐ) సభ్యుడు. వాస్తవంగా పార్టీలో పెట్టి ఆలోచించ వలసిందే. మంత్రివర్గములో వున్న మంత్రివర్యుల దృష్టికి తెచ్చినప్పుడు వారు ఆలోచించడానికి వీలు లేనప్పుడు సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం వుంది. ఈ సభ అందరికి సంబంధించిన సభ. ఒక కాంగ్రెస్ (ఐ) కి సభ కాదు. అన్ని పార్టీలవారు వున్నారు. అన్ని పార్టీలలో హరిజనులున్నారు ఏ ఒక్క హరిజనుడికి అవమానం జరిగినప్పటికి అన్ని పార్టీలవారికి జరిగినట్లుగా భావించాలి. అందుచేత యీ విషయాన్ని స్పష్టంగా సభలో పెట్టి తేల్చవలసిందేతప్ప పార్టీలో పెట్టి తేల్చవలసిన విషయం కాదని మనవి చేస్తున్నాను. ఇది ఏ రకమైన వక్రమార్గంలో జరిగినా ౩౯ మంది హరిజన ఎం.ఎల్.ఎ లము యీ హౌస్ నుండి వెలుపలికి పోతామని మనవి చేస్తున్నాను. అందుకని యీ విషయాలు దృష్టిలో పెట్టుకొని యీ సభలో చర్చించి సబ్ కమిటీ వేసి దానికి సంబంధించవారిని పనిష్ చేసే కార్యక్రమాన్ని తీసుకోవాలని అధ్యక్షులవారిని కోరుతున్నాను.

శ్రీ డి సీతారాములు (నరసన్నపేట)— అధ్యక్షా, దీనిపైన సరైన యాక్షను తీసుకోనకపోతే ౩౯ మంది సభనుండి వాకౌటు చేస్తామని చెప్పారు దానితో శాసనసభ్యుల మందరము ఏకీభవిస్తున్నాము. కాని నాకు తెలిసినంత వరకు రెండు మాసాల క్రితం చర్చకు వచ్చినప్పుడు హరిజన ఎం. ఎల్. ఎ ల అధ్యక్షుడు అయిన ఎల్లయ్యగారు దీనిని సభ దృష్టికి తీసుకురావలసిన అవసరం లేదు. వారికి నేను నాయకుడిని వున్నాను, దాని పరిష్కారం చేస్తాను, వారిచేత క్షమాపణ చెప్పిస్తాను అంటే నేను ఆ రోజే వాదించాను, యిది సభ దృష్టికి తేవలసిన విషయం, దీనిమీద చర్చ జరుగాలంటే అది మాకు అవసరం లేదు,

మా హరిజన ఎం.ఎల్.ఎ. లము కూర్చుని పరిష్కారం చేసుకుంటాము, మీ జోక్యం అవసరం లేదని చెప్పారు. వాకౌటులో హరిజన ఎం.ఎల్.ఎ లతోపాటు అందరు ఎం. ఎల్. ఎ. లు సహకరిస్తారని మీ దృష్టికి తీసుకవస్తున్నాను

శ్రీ ఎన్. గణపతిరావు:— అది వాస్తవం కాదు. దీని గురించి ఎట్టి పరిస్థితిలోను వెనుకంజ వేసేదిలేదు.

శ్రీ డి. నరసయ్య :—అధ్యక్షా, ఈ విషయం జరిగిన వెంటనే షెడ్యూల్డు కాస్టుల ప్రొటెక్షన్ హైపవరు కమిటీవారు లెటరు వ్రాశారు. తరువాత ఎస్ సి కమిటీవారు ఒక రెజల్యూషను పాసు చేశారు ఎవరైతే వారిని అవమానం చేశారో వారిపైన యాక్షను తీసుకోవాలని పాసు చేశారు. అంతేగాకుండా, ఆ రోజు ఈరన్నగారిని మంత్రాలయములో ఆలయమునుండి బయటకు తీసుకువచ్చిన ఎం. ఎల్. ఎ. ఎవరో వారిపైన కూడ ప్రివిలేజ్ మోషను పెట్టాలని డిసిషను తీసుకున్నాం. ఇంతవరకు అది సభాముఖంగా రాలేదు. ఒకటి చెబుతున్నాను. ఏ. ఎం. ఎల్. ఎ. అయితే బయటకు తీసుకువచ్చారో వారు తీసుకువచ్చిన కారణం ఏమిటో సభాముఖంగా చెప్పాలని మనవి చేస్తున్నాను హరిజన ఎం. ఎల్. ఎ. మంత్రాలయములో ఆలయములోకి పోకూడదనే వుద్దేశముతో అతనిని బయటకు తీసుకురావడం జరిగిందని చెబుతున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, మీరు అవసరమైతే 348 క్రింద ఏ రూలును అయినా సస్పెండు చేసి ఎడాప్టు చేయవచ్చు. మీకు వున్న అధికారాలు విస్తృతమైనవి. రెండవది, డిస్ట్రిక్టు కలక్టరు 12-12-78 నాడు ఈరన్నగారి లెటరుమీద సూపరింటెండెంటుకు పంపుతూ ఏమి వ్రాశారంటే A copy of the above letter together with a copy of letter of Sri M.L.A. dt. 28—11—1978 is sent herewith. I request to enquire into it and send Your detailed report in the matter within 3 days as the Chairman, Committee on the Welfare of the Scheduled Caste desired a report within 5 days. అన్నారు. 12-12-78 నాడు వ్రాశారు. ఈనాడు 21 ఫిబ్రవరి, యింతవరకు దీనికి ముక్తి లేదు. ముఖ్యమైంది ఏమంటే కలక్టరు సూపరింటెండెంటుకు చెప్పడం ఏమిటి? ఆయన రిపోర్టు పంపించడం ఏమిటి? Collector is the competent authority to deal with these matters. అది అలా వుండనీ రెండవది, ఎం ఎల్.ఎ కు యీ విధంగా జరిగిందని ఎస్ సి కమిటీ యాక్షను తీసుకోవాలని చెప్పినప్పటికి గతి లేకపోతే సామాన్యుడి గతి ఏమిటి? మనము పంచాయతీ యాక్టు మున్సిపల్ యాక్టు పాసు చేసినప్పుడు సివిల్ రైట్సు క్రింద ఎవరైనా నేరం చేస్తే నిలబడడానికి అర్హత లేదని చెప్పాము, ఇప్పుడు ఎం.ఎల్.ఎ. లు మినిష్టర్లు యిన్‌వాల్వ్ అయి వున్నారు. వారి అర్హత గురించి ఏమిటి? ఇది సీరియస్ మేటరు దీనిని ప్రివిలేజ్ మోషను క్రింద తీసుకొని చేయాలి. So straight away he can ask to prosecute the guilty.

12 p.m. డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి :—అధ్యక్షా, ఈ విషయం గురించి ఆందోళనకరంగా ఉండడం సహజం. నాకు ఈ విషయం తెలిసినప్పుడు అక్కడకు

వెళ్ళినటువంటి వారిని, అక్కడున్నటువంటి వారిని కనుక్కుంటే అక్కడకు పోయేవారిని కనుక్కుంటే గౌరవసభ్యుడు ఇదివరకు కూడా అక్కడకు పోయేవారని, ఎప్పుడూ ఆక్షేపణ తెలుపలేదని, ఇప్పుడు ఇంకేదో విషయాలవల్ల ఇట్లాగ అయింది కాని పంపించలేకు అని చెప్పే మాట కాదు అని చెప్పారు. అది జరిగింది అయితే ఒకవేళ ఈ విధంగా ఉంటే దానిపైన నేను విచారణ చేయించడానికి కాని మీరు అవసరం అనుకుంటే హౌసు కమిటీని పెట్టినా నాకు అభ్యంతరం లేదు. గౌరవనీయులైన శ్రీ ఈరన్నగారు మంత్రాలయం వెళ్ళినప్పుడు లోపలకు రానీయలేదని చెప్పేటటువంటి మాట గురించి నాకు వ్రాత మూలకంగా ఇచ్చినప్పుడు, అక్కడకు వెళ్ళినటువంటి శ్రీ బాగారెడ్డిగారితోను, మిగతా వారితోను విచారణచేస్తే వారు అక్కడ కొంత సేపు కూర్చున్నారు, మధ్య ఎప్పుడో బయటకు పోయినందుకు అది జరిగింది, ఇదివరకు ఈరన్నగారు ఆ టెంపులుకు పోతే ఎవరూ ఆక్షేపణ చేయలేదు అనే మాటను బట్టి విచారణకొరకు అంత ముందుకు తీసుకొని పోలేదు. ఇప్పుడు వారు చెప్పే విషయాలు కాని గౌరవసభ్యులందరూ ఆందోళన చేసేదానిని బట్టి తప్పకుండా ఇంకొక విధంగా విచారణ చేయమన్నా చేస్తాము లేకపోతే హౌసు కమిటి పెట్టినా నాకు అభ్యంతరం లేదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు —ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయం చాలా ముఖ్యం. ఉద్దేశపూర్వకంగా అతనిని బయటకు గెంటించినట్లు మాకు సమాచారం తెలియలేదు, ఇదివరకు వారిని లోపలకు రానిచ్చారు, తరువాత ఒకసారి వారు బయటకు వెళ్ళిన తరువాత తిరిగి మళ్ళీ ప్రవేశించేప్పుడు ఎవరు అడ్డుకున్నారో ఏమో మాకు స్పష్టంగా తెలియడంలేదు. ఇప్పుడు వీరు అంటున్నారు. ఇదివరకు అలాగ జరిగినట్లు కనిపిస్తున్నది. అందుచేత మేము చర్య తీసుకోలేదని వారు చెప్పారు. ఇది ఎలిఫీ అని అన్నారని నేను అంటాను అది వారికి తెలుసు. మేము తీసుకొని వచ్చిన సందర్భం చాలా ప్రాధాన్యత వహిస్తుంది. ముఖ్యమంత్రి గారికి 3 మాసాల క్రిందట విషయం తెలుసు. ఇప్పుడు అసలు విషయంలో సభ్యుల అభిప్రాయాన్ని డిస్‌ప్యూట్ చేస్తున్నప్పుడు......

**Dr. M. Chenna Reddy** :—I am not disputing.

**Sri Ch. Rajeswara Rao** :—He is not able to accept.

**Dr. M. Chenna Reddy** :—I am neither disputing nor accepting. అప్పుడు ఇంప్రెషను ఇది, అందుచేత ముందుకు పోలేదు, ఈ విషయాలను, గౌరవసభ్యుల ఆందోళనను దృష్టిలో పెట్టుకొని హౌసు కమిటీనిపెట్టి మీరు విచారణ చేయిస్తే చేయించండి అంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—ముఖ్యమంత్రిగారు చెప్పిన సమాధానం చాలా గందరగోళంగా ఉంది. ఈరన్నగారు మాకు అలాంటిది చెప్పలేదు, ఆయనను పోనివ్వ లేదని మాకెవరికీ రాలేదు, ఆయనకు పని ఉండి వెళ్లారు..

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి :—వారు అక్కడికి చాలా సార్లు వెళ్లారు, అప్పుడు కూడా లోపలికి వెళ్లారు. అక్కడి విషయాలు నాకూ తెలియవు,

అక్కడున్నవారు చెప్పారు. టెంపుల్ అధారిటీవారు ఆపారనే ఇం్రెష అక్కడికి పోయినవారు నాతో మాట్లాడినప్పుడు చెప్పలేదు. ఇప్పుడు ఆ ఇం్రెష అంటే వివరంగా విచారణ చేయడానికి హౌసు కమిటీ పెట్టినా నాకు అభ్యంత లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—ఈ ఇ్రెషను బాగారెడ్డిగారు ఇచ్చార అక్కడున్నటువంటి ఎమ్. ఎల్. ఎ. గారు ఇచ్చారో తెలియదు. 24-11-1978 జరిగిన ఈ అవమానకరమైన చర్యను గురించి 28-11-97న ఈరన్నగా మంత్రులకు శాసన సభ్యులకు వ్రాసిన జాబులోని విషయం చదువుతాను.

While I was offering my prayer on 24-11-1978 (I followed th Hon'ble Minister for Panchayati Raj Sri Baga Reddy, the Parlia mentary Secretary Sri Krishna Murthy and other M L. As to th Raghavendra Swamy Temple Mantralayam) to Lord Raghavend Swamy along with other participants. the temple people played trick on me and without the knowledge of the participants includi the Panchayati Raj Minister and the Parlamentary Secretar వారు, వారు సమర్థించుకున్నా నాకేమీ అభ్యంతరం లేదు వాళ్లకు తెలియకుం ట్రిక్ చేసారో ఏమో తెలియదు. వీరిని ప్రాసిక్యూట్ చేయమనే సంగతి కాద ముందు టెంపుల్ వారిని ప్రాసిక్యూట్ చేయాలి. ఇది నిజం కాదుతెం సమర్థించడానికి వ్రాసారు, నాకేమీ అభ్యంతరం లేదు. the temple peop played some trick. They called me out from the place of prayer an bolted the temple doors on my face and thus caused me shame. Th above incident shows us the narrow behavour of the temple peopl I presume that untouchability still exists in the so called religiou temple which is a meeting place of all walks of Bhaktas both intern and external though we are freed from British slavery 30 years bac We are still smelling this untouchability. I do not dwell on the subject o untouchability for which Dr. Ambedkar and Mahatma Gandhi endea voured I feel that we can take away the above temple to the fold of Endow ments Department for allowing all individuals into the temple irrespec tive of caste etc. The Hon'ble Minister for Panchayat Raj Sri M. Bag Reddy, the Parliamentary Secretary Sri K. Krishna Murthy and othe M.L.As. were also present when the above incident took place. Th Panchayat Raj Minister has promised me that he will pursue th Endowments Minister to bring the above temple into the fold of Endowments Department. అందుచేత వా కోరిన కోరిక అర్థం లేని కోరిక అని నేను అంటాను. ఆ దేవాలయాన్ని ప్రభుత్వం పెట్టుకొని ఈ రకంగా జరిపితే అది అక్కడ ఉన్నా సరే, తుంగభద్రలో పడవేసినా సరే అభ్యంతరం లేదు. అది వేరే సంగతి. నన్ను అమర్యాద చేశారు, ట్రిక్ చేశారు అని ఆయన చెబుతున్నాడు. మంత్రిగారు ఈ విషయంలో ఏమైనా చేస్తారు అని, కనీసం ఇది అయినా చేస్తారని ఆయన అన్నాడు. మీతో వచ్చినవాడిని, ఇది గౌరవమా అని బాగారెడ్డిగారితో అంటే

మీరు ఆగండి, నేను వచ్చి చర్య తీసుకుంటాను అని చెప్పి పూజ పురస్కారాలు పూర్తి అయిన తరువాత బయటకు వచ్చారని, బయటకు వచ్చిన తరువాత మేము వాకవుట్ చేశాము అని వ్రాసుకోమని అన్నారని మా ప్రతిపక్షాలతో చెప్పారు. వారి పార్టీ వారు చూసుకుంటే మాకేమీ కాదు. లోపల ఉన్న మనిషిని నీకోసం ఎవరో మనిషి వచ్చి ఉన్నారని బయటకు పిలిచి బయటకు అడుగుపెట్టడంతోనే తలుపులు ముఖంమీద కొట్టి అతనిని రాకుండా చేసిన తరువాత ఆ మంత్రిగారు చేయవలసింది ఏమిటి? ఆ మంత్రిగారు బయటకు వచ్చి ఆ చేసినటువంటి పూజారిని ప్రాసిక్యూట్ చేసేవరకు ఆ కలెక్టరుమీద, ఓ ఎస్.పి మీద కూర్చోవాలి. నా ఎదుట చట్టానికి వ్యతిరేకంగా, నాతోటి ఎమ్.ఎల్.ఎకు, నా పార్టీ ఎమ్.ఎల్.ఎకు, హరిజన ఎమ్.ఎల్.ఎకు స్వరాజ్యం వచ్చిన 30 సంవత్సరాల తరువాత అవమానం జరుగుతుందా అని ఆ మంత్రిగారు చర్య తీసుకోకపోతే, ఆ మంత్రి ఎందుకు, ఆయనకు ఉన్నటువంటి అధికారాలు ఏమిటో అర్థం కావడం లేదు. ఆ డి.ఎస్.పి, ఎస్.పి యాతను తీసుకోకపోతే మినిష్టరుగారు విట్‌నెస్. ఆ కరస్పాన్‌డెన్సు అంతా ఫొటోస్టేట్ కాపీలు ఉన్నాయి. ఈ సంఘటన జరిగి 8 నెలలు అయిన తరువాత రెవిన్యూ డిపార్టుమెంటుకు పంపించడం ఏమిటి, ఎండోమెంట్సు డిపార్టుమెంటుకు పంపించడం ఏమిటి? ఇవి జరిగిన తరువాత ఇంకేమీ లాభం లేదని, పార్టీలో తనకేమీ న్యాయం జరుగలేదని, గవర్నమెంటునుంచి న్యాయం జరగడం లేదని, శాసన సభా వేదిక మీద పెట్టుకోవాలని చెప్పిన తరువాత ఈనాడు ముఖ్యమంత్రిగారు విచారణకు హౌసు కమిటీ వేస్తానని అంటున్నారు. ఒక ఎమ్.ఎల్.ఎ ఇలాగ జరిగిందని చెబితే, నీవు చెప్పింది కాదు, పీఠాధిపతి చెప్పినదే అంటే మాకు ఏమీ కాదు. ఇంత జరిగిన తరువాత ముఖ్యమంత్రిగారు హౌసు కమిటీ అన్నారు, ఏమైనా ఆ మఠాధిపతిపైన దానికి బాధ్యులు అయిన వారిమీద, కాగ్నిజబుల్ అఫెన్సు క్రింద వారినందరినీ కూడా ప్రాసిక్యూట్ చేయవలసి ఉంటుంది అది లా ప్రకారం చెల్లుతుంది కూడా. వారిని ప్రాసిక్యూట్ చేస్తామని అనక పోవడం, అక్కడ ఉద్యోగస్థులు మంత్రులు కూడా దీనిమీద రీ కక్షు కాకపోవడం దురదృష్టం. శాసన సభ ముందర వచ్చిన తరువాత కూడా వారిని ప్రాసిక్యూట్ చేస్తామని అనడం లేదు. అది ప్రయివేటు ట్రస్టు క్రింద ఉంటే వారిని వెంటనే ప్రాసిక్యూట్ చేసి తరువాత దానిని ఎండోమెంటు తీసుకోవడం అది చేయవచ్చు మనం కలెక్టరుకి వ్రాస్తే ఆయన ఎస్.పి.కి పంపుతాడు. తరువాత అది క్రిందకు పోతుంది అసలు ఆయన చెప్పిన తరువాత మీకు ఇంకా విచారణకు ఏమి కావాలి? ఈ సభా వేదిక మీదనే వారిని ప్రాసిక్యూట్ చేయిస్తానని చెప్పాలి. తరువాత ఆ మఠాధిపతి ముఖ్యమంత్రిగారి షష్టిపూర్తి ఉత్సవాలలో భాగస్వామి అని చాల ముఖ్యమైన వాడని కూడా మాకు తెలిసింది. ఈ మఠాధిపతులను నమ్ముకుంటే వారు కొంప ముంచుతారు, దేశాన్ని ముంచుతారు. అందరికంటే మించి అక్కడ ఉన్న ఉద్యోగస్థులమీద చర్య తీసుకొని ఎస్.పి. మీద కలెక్టరు మీద వారికి వ్రాయాలి. అక్కడ ఉన్న మంత్రిని కూడా మీరు హెచ్చరిక చేయాలి. వారిని మంత్రివర్గంనుంచి డిస్‌మిస్ చేసుకుంటారో అటువంటివారినే 12-10 p.m.

మంత్రివర్గంలో ఉంచుకుంటారో. ఇంత ఘోరము జరుగుతూ ఉంటే రీ యాక్టు కాకపోవడం మేము ఏమి చేయాలో మాకు అర్థం కావడం లేదు మేము వారిని అందరినీ ప్రాసిక్యూట్ చేస్తామని హామీ ఇవ్వండి.

Sri B. Machendra Rao (Secunderabad Contonment) :—Let the Minister for Panchayat Raj make a statement on this.

Mr. Speaker :—You cannot dictate the Minister to make a statement. We know the seriousness of the matter.

Sri M. Venkaiah Naidu :—When the entire incident took place, the Hon'ble Minister for Panchayati Raj and the Parliamentary Secretar and some othery Members were present. You also know the practice that there will be some officials along with them Two days back, the Supreme Court has held that Ministers and Chief Ministers are Government servants. Untouchability is the cognigable offence State Government in many cases have taken stringent action immediately after receipt of the complaints. Here a Legislator has complained. A Minister and a parliamentary Secretary are the witnesses in this case. There were certain M.L As also. probably District Collector and some other officials were also present there. My submission is that these Government servents viz., (1) the Minister for Panchayat Raj and the Parliamentary Secretary have failed in their duties, (2) The Hon'ble Member has approached the Chief Minisier and made a representation. He wrote many letters to other Ministers also and subsequently he made a representation to the Chairman, Committee on the Welfare of the Scheduled Castes. The Committee had recommended for stringent action against the person responsible Now the Chief Minister has bome out with a statement that the Members who were persent at that time were of different opinion about the entire incident. We want to khow what action the Chief Minister has taken since 3 Months? What is the Home Department doing since all these days? The mere appointment of a House Committee is a letter part. The first part is what is the action taken by the Department all these days? We would like to know this from the Chief Minister....

శ్రీ బి.టి ఎల్.ఎస్. చౌదరి (అనంతపురం) :—జరిగిన ఇన్సిడెంటు ఒకటి. శ్రీ ఈరన్నగారికి తాత్కాలికంగా అవమానం జరిగిందని ఇప్పుడు సభాముందర ఉంది.

చాలమంది సభ్యులు :—తాత్కాలికంగా అంటే అది అన్యాయము—

(గందరగోళము)

శ్రీ బి.టి.ఎల్.ఎస్. చౌదరి :—నేను నా అభిప్రాయ వెలిబుచ్చేప్పుడు నాకు స్వేచ్ఛ ప్రసాదించమని ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను. స్లిప్ ఆఫ్ ది టంగ్ - తాత్కాలికము అని అన్నాను. నా సహచార సభ్యులకు జరిగిన

అవమానానికి పూర్తిగా చింతిస్తూ ఈ చర్చను దూరము పోయే అవకాశము నుంచి కొంచెం మళ్ళించి జరిగిన ఇన్సిడెంటువరకే, ఆ అంశము వరకే పరిమితము అయితే బాగుంటుంది కాని పార్లమెంటరీ సెక్రటరీగారికి అక్కడ ఉన్న మంత్రి గారికి దీనిలో ఏదో భాగస్వామ్యము ఉంది అని దీని పట్ల ప్రభుత్వం పైన ఏదో ఒక దుమారం లేపాలనే అంశం వరకు పోతూ ఉన్నట్లుగా కనబడుతూ ఉంది. ఈ అంశాన్ని సునిశితముగా, సూక్ష్మంగా పార్టీలకు అతీతంగా కేవలం మానవతా దృక్పథంతో మాత్రమే పరిశీలించి ఈ సభా గౌరవాన్ని కాపాడ వలసిందిగా సభాధ్యక్షుల వారిని సభను అంతటినీ కోరుతున్నాను.

శ్రీమతి జి. ధనసూర్యావతి.—అంటరాని తనాన్ని నిర్మూలిస్తామని మైకుల ద్వారా, రేడియోల ద్వారా అనేక రకాలుగా చెబుతూ శాసన సభ్యులకు ఇంత అన్యాయం జరిగితే మాబోటి స్త్రీజాతికి, హరిజనులకు ఎంత విచారంగా ఉంటుందో మీరు ఆలోచించి మీరు చర్య తీసుకుంటారని కోరుతున్నారు. హరిజనులను చాల బాధ పెడుతూ ఎన్నోసార్లు గుడిలోనికి రాకుండా చేస్తున్నారని మనవి చేస్తున్నాను. ఇది ఈ రోజు శాసన సభ ద్వారా రావడం వల్ల బయట పడిందిగాని, ఇటువంటివి ఎన్నో జరుగుతూనే ఉన్నాయి. తగిన చర్య తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీమతి ఎం స్వరాజ్యం (తుంగతుర్తి):—ఇది చాల ఘోరమైన విషయము. ఇది బాగా లేదు శాసన సభలో ఏ విషయమైనా, ప్రధానంగా ఘోరము జరిగింది అని వచ్చినప్పుడు అది దాటవేసుకొనడం వల్ల మనం ఈ చర్యలో మన బాధ్యతను నిర్వహించినవారము కాలేము. ఒక శాసన సభ్యునికి అవమానం జరిగింది అని సభా వేదికకు వచ్చినప్పుడు దానికి చట్టము అడ్డము వస్తుంది అనడం ఇళ్ళు కాలిపోతుంటే ఆర్పడానికి చట్టము అడ్డము వస్తుంది అని చెప్పినట్లు ఉంటుంది. దీనిని ఈ సభలోనే ఈ కమిటీలోనే నిర్ణయించాలి. దానికి అవకాశం ఇవ్వాలని, అలాగనే ఇతర సభ్యులకు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ :—దీనిమీద డిస్కషన్ పెడితే ఎట్లా ?

శ్రీ సి.హెచ్. రాజయ్య :—బాగారెడ్డి గారు ఇక్కడే ఉన్నారు. జరిగింది చెప్పమని—

మిస్టర్ స్పీకర్ :—ఇప్పుడు మనం డిస్కషన్ చేయడంలేదు. ఇది బడ్జెట్ డిస్కషన్ మధ్యలో వచ్చింది.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :—మనకు బడ్జెట్ కంటె ఇదే ముఖ్యము.

మిస్టర్ స్పీకర్ :—నేను ఇవ్వడానికి సిద్ధంగా లేను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—తమరు ఎంతో ఉదారముతో డిస్కషన్ ఎలా చేసి చర్చించిన తరువాత మీరు ఇట్లా అంటే ఎట్లా ?

మిస్టర్ స్పీకర్ :—ఇప్పుడు వెంకయ్య నాయుడుగారు కొన్ని చెప్పారు, వారు చెప్పినది విన్న మీదట ముఖ్యమంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటున్నారో

వారు చెప్పేది కూడా విన్న తరువాత నా రూలింగ్ ఇస్తాను, వారు ఏమైనా చెబితే చెబుతారు లేకపోతే నా రూలింగు ఇస్తాను.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి .—ఇది అస్పృశ్యత నివారణ చట్టము క్రిందకు వచ్చినట్లు స్పష్టంగా అర్థమయింది. గౌరవసభ్యునికి అక్కడ అవమానం జరిగింది. వారు కంప్లయింటు ఇచ్చిన తరువాత ఇక సాక్ష్యాధారాలు అవసరంలేదు. ఈ హౌసు నుండే, అధ్యక్షుల ద్వారా, హౌసు తరఫునుంచే ఆదేశాలు పోయి కలెక్టరునిగాని సూపరింటెండెంటునిగాని వెంటనే చర్య తీసుకొని బాధ్యులైన వారిని అరెస్టు చేయమని ఇక్కడనుంచే ఆదేశాలు పోతే బాగుంటుందని, అది ఎఫెక్టివ్ గా ఉంటుందని నా అభిప్రాయం

శ్రీ జి. నర్సిములు నాయుడు (మక్తల్) —ఈ దేవాలయం నా ప్రక్క నియోజకవర్గంలో ఉంటుంది. సామాన్యంగా నా నియోజక వర్గంనుంచి ఎక్కువ హరిజనులు పోతూ ఉంటారు. ఈ కంప్లయింటు ఎప్పుడు చూసినా జనరల్ గా వినవస్తూ ఉంది. వారు ఏమంటారంటే ఇది సర్ థామస్ మన్రో మాకు స్వాధీనం చేసి పోయినాడు. దీనికి ఎండోమెంట్స్ వారికి ఎలాంటి సంబంధము లేదు. మా ఇష్టము వచ్చినట్లు మేము చేసుకుంటాము అని కూడా చెబుతూ ఉంటారు కనుక హౌసు కమిటీ చేసినట్లు ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు, తొందరగా ఏక్షన్ తీసుకొని ఎండోమెంట్సు స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నాను.

Dr.M. Chenna Reddy – I have nothing to add, Sir. I have already stated

Sri S. Jaipal Reddy —There is disagreement about the facts. The House Committee which may be constituted may go into the facts. But pending the investigation by the House Committee, the Government can certainly go ahead with prosecutions and all those guilty can be prosecuted. The Government should explain as to way it could not take action for the last three months.

మిస్టర్ స్పీకర్ :-చాలావరకు ఈ విషయం రైజ్ శారు. ఇదే సందర్భములో సుందరయ్యగారి నుంచి ఇప్పుడే ఒక 329 మోషన్ వచ్చింది. ఈ హరిజన సభ్యునికి ఉన్న రాజ్యాంగపు హక్కులు వయిలేట్ చేసిన దాంట్లో ఎవరికి సందేహం లేదు. నేను మీ అంత ఆతురతతోను ఉన్నాను.

I also fully agree with the sentiments expressed by the Members. అందువల్ల ఇది నిజంగా శాసనసభ్యుడు చెప్పినట్లు వారిహక్కులకుభంగం కలిగించింది అనుకోవడానికి అవకాశంఉంది. ఇంతవేరం జరిగినప్పుడు ప్రభుత్వం ఏమీచర్యతీసుకో లేదు అనడం నిజం కాదు.

It is cognizable offence. Immediatly he should have been arrested without even warrant. It was not done. నేను తప్పకు ఘనవి చేసేది ఏమంటే ఇప్పుడు ప్రివిలేజి ఇష్యూ వచ్చినప్పుడు, If you think that

there is a privilege, a notice may be given to me and I will pass orders on that మీరు వారు ఉభయులు కలిసి, if necessary we can find that what action we can take in this matter. If both the parties agree, we can appoint a House Committee

So far as privilege motion is concerned, under rules, it must be given in writing. So, Let us proceed further.

శ్రీ పి. సుందరయ్య :—మన ప్రొసిజర్ మన కాళ్లకే బంధం వేసుకుంటే ఇబ్బంది ఏమీ లేదనుకోండి. మీరు చేసిన రిమార్కునుబట్టి కూడా ప్రభుత్వం ఎందుకు ప్రాసిక్యూట్ చేయలేదో అర్థం కావడం లేదు. అదేవిధంగా ఇది కాగ్నిజబుల్ అఫెన్సు అయినప్పటికి కూడా అక్కడఉన్న ఆఫీసర్లు ఏమీ చేయలేదు. ఎందుకు చేయలేదో వాళ్ళు సమాధానం చెప్పుకోవలసిన దగ్గిర చెప్పుకుంటారు, తీర్మానం కాగితం మీద వ్రాయడం ఎంతో సేపు పట్టదు. ఐది కంటెమ్ప్టు ఆఫ్ హౌసు క్రింద ఇస్తాము. కానీసం ఇటువంటి ఘటన మన దృష్టికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను, కనీసం ఇటువంటి దానిమీద శాసనసభలో ఏ పార్టీ అయినా మన అసంతృప్తి ప్రకటించి, ఇటువంటి ఘటనలు జరగకుండా. ఇది జరిగిన తరువాత ఏదో సమస్య జరిగినట్లు కాకుండా దీనిగురించి మన మనస్సులో ఉన్న గాఢమైన కోపం, నిరసన తెలపడానికి మన హౌసును–ఇప్పుడు 12–30 గంటలు అయింది–1–30 గంటల దాకా ఈరోజుకు మిగతా కార్యక్రమం ఏమీ జరపకుండా ఎడ్జర్న్ చేయడానికి ముఖ్యమంత్రిగారు వప్పుకోవాలి, కాంగ్రెసు–ఐ సభ్యులు వప్పుకోవాలి. ఇటువంటి ఘటన జరిగినప్పుడు మేము హౌసును ఎడ్జర్న్ చేస్తున్నాము అని చెప్పకపోతే, ఇది ఒక పార్టీ సమస్య చేస్తే సరిఅయింది కాదు. ముఖ్యమంత్రి వప్పుకుంటారని, స్పీకర్ వప్పుకుంటారని అరకంగా ఎడ్జర్న్ చేస్తారని భావిస్తున్నాను.

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి -బాధ ప్రకటించడానికి ఇక్కడ ఉన్నసభ్యులు ఎవరికి తేడాలేకుండా అందరూ ప్రకటించారు దానికొరకు సభను ఎడ్జర్న్ చేయడం అవసరం అంటే ఈ మాట వప్పుకుంటూ మిగతా కార్యక్రమం చేసుకుంటే బాగుంటుంది.

శ్రీ పి సుందరయ్య —ముఖ్యమంత్రిగారు ఇటువంటిది తప్పు అని చెప్పి, అందరు ఏకాభిప్రాయంగా తప్పు అన్నారని చెబుతూ అయితే ఈ హౌసు ఏడ్జర్న్ చేయడం మంచిదా కాదా అంటే, నేను దానిమీద పట్టుబట్టడం లేదు, నేను స్పీకర్‌కు వదిలేస్తున్నాను అన్నప్పుడూ మీరు మా ప్రతిపక్షాల అభిప్రాయం. కాంగ్రెసు ఐ సభ్యుల అందరి అభిప్రాయాలు దృష్టిలో పెట్టుకొని, ఈ సభలో ఉన్న అన్ని పక్షాల మనోభావాలని గుర్తించి ఎడ్జర్న్ చేయడం మీ విద్యుక్త ధర్మంగా ఉంటుంది. లేకపోతే మీరు మాట్లాడే దానికి చేసేదానికి తేడా వస్తుంది. మీరు మీ రూలు క్రింద ఎడ్జర్న్ చేయమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—మీరు ఇప్పుడు ఒక తీర్మానం ఇవ్వండి

You give a Resolution for adjourmeut of the House.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :—ముఖ్యమంత్రిగారు స్పీకర్ అవసరం అనుకుంటే చేయవచ్చును నాకు అభ్యంతరం లేదు అన్నారు. ఈ ప్రతిపాదనకు వారు అభ్యంతరం చెప్పలేదు. అవసరం అనుకుంటే

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి :—ఎడ్జర్న్ చేయడం అవసరం లేదు, ఈ విషయంలో వారు ఏకగ్రీవంగానే ఉన్నారు. అయితే తప్పనిసరిగా కావాలి ఫీలింగ్ అధ్యక్షుల వారికి ఉంటే దానికి నేను అడ్డం రాను అని చెప్పాను.

Mr Speaker —Please give a Resolution for adjournment and if the House agrees, I have no objection.

శ్రీ గౌతులచ్చన్న —ప్రతిపాదన సభానాయకులే పెడితే బాగుంటుంది మేము పెట్టమంటే పెడతాము.

శ్రీ సి హెచ్. రాజేశ్వర రావు :—ఈ హరిజన గౌరవసభ్యుడికి జరిగిన అన్యాయాన్ని నిర్ద్వందంగా ఖండిస్తూ నిరసన తెలుపుతూ ఈ శాసనసభ అతి ఆగ్రహాన్ని, ఆవేశాన్ని ప్రకటించే నిమిత్తం హౌసును ఎడ్జర్న్ చేయాలి. ఇది అపూర్వమయినది. ఇది సందర్భశుద్ధి అయింది. అవసరమయింది

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి —అంతగా అయితే నాకు అభ్యంతరం లేదు, మీరు హౌసును ఎడ్జర్న్ చేయవచ్చు. నాకు అభ్యంతరం లేదు.

12-40 p.m.

మిస్టర్ స్పీకర్ .—సభ్యులు యావన్మంది దీనికి నిరసనగా ఎడ్జర్న్ చేయమని ఏక గ్రీవంగా కోరినారు కాబట్టి హౌసును ఎడ్జర్న్ చేస్తున్నాను. మరల రేపు ఉదయం 8.30 గంటలకు సమావేశం జరుగుతుంది.

(The House, then adjourned to meet again at 8.30 a.m. on Thursday the 22nd February 1979)